సాహితీ గత వారం నేటి వెలుగులో
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
గుంటూరు

మీ ఆర్థిక అవసరాల ఆశయసాధన
KAPIL GROUP కపిల్ చిట్స్ 45 years
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

23-12-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 322 పేజీలు: 12 వెల: 6.50



## 'శాంతి' బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

### అణు విద్యుదుత్పత్తిలో ప్రైవేటు భాగస్వామ్యానికి అవకాశం

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** అణు రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని అనుమతించే సస్టెయిన బుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. శాంతి బిల్లుకు ఇటీవల రాష్ట్ర పతి ఆమోద ముద్ర వేశారని కేంద్రం తాజాగా ఓ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ బిల్లు పౌరఅణురంగాన్నినియంత్రించే ప్రస్తుత చట్టాలన్నింటినీ విలీనం చేయడం సహా >>2

## రాష్ట్రపతి ముర్ము శీతాకాల విడిది పూర్తి

ఢిల్లీకి పయనం 2లో

## రేపు 'బ్లూబర్డ్' ఉపగ్రహ ప్రయోగం

ఇస్రో చరిత్రలోనే భారీ ప్రాజెక్టు: చైర్మన్ నారాయణన్ 2లో



## నేషనల్ హెరాల్డ్ కేసు: సోనియా, రాహుల్‌కు నోటీసులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందన తెలియజేయాలని ఆ నోటీసులలో వారిని కోరింది. ఈ కేసుకు సంబంధించి గతంలో మనీలాండరింగ్ ఆరోపణలతో ఇడి ట్రయల్ కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. అయితే ఆ ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి ట్రయల్ కోర్టు నిరాకరించింది. దాంతో ట్రయల్ కోర్టు నిర్ణయాన్ని ఇడి >>2

## సైబర్ ఉచ్చులో మాజీ ఐజీ

### రూ. 8.10 కోట్లు పోగొట్టుకొని ఆత్మహత్య

**అమృత్‌సర్, డిసెంబరు 22:** పంజాబ్ రాష్ట్రానికి చెందిన రిటైర్డ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజీ) అమర్ సింగ్ చాహల్ కన్నుమూశారు. భారీ సైబర్ మోసంలో రూ.8.10 కోట్లు నష్టపోయిన ఆయన, తీవ్రమనస్తాపంతో సోమవారం తన నివాసంలో తుపాకీతో కాల్చుకున్నారు. సిబ్బంది పోలీసులు ఆయన్ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా సుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మరణించారు. ఈ ఘటన పోలీసు వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. పాటియాలాలోని తన నివాసంలో సెక్యూరిటీ గార్డుకు చెందిన రివాల్వర్‌తో ఆయన కాల్చుకున్నట్లు పోలీసులు తెలిపారు. >>2

### రాష్ట్ర అభివృద్ధి కోసం

## ఎన్ని ఎత్తులైనా వేస్తా

**విజయవాడ, డిసెంబరు 22, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాప్రతినిధులు రాజ్యాంగానికి కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేసినపుడు భారతదేశానికి సంబంధించిన ప్రతి సమస్య మన సమస్యే అని జనసేన అధ్యక్షుడు.డీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఏ పార్టీకి అయినా సమున్నతమైన భావజాలం, సిద్ధాంతం ఉండాలి. సరైన ఆలోచన విధానం ఉండాలి. జనసేన పార్టీ ఐడియాలజీ, సిద్ధాంతాలు బలమైనవి. పదిమందికి ఉపయోగపడేవి. నేను బతికే భావజాలమే పార్టీకి అన్వయించాను. రెండు మూడు కులాలతో కూర్చొని పార్టీని నడపలేం. అన్ని కులాలు కలిస్తేనే సమాజం. నేను ఏనాడు కులం కోసం పార్టీని పెట్టలేదు. నన్ను కులానికి పరిమితం చేసి మాట్లాడితే బాధగా ఉంటుంది. జనసేన పార్టీ తరపున నామినేటెడ్ పదవులు పొందిన వారితో పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ " పద విబాధ్యత కార్యక్రమం నిర్వహించారు. మంగళగిరి సీకే కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ సమావేశానికి జనసేన ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ పదవులు పొందిన నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నామినేటెడ్ పదవులు పొందిన 3,400 మందికి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని గుర్తించి గౌరవించాం. ఎన్నికల్లో ఓడిపోయినా కొందరు పార్టీ కోసం బలంగా నిలబడ్డారు. మరో 60 మంది జనసేన నేతలకు పదవులు ఇవ్వాలని ప్రతిపాదనలు పంపాం. అనేక సామాజికవర్గాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేశాం. రెల్లి సామాజికవర్గానికి >>2



### రాజ్యాంగ పరిధిలోనే ఏ పనులైనా చేయాలి

### నన్ను ఓ కులానికి పరిమితం చేయొద్దు

### పోలవరానికి అమరజీవి పేరు బాగుంటుంది: డిసిఎం పవన్

### రాజధాని అమరావతిలో..

## సాంస్కృతిక కేంద్రం

**విజయవాడ, డిసెంబరు 22, ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి ప్రాంతంలో ఆధునిక కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు త్వరితగతిన భూమిని గుర్తించాలని సూచించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో 56వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశం వివిధ అంశాలను అథారిటీ ఆమోదించింది. అలాగే రాజధాని నిర్మాణానికి సంబంధించిన విషయాలపై సీఆర్డీఏ, ఏడీసీ అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలో కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వానికి సంబం ధించిన వివిధ కార్యక్రమాల నిర్వహణ కోసం అమరావతిలో ఇప్పటికే ఓ వేదికను నిర్మించి ఉంటే బాగుండేది. దీని కోసం అనువైన ప్రాంతాన్ని గుర్తించండి. ఏర్పాటు చేయబోయే కల్చరల్ సెంటర్‌కు ఏ పేరు పెడితే బాగుంటుందో ఆలోచించండి. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా కల్చరల్ సెంటర్ నిర్మాణం చేపట్టాలి. నిర్దేశిత గడువులోగా అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణం పూర్తి చేయాలి. భూములిచ్చిన రైతులకు కేటాయించే ప్లాట్లకు లే అవుట్ల వద్ద పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలి. రాజధాని రైతుల సమస్యలపై జాప్యం లేకుండా పరిష్కరించాలి. రాజధాని పరిధిలో ఉన్న అటవీ ప్రాంతాలను అభివృద్ధి చేయాలి. అటవీ సంపద, నదీ పరివాహకం, కొండలు వంటివి అమరావతికి ప్రకృతి శోభను తీసుకొస్తాయి. వివిధ రకాల పూల మొక్కలను రాజధాని ప్రాంతంలో నాటి పర్యాటకులను ప్రకృతి ప్రేమికులను ఆకర్షించాలి. అదే విధంగా పార్కులను ఏర్పాటు చేయాలి. అమరావతికి వచ్చే వారికి అంతర్జాతీయ స్థాయి సదుపాయాలతో హోటళ్లు ఉండేలా చూడాలి. ఈ మేరకు వాటి నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలి" అని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, సీఎస్ విజయానంద్ సహా సీఆర్డీఏ, ఏడీసీ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

56వ సీఆర్డీఏ అథారిటీ ఆమోదించిన అంశాలు: అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ప్రాంగణంలో 2 ఎకరాల్లో రూ.103.96 కోట్లతో రీసెర్చ్ సెంటర్, అఖిల భారత సర్వీసు అధికారుల భవనాలకు అదనపు సౌకర్యాల కల్పనకు రూ.109 కోట్ల కేటాయింపు, శాఖమూరు గ్రామంలో 23 ఎకరాల్లో ఆయుష్ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో భవనాల >>2



### రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా నిర్మాణం

### నిర్దేశిత గడువులోగా క్వాంటం కంప్యూటింగ్ సెంటర్

### సిఆర్‌డిఎ అథారిటీ సమావేశంలో సిఎం చంద్రబాబు

## రాష్ట్రంలో ఖాదీ క్లస్టర్లు

**విజయవాడ,డిసెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** యువతకు ఉపాధి కల్పనలో ఆంధ్రప్రదేశ్ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు (ఏపీకేవీఐబీ) కీలక పాత్ర పోషిస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. స్వయం ఉపాధి యూనిట్ల మంజూరులో స్థానిక ప్రజాప్రతినిధులు, ఏపీకేవీఐబీ అధికారులు సమన్వయంతో పనిచేసి, అర్హులైన నిరుద్యోగ యువతకు మేలు జరిగేలా చూడాలన్నారు. రాష్ట్రంలో ఖాదీ క్లస్టర్ల ఏర్పాటుకు కృషి చేయాలని మంత్రి ఆదేశించారు. తాడేపల్లిలో తన క్యాంపు కార్యాలయంలో ఏపీకేవీఐబీ సీఈవో కె.సింహాచలం, ఇతర అధికారులతో మంత్రి సవిత సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏడాదిలో ఏపీకేవీఐబీ ఆధ్వర్యంలో ఏర్పాటైన యూనిట్ల వివరాలను మంత్రి సవితకు ఏపీకేవీఐబీ సీఈవో సింహాచలం వివరించారు. 202526లో కేంద్ర ప్రభుత్వం 1,060 యూనిట్ల ఏర్పాటుకు టార్గెట్ పెట్టగా, లక్ష్యానికి మించి 3,595 యూనిట్లు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఈ యూనిట్ల ఏర్పాటుకు 39.20 కోట్లను మార్జిన్ మనీగా అందించామన్నారు. 3,595 యూనిట్లతో 39,545 మంది ఉపాధి పొందుతున్నారన్నారు. ప్రస్తుతం టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్స్, కొవ్వొత్తుల తయారీ, ఆకులతో కప్పులు, ప్లేట్ల తయారీపై శిక్షణ అందజేస్తున్నామన్నారు. లక్ష్యానికి మించి యూనిట్లు ఏర్పాటు చేయడంపై ఏపీకేవీఐబీ సిబ్బందిని మంత్రి సవిత అభినందించారు. స్వయం ఉపాధి కల్పనలో భాగంగా ఏపీకేవీఐబీ ఆధ్వర్యంలో ప్రైమ్ మినిస్టర్స్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పీఎంఈజీపీ) ద్వారా యూనిట్ల ఏర్పాటుపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలన్నారు. స్థానిక ఎమ్మెల్యేలతో ఏపీకేవీఐబీ సిబ్బంది సమన్వయం చేసుకోవాలని, ఆయా యూనిట్ల ఏర్పాటుపై మీడియా సమావేశాలు, అవగాహన సదస్సులు నిర్వహించాలని మంత్రి సవిత ఆదేశించారు. యూనిట్ల ఏర్పాటుకు సంబంధించిన విధివిధానాలపై ఆయా సమావేశాల్లో, సదస్సుల్లో వివరించాలన్నారు. సోషల్ మీడియాలోనూ స్వయం ఉపాధి పథకాల యూనిట్ల ఏర్పాటుపై ప్రచారం చేయాలన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దాలన్న సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాల్సి ఉందన్నారు. ఇంతవరకూ యూనిట్ల లబ్ధిదారులతో త్వరలో భారీ సమావేశం నిర్వహిద్దామన్నారు. లబ్ధిదారులు ఏ మేరకు లబ్ధిపొందారో ఆ సమావేశంలో చెప్పడం ద్వారా మరింత మంది యువత పీఎంఈజీపీ యూనిట్ల ఏర్పాటుకు ముందుకొచ్చే అవకాశముందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను వీలైనంత ఎక్కువగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని మంత్రి సవిత స్పష్టంచేశారు.

**ఖాదీ క్లస్టర్ల ఏర్పాటుకు కృషి**

రాష్ట్రంలో ఖాదీ క్లస్టర్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని ఏపీకేవీఐబీ సీఈవో సింహాచలాన్ని మంత్రి సవిత ఆదేశించారు. అవసరమైతే, తాను కూడా ఢిల్లీ వచ్చి కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసి, రాష్ట్రంలో ఖాదీ క్లస్టర్ల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కేంద్ర >>2

### లక్ష్యానికి మించి పిఎంఇజిపి యూనిట్లు

### ఉపాధి కల్పనలో కెవిఐబి సేవలు భేష్

### స్వయం ఉపాధి రుణాలపై అవగాహన సదస్సులు: మంత్రి సవిత





## క్వాంటం వ్యాలీలో 2 భవనాలకు రూ.103.96కోట్లు

### మంత్రి నారాయణ

**సచివాలయం,డిసెంబరు 22,ప్రభాతవార్త :** రాజధాని అమరావతి ప్రాంతంలో క్వాంటం వ్యాలీలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.103.96కోట్లు కేటాయింపుకు ఆమోదం తెలిపిందని రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 56వ సిఆర్డీఏ అథార్టి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి ఏపి సచివాలయంలోని ప్రచార విభాగంలో సోమవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సంద >>2

## ఆదాయం కాదు.. ఆరోగ్యం ముఖ్యం

**విజయవాడ. డిసెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మద్యం విధానాన్ని వ్యాపారంలా చూడ కుండా, ఆరోగ్యకరమైన వృద్ధి సాధించేలా చూడా లని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధికారులకు సూచించారు. ఆదాయమే లక్ష్యంగా విధా నాలు ఉండ కూడదని, మద్యాన్ని కూడా ఒక ఉత్ప త్తిలానే పరిగణించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం అనుసరిస్తున్న లాటరీ ద్వారా షాపుల కేటాయింపు, అప్లికేషన్ ఫీజు, ఇంకా లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్, రిటైలర్ మార్జిన్ పెంపు తదితర అంశాలపై మరింత కసరత్తు చేయాలని సూచించారు. బార్ ఏఆర్ఈటీ (అడిషనల్ రిటెయిల్ ఎక్సైజ్ టాక్స్) మినహాయింపు ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని సీఎం నిర్దేశించారు. అక్రమ మద్యాన్ని అరికట్టడం, బెల్టుషాపుల నియంత్రణ, డిజిటలైజేషన్, పర్యావరణ పరి రక్షణకు సంబంధించి సంస్కరణలు తీసుకురా వాల్సిందిగా అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సచివాలయంలో సోమవారం ప్రొహి బిషన్, ఎక్సైజ్‌శాఖపై ముఖ్య మంత్రి సమీక్ష నిర్వహించారు. దీనికి మంత్రులు కొల్లు రవీంద్ర, >>2

### మద్యం విక్రయాల్లోనూ సంస్కరణలు తేవాలి

### బెల్ట్‌షాపుల నియంత్రణకు హర్యానా మోడల్ అధ్యయనం

### ఎక్సైజ్ సమీక్షలో సిఎం చంద్రబాబు

## క్రైస్తవుల భద్రతకు భంగం రానివ్వం

### రేపు సాయంత్రంలోగా పాస్టర్లకు రూ.51కోట్ల గౌరవ వేతనం: సిఎం చంద్రబాబు

**విజయవాడ, డిసెంబరు 22, ప్రభాతవార్తప్రతినిధి:** క్రీస్తు త్యాగాలను స్మరిస్తూ ఆయన చూపిన బాటను అనుసరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. క్రైస్తవులకు సంక్షేమం, ఆర్థిక చేయూత అందించింది తమ ప్రభుత్వమేనని అన్నారు. విజయవాడ ఏ ప్లస్ కన్వెన్షన్ లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. క్రిస్మస్ కేట్ కట్ చేసి మత పెద్దలకు తినిపించారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది. ఏసు ప్రభువు ఈ లోకంలో జన్మించిన రోజును మనం క్రిస్మస్ గా జరుపుకుంటాం. ప్రపంచంలో జరిగే అతిపెద్ద పండుగ క్రిస్మస్. మేరీ మాత కడుపున ఏసు ప్రభువు జన్మించిన పవిత్రమైన రోజు మన అందరికీ పండుగైంది. ప్రపంచానికి ప్రేమ, శాంతి, సేవ అనే శాశ్వత విలువలను అందించిన ఏసు సందేశం ఎప్పటికీ మార్గదర్శకం. క్రీస్తు బోధనల్ని ఆయన చూపిన బాటను అంతా అనుసరించాలి. పశువుల పాకలో >>2


సోమవారం విజయవాడలో క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న సీఎం చంద్రబాబు

## టిడిపి, జనసేనకు భారీగా విరాళాలు

### ఈ పార్టీలకు పెద్దమొత్తంలో నిధులు సమకూర్చిన వివిధ కంపెనీలు

**విజయవాడ,డిసెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఫార్మా, సోలార్, రియల్ ఎస్టేట్ రంగాల నుంచి పెద్ద మొత్తంలో విరాళాలు అందాయి.వీటిలో కొన్ని పార్టీలకు ఎలక్టోరల్ ట్రస్టుల నుంచి విరాళాలు లభించినట్లు సమాచారం.టీడీపీకి ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్‌నుంచి రూ.40 కోట్ల భారీ విరాళం అందినట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న తెలుగుదేశంపార్టీ (టీడీపీ), జనసేనపార్టీలకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి భారీగా విరాళాలు అందాయి. ఫార్మా, పునరుత్పాదక ఇంధన (సోలార్), రియల్ ఎస్టేట్ రంగాలకు చెందిన ప్రముఖ కంపెనీలతో పాటు పలువురు వ్యక్తులు ఈ పార్టీలకు పెద్ద మొత్తంలో నిధులు సమకూర్చారు. 2024 జూన్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, పార్టీలు తమ విరాళాల వివరాలను ఎన్నికల సంఘానికి సమర్పించాయి. ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసిన నేపథ్యంలో ఈ విరాళాలకు ప్రాధాన్యత ఏర్పడింది.

**టీడీపీకి రూ.83.03 కోట్లు:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీడీపీకి 2024-25లో మొత్తం రూ.83.03 కోట్ల విరాళాలు అందాయి.గతేడాది వచ్చిన రూ.100.18 కోట్లతో పోలిస్తే ఇది రూ.17.15 కోట్లు తక్కువ. ఈ నిధులలో రూ.38కోట్లను పేదల ఆరోగ్య పథకం వంటి కార్యక్రమాలకు కేటాయించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. 'మాకు అందిన ప్రతీ రూపాయికి జవాబుదారీగా ఉంటాం' అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. టీడీపీకి విరాళాలు ఇచ్చిన వారిలో ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ రూ.40 కోట్లతో అగ్రస్థానంలో నిలిచింది. హైదరాబాద్‌కు చెందిన నాట్కో ఫార్మా రూ.7 కోట్లు, బెంగళూరుకు చెందిన వర్సిటీ ఎడ్యుకేషన్ మేనేజ్‌మెంట్ రూ.5 కోట్లు,ఏబీ జనరల్ ట్రస్ట్ రూ.5 కోట్లు, ట్రయంఫ్ ట్రస్ట్ రూ.4కోట్లు అందించాయి. ప్రకాశం జిల్లాకు చెందిన ప్రియా ఆక్వా ఫార్మ్స్, బెంగళూరుకు చెందిన యునైటెడ్ టెలీ లింక్స్ చెరో రూ.2 కోట్లు ఇచ్చాయి. సోలార్ విద్యుత్ రంగానికి చెందిన పలు కంపెనీలు కూడా టీడీపీకి >>2



## దేశభద్రతలో యువత భాగస్వాములు కావాలి

### స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**విజయవాడ, డిసెంబరు 22, ప్రభాతవార్తప్రతినిధి:** టెక్నాలజీ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో, అంతే స్థాయిలో సైబర్ నేరాల ముప్పు కూడా పెరుగుతోందని, దీనిని >>2

23-12pg2exHMNWJQE 2_23-12pg2exHMNWJQE.qxd 22/Dec/25 11:43 PM Page 1





సోమవారం హకీంపేట ఎయిర్‌ఫోర్స్‌లో రాష్ట్రపతి ముర్ముకు వీడ్కోలు పలుకుతున్న తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, తెలంగాణ సిఎం రేవంత్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మంత్రి సీతక్క తదితరులు

# రాష్ట్రపతి ముర్ము శీతాకాల విడిది పూర్తి

## ఢిల్లీకి పయనం, వీడ్కోలు పలికిన సిఎం, గవర్నర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 22:** హైదరాబాదులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఐదు రోజుల శీతాకాల విడిది సోమవారంతో ముగిసింది. సాయంత్రం హైదరాబాద్ పర్యటనను ముగించుకుని ఆమె ఢిల్లీకి వెళ్లారు. హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మంత్రిసీతక్క, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్‌రావు తదితరులు ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డిజిపి బి.శివధర్ రెడ్డితో పాటు పలువురు ఉన్నత స్థాయి సివిల్, రక్షణ శాఖ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రపతి ప్రయాణం సందర్భంగా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం నుంచి హకీంపేట ఎయిర్‌బేస్ వరకు పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి, పలుచోట్ల ట్రాఫిక్‌ను మళ్లించారు. శీతాకాల విడిది కోసం డిసెంబరు 17న హైదరాబాద్ వచ్చిన రాష్ట్రపతి, బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో బస చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె పలు కీలక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. డిసెంబరు 19న రామోజీ ఫిల్మ్ సిటీలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్‌పర్సన్‌ల జాతీయ సదస్సును ప్రారంభించారు. 20న బ్రహ్మకుమారీల శాంతి సరోవర్ 21వ వార్షికోత్సవ సభలో ప్రసంగించారు. 21న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోమ్ విందును ఏర్పాటు చేశారు.

## ‘శాంతి’ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

>> ప్రైవేట్ భాగస్వామ్యానికి మార్గం సుగమం చేయనుంది. దీంతో దేశంలో అణు అభివృద్ధికి అడ్డంకిగా ఉన్నాయని కేంద్రం భావిస్తోన్న 1962 నాటి అణుశక్తిచట్టం, 2010నాటి అణు బాధ్యత సంబంధిత చట్టాలు రద్దయాయి. కొత్త చట్టం ప్రకారం ప్రైవేట్ కంపెనీలు సహా జాయింట్ వెంచరు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా నూతన అణు విద్యుత్ ప్లాంట్లను నిర్మించవచ్చు. అంతేకాకుండా వాటిని నిర్వహించుకునే వెసులుబాటు సహా సొంతం చేసుకునే లేదా తొలగించే అవకాశం కూడా ఉంటుంది. అయితే.. వ్యూహాత్మక, సున్నితమైన కార్యకలాపాలు మాత్రం రాష్ట్ర నియంత్రణలోనే ఉంటాయనే విషయాన్ని ఈ బిల్లు స్పష్టం చేస్తుంది. యురేనియం , థోరియం వంటి తవ్వకాలు, ఐసోటోపిక్ విభజన, పునరుత్పాదక ఇంధనాలు, అధిక స్థాయి రేడియోధార్మిక వ్యర్థాల నిర్వహణ, భారీ నీటి ఉత్పత్తిని కేంద్ర ప్రభుత్వం లేదా ప్రభుత్వ యాజమాన్య సంస్థలు నిర్వహిస్తాయి. ఈ శాంతి బిల్లు అమలు దేశ పౌర అణు వ్యవస్థలో కీలక భూమిక పోషించనుంది. ప్రభుత్వం అణు ఇంధనానికి సంబంధించిన కీలక అంశాలను నియంత్రిస్తూనే విద్యుత్ ఉత్పత్తికి ప్రైవేట్ భాగస్వామ్యం కల్పించేందుకు వీలుంటుంది. ఈ బిల్లు ద్వారా ప్రైవేట్ రంగాలు సహా యువతకు అనేక అవకాశాలు కల్పిస్తాయని ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ చెప్పిన విషయం తెలిసిందే. భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు, నవకల్పనల మార్గంలో ముందడుగు వేసేందుకు, నిర్మాణాలు చేపట్టేందుకూ అత్యంత అనుకూలమని కూడా ఆయన అన్నారు.

## క్రైస్తవుల భద్రతకు భంగం రానివ్వం

>> పుట్టి గొర్రెల కాపరిగా పెరిగిన ప్రజా రక్షకుడు ఏసు. నమ్మిన సిద్దాంతం కోసం బలి దానానికి సైతం వెనుకాడని క్రీస్తు గొప్పదనం నుంచి ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందాలి. ప్రభువు త్యాగాన్ని స్మరించుకోవాలి. శాంతి మార్గాన్ని అనుసరించాలి. ప్రేమ తత్వాన్ని పెంచాలి. ఈర్ష్య, ద్వేషాలకు దూరంగా ఉండి పాపులను సైతం క్షమించాలని బైబిల్ చెబు తోందని ముఖ్యమంత్రి అన్నారు. గత ఐదేళ్లలో అసమర్థ పాలన వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది. నేను ఎంత లోతుకు పోతే అన్ని ఎక్కువ సమస్యలు కనపడుతున్నాయి. ఇలాంటి విధ్వంసం నా జీవితంలో చూడలేదు. మనో సంకల్పంతో లక్ష్యాన్ని సాధిస్తున్నాము. 18 నెలల్లో రాష్ట్రం నిలదొక్కుకునే పరిస్థితికి తీసుకొచ్చాము. ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ విజయవంతంగా అమలు చేశాం. క్రైస్తవుల్లో పేద కుటుంబాలు ఉన్నాయి. వారందరికీ ఆర్థిక భరోసా కల్పించాం. ప్రత్యేకంగా క్రైస్తవ సమాజం కోసం రూ. 22 కోట్లు ఖర్చు చేసి, 44,812 మంది క్రైస్తవ సోదర సోదరీమణులకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చాం. రాష్ట్రంలోని 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం అందిస్తున్నాం. మే 2024 నుంచి నవంబర్ 2024 వరకు...మొత్తం రూ.30 కోట్లు విడుదల చేశాం. డిసెంబర్ 2024 నుంచి నవంబర్ 2025 వరకు రూ.51 కోట్ల సాయాన్ని ఈ నెల 24వ తేదీ లోగా వారి ఖాతాల్లో వేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

**సేవా కార్యక్రమాలకు స్ఫూర్తి క్రైస్తవ మిషనరీలు:** సమాజ సేవలో క్రైస్తవ సంస్థలు ముందున్నాయి. క్రిస్టియన్ పాఠశాలలు, కాలేజ్ లు, ఆసుపత్రులు దశాబ్దాలుగా చేస్తున్న సేవలు వెలకట్ట లేనివి. లక్షల మంది జీవితాల్లో మార్పు తెస్తున్నాయి. మిషనరీ పాఠశాలల్లో చదివి ఎంతోమంది ఎంతో ఉన్నత స్థానాలకు వెళ్లారు. క్రమశిక్షణ, సేవ, నాలెడ్జ్ కు మిషనరీ విద్యా సంస్థలు కేంద్రంగా ఉన్నాయి. గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కాలేజీ, ఆంధ్ర లయోలా కాలేజీ వంటి క్రిస్టియన్ విద్యా సంస్థలు రాష్ట్రంలో ఎంతోమంది ఉన్నతికి సేవ చేశాయి. ఎన్టీఆర్ కూడా మిషనరీ కాలేజ్ లోనే చదువుకున్నారు. పేదరికం లేని సమాజమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ఇందుకోసం నిర్దుష్ట ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. మైనార్టీ సంక్షేమశాఖా మంత్రి ఫరూక్, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య,ఎంఎల్‌ఏలు గద్దె రామ్మోహనరావు,.బొండా ఉమామహేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సైబర్ ఉచ్చులో మాజీ ఐజీ

>> సమాచారం అందిన పది నిమిషాల్లోనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, కొన ఊపిరితో ఉన్న చాహల్‌ను పార్క్ ఆసుపత్రికి తరలించారు. అయితే, చికిత్స ఫలించక ఆయన మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. ఘటనా స్థలం నుంచి 12 నుంచి 16 పేజీల సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డిజిపి గౌరవ్ యాదవ్‌ను ఉద్దేశించి రాసిన ఈ లేఖలో, తాను మోసపోయిన తీరును, ఆర్థిక ఇబ్బందులను ఆయన వివరించారు. గత అక్టోబర్‌లో ఓ మోసపూరిత కంపెనీలో చాహల్ పెట్టుబడులు పెట్టడం ప్రారంభించారు. మొదట తన సొంత డబ్బు రూ.1 కోటి పెట్టుబడిగా పెట్టగా, ఆ తర్వాత కంపెనీ డిమాండ్ల మేరకు స్నేహితులు, బంధువుల నుంచి అప్పులు చేసి మిగతా మొత్తాన్ని చెల్లించారు. ఈ మోసంపై ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలకు కూడా ఆయన లేఖలు రాసినట్లు సమాచారం. అమర్ సింగ్ చాహల్ కెరీర్‌లో వివాదాలు కూడా ఉన్నాయి. 2015లో జరిగిన బెహబల్ కలాన్, కోట్‌కపురా కాల్పుల ఘటనల్లో ఆయన నిందితుడిగా ఉన్నారు. ఈ కేసులో మాజీ ముఖ్యమంత్రి ప్రకాశ్ సింగ్ బాదల్, ఆయన కుమారుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌తో పాటు పలువురు పోలీసు అధికారులపై సిట్ చార్జిషీట్ దాఖలు చేసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఉన్నత హోదాలో పనిచేసిన అధికారి సైతం సైబర్ నేరగాళ్ల బారిన పడి ప్రాణాలు తీసుకోవడం ఆందోళన కలిగిస్తోంది.

## నేషనల్ హెరాల్డ్ కేసు: సోనియా, రాహుల్‌కు నోటీసులు

>> ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసింది. ఈ క్రమంలో హైకోర్టు రాహుల్‌గాంధీ, సోనియా గాంధీతోపాటు ఈ కేసులోని ఇతరులకు నోటీ సులు జారీచేసింది. నేషనల్ హెరాల్డ్ పత్రికను నడిపే ఏజెఎల్‌కు కాంగ్రెస్ పార్టీ రూ.90 కోట్ల రుణం అందించింది. అందుకు బదులుగా ఏజెఎల్ కంపెనీ ఆస్తులను తమ ఆధీనంలోకి తీసుకుంది. ఈ వ్యవహారంలో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీతోపాటు ఇతర కాంగ్రెస్ నేతలు మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్, సుమన్ దూబే తదితరులు మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ఈడీ ఆరోపిస్తోంది. ఏజేఎల్ కంపెనీ ఆస్తులను స్వాధీనం చేసుకున్న యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ ప్రధాన వాటాదారు లుగా ఉన్నారు. ఈ సంస్థ కేవలం రూ.50 లక్షలు చెల్లించి ఏజెఎల్‌కు చెందిన సుమారు రూ.2 వేల కోట్ల విలువైన ఆస్తులు పొందిందని ఇడి తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొన్నది.

## ఎన్ని ఎత్తులైనా వేస్తా

>> కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల వారికీ అవకాశాలు ఇచ్చాం. బాలినేని అనేక ఇబ్బందులు పడ్డారు, నిజమైన రాజకీయ నాయకుడు ఆయన. పోలీసులు కొడుతున్నా పార్టీ జెండా వదలని మహిళకు పదవి ఇచ్చాం. సామాజిక మాధ్యమాల్లో స్వచ్ఛందంగా పనిచేసే వారికి అండగా ఉన్నాం. ఎన్నికల్లో ఓడిపోయినా కొందరు పార్టీ కోసం బలంగా నిలబడ్డారు. ఓడిపోయినా నిలబడినందుకే మీ అందరికీ పద వులు వచ్చాయి. మనం ఏం పని చేసినా రాజ్యాం గానికి లోబడే పని చేయాలి. యువతకు సరైన వేదికగా మారాలనే పార్టీ పెట్టా. కొత్త పంథాను నమ్ముకుని అనేకమంది యువత నక్సల్స్‌లో చేరారు. సిద్ధాంతాలు వదల్లేక వేలమంది యువత చనిపోయారు. ఐడియాలజీ సరైంది కాకుంటే అనేక ఇబ్బందులు వస్తాయి. అందరూ కలిస్తేనే సమాజం తయారైందని తెలుసుకోవాలి. కూర్చొబెట్టి ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం వృథా. ప్రతి వంద కిలోమీటర్లకు మన భాష, అలవాట్లు, ఆచారాలు మారిపోతున్నాయి. పర్యావరణాన్ని పరిరక్షి ంచేందుకు అనేక చర్యలు చేపడుతున్నాం. దురాశతో పర్యావరణానికి తీవ్రంగా నష్టం చేస్తున్నాం. పర్యావరణాన్ని పరిరక్షి ంచే అభివృద్ధి జరగాలని కోరుతున్నాం“ అని పవన్ కల్యాణ్ తెలిపారు. అనేక భాషాప్రయుక్త రాష్ట్రాలకు మూలపురుషుడు పొట్టి శ్రీరాములు. మహనీయుడు అంబేద్కర్‌కు కూడా కులం ఆపాదించడం సరికాదని“ పవన్ కల్యాణ్ వెల్లడించారు. తెలుగువారికి ఉనికి ఇచ్చిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. ప్రాణత్యాగం చేసిన వ్యక్తి చనిపోయాక తీసుకెళ్లేందుకు ఎవరూ లేరు. నాడు ఘంటసాల ముందుకు వచ్చి పొట్టి శ్రీరాములు మృతదేహాన్ని ఖననం చేశారు. తెలుగుజాతి, ఆత్మగౌరవం అని మాట్లాడేందుకు మూల కారకుడు పొట్టి శ్రీరాములు. నాయకులకు కులాలు అంటగడితే కులాల సమూహంలానే ఉంటాం. కులం చూడకుండా ఆకలితో వచ్చిన వారికి డొక్కా సీతమ్మ అన్నం పెట్టారు. ఉచిత మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టడం సంతోషం. పొట్టి శ్రీరాములు గౌరవార్థం అమరజీవి జలధార పేరు పెట్టాం“ అని పవన్ కల్యాణ్ తెలిపారు. పొట్టి శ్రీరాములు పేరు చిరస్థాయిగా నిలిచిపోవాలని జలధార పెట్టాం. మళ్లీ అధికారంలోకి వస్తాం, అంతు చూస్తామని బెదిరిస్తున్నారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రతిపక్షాలు బెదిరింపులకు దిగితే సహించం. సోషల్ మీడియా ద్వారా బెదిరిస్తే సహించం, చర్యలు తీసుకుంటాం. నా ఆశయ సాధన కోసం ప్రాణాలు పోయినా బాధపడను. ప్రజల భవిష్యత్తు కోసమే తగ్గి పని చేశా. అమ్ముడు పోయానంటూ అనేక నిందలు వేశారు. ప్రజల కోసం నేను తగ్గి పనిచేయకపోతే అభివృద్ధి సాధ్యమేనా. నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే చర్యలు తప్పవన్నారు. పదవి అనేది చిన్నదా? పెద్దదా? అని కాకుండా వచ్చిన పదవిని ప్రజలకు సేవ చేయడానికి, సమస్యలు పరిష్కరించడానికి లభించే గొప్ప అవకాశంగా భావించాలి. ప్రాంతీయ పార్టీలకు జాతీయ దృక్పథం తక్కువగా ఉంటుంది. కేవలం ఎలక్షన్ కోణంలోనే ప్రాంతీయ పార్టీల ఆలోచన విధానం ఉంటుంది. దానికి విభిన్నంగా జాతీయ దృక్పథంతో ఉన్న ప్రాంతీయ పార్టీ ఉండాలని జనసేన పార్టీని స్థాపించాను. యువతకు ఈ పార్టీ వేదిక కావాలని అనుకున్నాను. ఈరోజు మనకు 21మంది ఎమ్మెల్యేలు, ఇద్దరుఎమ్మెల్సీలు ఇంతమంది కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు ఉన్నా రంటే దానికి పవన్ కళ్యాణ్ ఒక్కడే కారణంకాదు. మనందరి భావజాలం, పోరాటశక్తి, పోరాట పటిమ. పోలవరం ప్రాజెక్టుకు పొట్టి శ్రీరాములు పేరు పెడితే బాగుంటుంది. నా మనసులోని కోరికపై కూటమి ప్రభుత్వం చర్చించాలి. మా ఇంట్లో ఎప్పుడూ కులాల ప్రస్తావన రాలేదు. కుల ప్రస్తావన అనేది వాస్తవిక దృక్పథం. నేను కులాలను సమగ్రంగా అధ్యయనం చేశా. రౌడీలకు అండగా ఉన్నవారు రాజకీయ నేతలు ఎలా అవుతారు. నాకు ఎవరూ శత్రువు లేరు, విధివిధానాలపైనే నా యుద్ధం. ఎలాంటి సమస్యలు ఎదురైనా అడుగు ముందుకే వేస్తాం. ఎలాంటి కష్టం వచ్చినా ప్రజాస్వామ్య పరిధిలోనే పోరాటం చేస్తాం. రౌడీలను వెనకేసుకొస్తాం, గంజాయికి అండగా ఉంటామంటే ఊరుకోం. నేరగాళ్లను శిక్షి ంచకూడదంటే శాంతిభద్రతల పరిరక్షణ ఎలా అని ప్రశ్నించారు. ఒకే కుటుంబం కోసం అందరం ఆలోచించామన్నారు. మీరు ఎవరిని ఆరాధిస్తారో వారిలాగే తయారవుతారన్నారు. నేను పొట్టి శ్రీరా ములు, బూర్గుల, చంద్రశేఖర్ ఆజాద్‌ను ఆరాధించా. నేను క్రిమినల్స్, దోపిడీ, దగాకోరులను ఆరా ధించలేదు. నేను హక్కుల కోసం పోరాడేవారిని ఆరాధించాను. రాష్ట్రానికి, ప్రజలకు మంచి జరగాలని నేను తగ్గి ఉన్నాను. నాకు స్వార్థం లేదు అని పవన్ కల్యాణ్ వెల్లడించారు.

## రూ.103.96కోట్లు

>> ర్భంగా మంత్రి మాట్లాడుతూ క్వాంటం కంప్యూటింగ్ ఎక్విప్‌మెంట్ అమరావతి చేరుకోనున్న దృష్ట్యా యుద్ధప్రాతిపదికన రెండు భవనాలను 43వేల చదరపు అడుగుల్లో నిర్మించాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. భవనాల నిర్మాణానికి టెండర్ పిలిచి ఎల్1 కూడా చేయడం జరిగిందన్నారు. సీఆర్డీఏ అథార్టి భవనాల నిర్మాణాలను వెంటనే ప్రారంభిస్తారని మంత్రి వివరించారు. అలాగే అఖిల భారత సర్వీసు అధికారుల నివాసాల ఇంటీరియర్ పనుల కోసం రూ.109కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. నాబార్డ్ మంజూరు చేసిన రూ.7500కోట్లలో రూ.1502కోట్లు రీలిజ్ చేయడం జరిగిందన్నారు. వాటిలో రూ.100కోట్లు ఏపీసీఆర్డిఏ, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పాలనా వ్యయం మంజూరుకు పర్మిషన్ ఇవ్వడం జరిగిందన్నారు. గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ నిర్ణయం ప్రకారం మినిస్ట్రీ ఆఫ్ ఆయుష్ యూనివర్సిటీ ఏర్పాటుకు 23.127ఎకరాలు శాఖమూరు గ్రామ పరిధిలో కేటాయించడం జరిగిందన్నారు. యూనివర్సిటీకి 60సంవత్సరాలు రూ.1/- లీజ్‌తో ఇవ్వడం జరిగిందన్నారు. వర్సిటీ నిర్మాణానికి ఆయుష్ సంస్థ రూ.750కోట్లకు పైగా వ్యయం చేయనుందన్నారు. జరీబు, నాన్ జరీబు భూములపై రైతుల్లో నెలకొన్న అపోహలను తొలగించడానికి రాష్ట్రస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలన్న నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. జరీబు భూముల భూములపై గతంలో మండలం, కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కమిటీలు 18ఎకరాలు తప్ప మిగిలిన భూములు నాన్ జరీబు అని తేల్చారని వివరించారు. అయితే రైతు సోదరులు విజ్ఞప్తి మేకు వివిధ డిపార్ట్‌మెంట్‌ల అధికారులతో రాష్ట్రస్థాయి కమిటిని వేయడం జరుగుతుందన్నారు. 2014డిసెంబర్ 8న తీసిన శాటిలైట్ చిత్రాలను ఆధారంగా జరీబు భూములను నిర్ణయం ఉంటుందని మంత్రి తెలిపారు.

## ఆదాయం కాదు.. ఆరోగ్యం ముఖ్యం

>> కొండపల్లి శ్రీనివాస్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్, ప్రొహి బిషన్‌ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ శ్రీధర్, ఎక్సైజ్ ఈడీ రాహుల్ దేవ్ శర్మ హాజరయ్యారు. కొత్త ఎక్సైజ్ విధానాల అమలు, వాటి ప్రభావంపై సమీక్షలో సమగ్రంగా చర్చించారు.

**పెరిగిన మద్యం విక్రయాలు:** అక్టోబర్ 2024 నుంచి అక్టోబర్ 2025 వరకు రూ.8,000 కోట్లు ఎక్సైజ్ ఆదాయం లక్ష్యం పెట్టుకోగా, రూ.7,041 కోట్లు ఆదాయం వచ్చినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 2025-26 ఆర్థిక సం వత్సరం ఏప్రిల్ 1 నుంచి డిసెంబర్ 17 వరకు మద్యం విక్రయాల్లో 4.52 శాతం పెరుగుదల కనిపించిందని ఐఎంఎఫ్‌ఎల్ (ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్) విక్రయాలు 19.08 శాతం, బీర్ విక్రయాలు 94.93 శాతం పెరిగాయని అధికా రులు వెల్లడించారు. ఈ డిసెంబర్ 18 నుంచి వచ్చే ఏడాది మార్చి నాటికి రూ. 8,422 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేసినట్టు అధికారులు తెలిపారు. మొత్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 3 శాతం పెరు గుదల చూపి స్తామని అధికారులు చెప్పారు. అంతర్జాతీయ బ్రాండ్‌లు తీసుకురావడం, నాణ్యమైన మద్యం అందుబాటు ధరకు అందివ్వడంతో ఐఎంఎఫ్‌ఎల్, బీర్ విక్రయాల్లో ఆంధ్రప్రదేశ్ దక్షిణ భారతదేశంలోనే అత్యధిక వృద్ధి కనబరిచిందని అధికారులు వెల్లడించారు. అయితే తెలంగాణ కన్నా ఆంధ్రప్రదేశ్‌లో తలసరి మద్యం వినియోగం తక్కువ ఉందని... తెలంగాణలో తలసరి 4.74 లీటర్లు మద్యం వినియోగిస్తుంటే, ఏపీలో తలసరి వినియోగం 2.77 లీటర్లుగా ఉందన్నారు.

**35 శాతం డిజిటల్ చెల్లింపులు:** మద్యం విక్రయాల్లో డిజిటల్ చెల్లింపులు 34.9 శాతం పెరిగాయని, కొన్ని జిల్లాల్లో 40-47 శాతం వరకు డిజిటల్ లావాదేవీలు నమోదైనట్టు వివరించారు. అయితే నగదు వినియోగాన్ని తగ్గించి... డిజిటల్ చెల్లింపులు జరిగేలా అందరిలో అవగాహన పెంచాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్రంలో నకిలీ మద్యం, అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రతి మద్యం బాటిల్‌కు ప్రత్యేక లిన్ (లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్) త్వరితగతిన తీసుకురావాలని, సాధారణ ప్రజలు కూడా సులభంగా గుర్తించేలా ఉండాలన్నారు. లిన్‌లో బ్రాండ్, బ్యాచ్, లైన్‌తో పాటు తయారైన తేదీ, గంటలు, నిమిషాలు, సెకన్ల సహా వివరాలు ఉండాలన్నారు.

## టిడిపి, జనసేనకు భారీగా విరాళాలు


>> నిధులు అందించాయి. ఇక వ్యక్తుల పరంగా శరత్ బాబు బొల్లినేని, కృష్ణ మోహన్ బొల్లినేని తలా రూ.2 కోట్లు విరాళంగా ఇచ్చారు. **జనసేనకు రూ.25.33 కోట్లు:** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీకి ఇదే ఆర్థిక సంవత్సరంలో రూ.25.33 కోట్ల విరాళాలు అందాయి. పార్టీకి ఎలక్టోరల్ ట్రస్టుల నుంచి ఎలాంటి నిధులు అందకపోవడం గమనార్హం. జనసేనకు వ్యక్తులు, కార్పొరేట్ సంస్థల నుంచి విరాళాలు అందాయి. హైదరాబాద్ షాద్‌నగర్‌కు చెందిన రవికుమార్ ఆకుల అత్యధికంగా రూ.5 కోట్లు విరాళం ఇచ్చారు. హైదరాబాద్‌కు చెందిన ఆర్వీఎం కన్‌స్ట్రక్షన్స్ రూ.3 కోట్లు, డీవీకే కన్‌స్ట్రక్షన్స్ రూ.2 కోట్లు, నాట్కో ఫార్మా రూ.1 కోటి, ఉద్దరాజు శ్రీరామ లక్ష్మీ ంపతి భోగరాజు రూ.1 కోటి చొప్పున విరాళాలు అందించారు. “రూ.10, రూ.20 ఇచ్చే చిన్న దాతలు, పెన్షనర్లు, పార్టీ కార్యకర్తల మద్దతు మరువలేనిది“ అని జనసేన అధికార ప్రతినిధి అజయ్ కుమార్ వేములపాటి కృతజ్ఞతలు తెలిపారు. **బీజేపీకి రూ.6,088 కోట్లు** ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరంలో బీజేపీకి ఏకంగా రూ. 6,088 కోట్ల విరాళాలు అందాయి. అంతకుముందు ఏడాదితో (రూ. 3,967 కోట్లు) పోలిస్తే ఇది 53 శాతం అధికం. గత ఆరేళ్లలో బీజేపీకి ఇదే అత్యధిక విరాళాల సేకరణ కావడం గమనార్హం. బీజేపీకి అందిన విరాళాలు, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌కు వచ్చిన నిధుల (రూ. 522.13 కోట్లు)కంటే దాదాపు 12 రెట్లు ఎక్కువ. డజనుకు పైగా ప్రతిపక్ష పార్టీ లకు అందిన మొత్తం విరాళాలతో పోల్చినా, బీజేపీకి వచ్చిన నిధులు 4.5 రెట్లు అధికంగా ఉన్నాయి. బీజేపీకి అందిన మొత్తం విరాళాల్లో 61 శాతం, అంటే రూ. 3,744 కోట్లు ఈ ట్రస్టుల ద్వారానే వచ్చాయి. దేశంలోని అతిపెద్ద కార్పొరేట్ సంస్థలైన టాటా గ్రూప్, ఎల్ టీ, మేఘా ఇంజినీరింగ్, ఓపీ జిందాల్ గ్రూప్, మహీంద్రా వంటివి ఈ ట్రస్టులకు భారీగా విరాళాలు అందించాయి. అత్యధికంగా టాటా గ్రూప్ నిధులు సమకూర్చిన సంస్థగా నిలిచింది. సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, వేదాంత లిమిటెడ్ వంటి సంస్థలు కూడా బీజేపీకి భారీగా విరాళాలు ఇచ్చాయి.



సోమవారం మీడియాతో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్

## రేపు ‘బ్లూబర్డ్’ ఉపగ్రహ ప్రయోగం

### ఇస్రో చరిత్రలోనే భారీ ప్రాజెక్టు: ఛైర్మన్ నారాయణన్



**సూళ్లూరుపేట, డిసెంబరు 22 ప్రభాతవార్త:** ఇస్రో బాహుబలి రాకెట్ ఎల్‌విఎం3-ఎం6 ద్వారా అమెరికాకు చెందిన భారీ ఉపగ్రహం బ్లూబర్డ్‌ను ప్రయోగించేందుకు మంగళవారం ఉదయం 8 గంటల 54 నిమిషాలకు కౌంట్‌డౌన్ ప్రారంభం కానుంది. కౌంట్‌డౌన్ 24 గంటల పాటు కొనసాగి బుధవారం ఉదయం 8 గంటల 54 నిమిషాలకు రాకెట్ ప్రయోగం జరగనుంది. ఈ ప్రయోగం మూడు దశల్లో ఉంటుంది. నింగిలోకి ఎగిసిన అనంతరం 520 కిలోమీటర్లు ప్రయాణించి 15 నిమిషాల 7 సెకన్లలో బ్లూబర్డ్ బ్లాక్-2 ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెడుతుంది. ఇందుకు సంబంధించి శ్రీహరికోటలో శాస్త్రవేత్తలు రాకెట్ అనుసంధాన ప్రక్రియ, ఇంధనం నింపు ప్రక్రియను పూర్తి చేశారు. ఎంఆర్ఆర్ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. దీంతో రాకెట్ ప్రయోగానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లవుతుంది.

**ఇస్రో చరిత్రలో భారీ వాణిజ్య ఉపగ్రహ ప్రయోగం: ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ వెల్లడి**

భారత భూభాగం నుంచి ఇస్రో చరిత్రలో భారీ ఉపగ్రహ వాణిజ్య ప్రయోగాన్ని ఈ నెల 24న శ్రీహరికోట వేదికగా నిర్వహించనున్నట్లు ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ వెల్లడించారు. సోమవారం శ్రీచెంగాళమాత పరమేశ్వరిదేవిని దర్శించుకున్న అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడారు. మంగళవారం ఉదయం 8 గంటల 54 నిమిషాలకు కౌంట్‌డౌన్ ప్రారంభమై 24 గంటల పాటు కొనసాగి బుధవారం ఉదయం 8 గంటల 54 నిమిషాలకు శ్రీహరికోటలోని రెండవ ప్రయోగ వేదిక నుంచి ఎల్‌విఎం3-ఎం6 రాకెట్ ప్రయోగం జరుగుతుందన్నారు. ఈ రాకెట్ ద్వారా అమెరికాకు చెందిన 6,500 టన్నుల బరువు గల బ్లూబర్డ్ బ్లాక్2 ఉపగ్రహాన్ని రోదశిలోకి ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఈ ఉపగ్రహం టెలి కమ్యూనికేషన్ రంగాన్ని మరింత బలోపేతం చేస్తుందని, 4జి, 5జి సిగ్నల్స్‌ను నేరుగా నెట్‌వర్క్ లేని చోట కూడా మొబైల్‌కు అందజేసే సామర్థ్యం వస్తుందని అన్నారు.



సోమవారం న్యూఢిల్లీలో డిఆర్‌డిఒ మరియు ఆర్‌ఆర్‌యూ మధ్య రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమక్షంలో ఎంఒయు కుదిరిన దృశ్యం

## సాంస్కృతిక కేంద్రం

>> నిర్మాణం, హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు తుళ్లూరులో 6 ఎకరాలు కేటాయింపు. 8400క్యూసెక్కుల కెపాసిటీతో రూ.444కోట్లతో ఫ్లడ్ పంపింగ్ స్టేషన్ ఏర్పాటు. ఎల్పీఎస్ జోన్8లో లేఅవుట్ల అభివృద్ధికి రూ.1358 కోట్లు కేటాయింపు. 202 ఎకరాల భూమి జరీబు లేదా మెట్ట ప్రాంతమా అని నిర్ధారణకు రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటు. వ్యవసాయం, ఉద్యానవనం, భూగర్భ జలాలు, రెవెన్యూ, సర్వే విభాగాలకు చెందిన అధికారులతో కమిటీ ఏర్పాటు కీలకంగా ఉన్నాయి.

## రాష్ట్రంలో ఖాదీ క్లస్టర్లు

>> ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టడంలో నిరక్ష్యం చూపొద్దన్నారు. ఈ సమావేశంలో ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు చైర్మన్ కేకే చౌదరి, బోర్డు సభ్యులు తిరు పతి కుమార్, సాంబశివరావు, శ్రీనివాసరావు, శిరీష్ దేవి, ఏపీకేవీఐబీ అధికారులు పాల్గొన్నారు.

## దేశభద్రతలో యువత భాగస్వాములు కావాలి

>> సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సాంకేతిక నైపుణ్యంతో పాటు ప్రజల్లో అవగాహన కూడా చాలా ముఖ్యమని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం పౌరులకు కొన్ని బాధ్యతలను అప్పగించిందని, వాటిలో సామాజిక వ్యవస్థను పటిష్టంగా ఉంచడం ఒక అంశమన్నారు. నేరపూరిత సామాజిక శక్తులకు దూరంగా ఉండటం కనీసంశంగా యువత గుర్తించాలన్నారు. సోమవారం విజయవాడలోని సిద్ధార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో, కే.వి. రావు గారి సహ కారంతో నూతనంగా ఏర్పాటు చేసిన “కే.వి. రావు సెంటర్ ఫర్ సైబర్ సెక్యూరిటీ మరియు డిజిటల్ ఫోరెన్సిక్“ విభాగాన్ని స్పీకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ దేశం డిజిటల్ యుగంలోకి అడుగుపెడుతున్న తరుణంలో బ్యాంకింగ్, ఆరోగ్యం, పాలన వంటి ప్రతి రంగం టెక్నాలజీపై ఆధారపడి ఉందన్నారు. నేరం జరిగిన తర్వాత నిజాన్ని వెలికితీయడానికి డిజిటల్ ఫోరెన్సిక్, నేరం జరగకుండా అడ్డుకోవడానికి సైబర్ సెక్యూరిటీ కీలకమని తెలిపారు. విద్యార్థులు కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా, ప్రాక్టికల్ నాలెడ్జ్ సంపాదించి దేశ భద్రతలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పోలీస్, న్యాయ వ్యవస్థ, ఐటీ రంగాల్లో సైబర్ నిపుణులకు భారీ డిమాండ్ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు, సిద్ధార్థ అకాడమీ మేనేజ్మెంట్ సభ్యులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### వారం - వర్జ్యం

23-12-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం
హేమంత ఋతువు, శుక్లపక్షం
తదియ మ.12.11
శ్రవణ పూర్తి, మూల కార్తె
వర్జ్యం : ఉ.9.48-11.30
దు.ఉ.8.48-9.32, 2) రా.10.09-10.54
శుభసమయం : ఉ.6.30-7.15
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం:** వాహనాలు నడిపేటప్పుడుల అప్రమత్తత కలిగి ఉండండి. వృత్తిపరంగా అభివృద్ధి సాధిస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**వృషభం:** వీసా, పాస్‌పోర్ట్ అంశాలు ఒకింత పురోభివృద్ధి సాధిస్తారు. తనఖాలు విడిపిస్తారు. ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు తొలగుతాయి.

**మిథునం:** మీ వారెవరో మీకు అపకారం చేసే వారెవరో స్పష్టంగా తెలుస్తుంది. వాహన సౌఖ్యం. ముఖ్య వ్యవహారాలలో ఆచితూచి నిర్ణయాలు తీసుకొంటారు.

**కర్కాటకం:** ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టడంలో కాస్త జాప్యం జరుగుతుంది. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. వాహన సౌఖ్యం.

**సింహం:** మీ మేధస్సు నలుగురిలో ప్రశంసించబడుతుంది. బంధుత్వాలకు అతీతంగా వ్యవహరించండి. సభలలో పాల్గుంటారు.

**కన్య :** ఆర్థిక ఒడిదుడుకులు కొంత చికాకు గురిచేస్తాయి. పనులు నిదానంగా పూర్తి చేస్తారు. క్రయ విక్రయాలకు దూరంగా వుండండి.

**తుల :** ఇంటా బయటా సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఉద్యోగులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. నూతన విద్యావకాశాలు లాభిస్తాయి.

**వృశ్చికం:** దూరప్రాంత ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. వస్తులాభం.

**ధనుస్సు:** కోర్టు కేసులు ఓ కొలిక్కి వస్తాయి. బాధ్యతలు సమర్థవంతంగా పూర్తి చేస్తారు. వస్త్రాలు కొనుగోలు.

**మకరం:** సంతానం కోసం అధికంగా ఖర్చు చేస్తారు. నూతన ప్రయత్నాలు కలిసి వస్తాయి. బంధువుల కలయిక. ఇంటా బయటా ప్రోత్సాహం.

**కుంభం:** నూతన పెట్టుబడులకు అనుకూల కాలం. జీవిత భాగస్వామి ద్వారా ధనలాభం పొందుతారు. వాహనయోగం.

**మీనం:** కొత్త కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేయటానికి విఫలయత్నం చేస్తారు. చర్చాగోష్ఠులలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



బైకర్ జెన్‌వాగ్లర్ స్వాతి రోజాను అభినందించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

## బైకర్, ఆధ్యాత్మిక ప్రచారకర్త జెన్‌వాగ్లర్ స్వాతి రోజాను అభినందించిన డిసిఎం పవన్ కళ్యాణ్

**విజయవాడ,డిసెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్తంగా బైక్ పై ఒంటరిగా ప్రయాణిస్తూ ఆధ్యాత్మిక అంశాలను అందరికీ పంచుకుంటున్న జెన్‌వాగ్లర్ స్వాతి రోజాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందించారు. ఆమె చేస్తున్న సాహస యాత్ర గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్ యాత్రలు విజయవంతం కావాలని ఆకాంక్షి ంచారు. సోమవారం జనసేన క్యాంపు కార్యాలయంలో పవన్ కళ్యాణ్ యువ ట్రావెల్ వ్లాగర్ స్వాతి రోజా మర్యాదపూర్వకంగా కలిశారు. దేశవ్యాప్త పర్యటనలో భాగంగా కొద్ది వారాల క్రితం ఆమె శ్రీశైలంలో పర్యటించి నప్పుడు వసతి, భద్రతకు సంబంధించిన సమస్యలు తలెత్తాయి. విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ ఆమెకు శ్రీశైలంతోపాటు, తిరుమల, శ్రీకాళహస్తి, విజయవాడ కనకదుర్గ ఆలయాల్లో ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. దుర్గమ్మ దర్శనం అనంతరం శ్రీ పవన్ను కలిసి.. ఆయన చూపిన శ్రద్ధకు ధన్యవాదాలు తెలియజేశారు. శ్రీశైలంలో గతంలో ఎదురైన అనుభవాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బైక్ రైడింగ్, బైకులపై తనకున్న ఆసక్తిని పవన్ కళ్యాణ్ పంచుకున్నారు.

## ఐపిఎస్ అధికారి అమ్మిరెడ్డికి శాసనమండలి నోటీసులు

**విజయవాడ,డిసెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఐపీఎస్ ఆఫీసర్ అమ్మిరెడ్డికి రాష్ట్ర శాసన మండలి సోమవారం నోటిసులు పంపింది.. ఆయన.. గుంటూరు అర్బన్ ఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ను కించపరిచేలా ట్వీట్ చేశారనే కారణంతో ఈ నోటీసులు ఇస్తున్నట్టు స్పష్టం చేసింది.

శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ మంగళవారం మధ్యాహ్నం సమావేశం కానుంది. అదే సమావేశంలో మధ్యాహ్నం 2:30 గంటలకు ఐపీఎస్ అధికారి అమ్మిరెడ్డి హాజరు కావాలని నోటీసులో ప్రివిలేజెస్ కమిటీపేర్కొంది.

# వైకుంఠద్వార దర్శనాలకు ఏర్పాట్లు పూర్తి

- కేటాయించిన సమయానికే భక్తులు క్యూలైన్ల వద్దకు చేరుకోవాలి - సూచించిన మార్గాల్లోనే భక్తులు ప్రవేశించాలి - వైకుంఠద్వార దర్శనాలకు సకల ఏర్పాట్లు - మంత్రుల సబ్‌కమిటీ విజ్ఞప్తి

**తిరుమల,డిసెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వకస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి తొలిమూడురోజులు (డిసెంబర్ 30,31,జనవరి 1)ఆన్‌లైన్‌లో టోకెన్లు అందుకున్న భక్తులు కేటాయించిన సమయానికి తిరుమలకు చేరుకుని క్యూలైన్లలో రావాలని రాష్ట్రమంత్రులు విజ్ఞప్తి చేశారు. సామాన్య భక్తులకు దర్శనాలు చేయించేందుకు ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు సూచనలతోనే ఆన్‌లైన్‌లో టోకెన్లు జారీచేయడం జరిగిం దన్నారు. భక్తులు ప్రశాంతంగా ,సంయమనంతో కేటాయించిన సమయానికి ప్రవేశమార్గాల వద్దకు చేరుకుని భక్తితో వైకుంఠద్వార దర్శనాలు చేసుకోవాలని మంత్రులు సూచించారు.గత ఏడాది వైకుంఠద్వార దర్శనాల సందర్భంగా చోటుచేసుకున్న అపశృతిని దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది ప్రశాంతంగా భక్తులకు వైకుంఠ దర్శనాలు చేయించేందుకు ముఖ్యమంత్రి ఆదేశాలతో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, దేవాదాయశాఖ మంత్రి ఆనంరామ నారాయణరెడ్డి, తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జిమంత్రి, రాష్ట్రరెవెన్యూశాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ ముగ్గురు కలసి సోమవారం రాత్రి తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు , సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ టిటిడి విభాగాల ఉన్నతాధికారులు, పోలీసు అధికారులతో కలసి అన్ని కోణాల్లో సమీక్షించారు. ఈ ఏడాది పదిరోజుల వైకుఃఠద్వార దర్శనాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఎక్కడా చిన్నపాటి అసౌకర్యం, ఇబ్బందులు లేకుండా భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందన్నారు. భక్తులు కూడా టోకెన్లు ఉన్నవారే ఆలయంలోనికి చేరుకునేలా భద్రత సిబ్బంది చర్యలు తీసుకుంటారన్నారు. పూర్తిస్థాయిలో భద్రత ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. భక్తులను కూడా తిరుమలలో మూడుప్రాంతాల నుండి అనుమతించడం జరుగుతుందని, ఆయా రోజుల్లో సమయం ప్రకారం క్యూలైన్ల వద్దకు రావాల్సి ఉంటుందన్నారు. ఉదయం,మధ్యాహ్నం, సాయంత్రం టోకెన్లు ఉన్న భక్తులు ఎక్కడ నుండి క్యూలో ప్రవేశించాలని రూట్‌మ్యాప్ పోలీసుశాఖ సిద్దంచేసిందన్నారు. ఆ ప్రదేశాల్లోనే మొదటిమూడురోజులు స్లాట్ టోకెన్లు ఉన్న



భకుత్లను ఆలయంలోనికి అనుమతి ఉంటుందన్నారు. భక్తులకు వైకుంఠద్వార దర్శనాలు కల్పించేందుకు టిటిడి సర్వం సిద్దమైందన్నారు. 30,31,జనవరి 1మూడు రోజులు టోకెన్లు ఉన్నవారికి మాత్రమే దర్శనం ఉంటుందని స్పష్టం చేశారు. ఉదయం స్లాట్ టోకెన్లు భక్తులను తిరుమలలోని కృష్ణతేజ కూడలి నుండి, మధ్యాహ్నం స్లాట్ భక్తులను ఏటిజిహెచ్‌నుండి, సాయంత్రం స్లాట్ టోకెన్ భక్తులను శిలాతోరణం కూడలి నుండి దర్శనానికి అనుమతించనున్నట్లు తెలిపారు. ఎటువంటి టోకెన్ లేని భక్తులను జనవరి 1వరకుఅనుమతించడం జరగదన్నారు. భక్తులు కూడా టిటిడి కేటాయించిన స్లాట్ సమయానికి దర్శనానికి రావాలని కోరారు. పోలీస్,టిటిడి సిబ్బంది ఇచ్చే ఆదేశాలను భక్తులు పాటించాలని మంత్రులు తెలిపారు.

# యువత వాజ్‌పేయి గురించి తెలుసుకోవాలి

### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**భీమవరం, డిసెంబర్ 22 ప్రభాతవార్త** నేటి యువతరం వాజ్‌పేయి గురించి తెలుసుకోవలసిన అవసరం ఉందని కేంద్ర పౌర విమానయ శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు అన్నారు. సోమవారం అటల్ మోడీ సుపరిపాలన యాత్రలో భాగంగా ఉండి బైపాస్ రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ తన పూర్వజన్మ సుకృతమన్నారు. ఏ దేశానికి వెళ్ళినా తాము భారతదేశం నుంచి వచ్చామని అంటే సెల్యూట్ చేసే పరిస్థితి ఉందన్నారు. నేటి యువతరం వాజ్‌పేయి గురించి తెలుసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. ఒక్క ఓటుతో పదవి పోతుంటే ప్రజాస్వామ్యంగా బ్రతకాలని పార్లమెంటులో చెప్పిన వ్యక్తి వాజ్‌పేయి అని అన్నారు. మన హైవేలను నాలుగు లైన్ల స్వర్ణ చతుర్భుజిగా మార్చిన ప్రధాని వాజ్‌పేయి అని చెప్పుకొచ్చారు. వాజ్‌పేయి నార్త్ ఈస్ట్ అభివృద్ధి చెందాలని మొట్టమొదటగా మినిస్ట్రీ పెట్టారని గుర్తు చేశారు. 25న వాజ్‌పేయి 101 జయంతి సందర్భంగా విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విగ్రహావిష్కరణ చేస్తున్నారని తెలిపారు. ఎన్డీఏ ఎలైన్స్ అంటే పెద్ద పార్టీ అయినా చిన్న పార్టీ అయినా సముచిత స్థానం ఇచ్చిన వ్యక్తి వాజ్‌పేయి అని అన్నారు. గతంలో ఐదు సంవత్సరాలు పళ్ళు వచ్చే విధంగా చెట్టును పెంచితే, చెట్టును నరికేసే కసాయి వచ్చిన పరిస్థితి వచ్చిందని పరోక్షంగా జగన్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. భీమవరం అంటే పల్లెటూరి ఆప్యాయత ఉన్న పట్టణమని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస మాట్లాడుతూ అటల్ జీ రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గౌరవించే మహోన్నత వ్యక్తి అని నైతిక విలువల కోసం ఒక్క ఓటు తక్కువైనా ప్రధాని పదవిని త్యాగం చేసిన గొప్ప సంస్కృతి ఆయనది అన్నారు. 1996లో 13 రోజులు, 1998లో 13 నెలలు, ఆ తర్వాత పూర్తి కాలం ప్రధానిగా దేశానికి దిశానిర్దేశం చేశారు అన్నారు. పాకిస్థాన్‌తో శాంతి కోసం లాహోర్ బస్సు యాత్ర చేపట్టిన శాంతి కార్మికుడు అటల్ అన్నారు. అదే సమయంలో దేశ రక్షణ కోసం ప్రపంచ దేశాల హెచ్చరికలను లెక్కచేయకుండా పోఖ్రాన్ అణుపరీక్షలు నిర్వహించిన ధీశాలి వాజ్ పేయి అన్నారు. తన లాంటి సామాన్య కార్యకర్తకు సైతం కేంద్ర మంత్రిగా అవకాశం దక్కిందంటే అది బీజేపీ కల్పించిన స్ఫూర్తి అని. 25వ తేదీన అమరావతిలో సీఎం, డిప్యూటీ సీఎంల ఆధ్వర్యంలో అటల్ జీ విగ్రహ ఆవిష్కరణ అంగరంగ వైభవంగా జరగబోతోంది అని ఆయన పేర్కొన్నారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ మాట్లాడుతూ 70 ఏళ్ల రాజకీయ జీవితంలో ఒక్క అవినీతి మచ్చ కూడా లేని అజాతశత్రువు వాజ్ పేయి అని, పార్లమెంటులో ఆయన గర్జన చూసి నెహ్రూ సైతం భిభవిష్యత్తు ప్రధానిఖి అని కొనియాడారు అని చెప్పారు. చైనా దురాక్రమణను ఎదిరించడంలో ఆయన చూపిన ధైర్యం చిరస్మరణీయం అన్నారు. కూటమి ప్రభుత్వం నేడు ఆయన ఆశయాలకు అనుగుణం గానే సుపరిపాలన అందిస్తోంది అని పేర్కొ న్నారు. రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ వాజ్ పేయి కనెక్టివిటీ విప్లవాన్ని తెస్తే, నేడు మోడీ దానిని ఎక్స్‌ప్రెస్ హైవేలుగా మారుస్తున్నారు అని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసినా, కూటమి ప్రభుత్వం.

# మహాత్ముని పై విద్వేషం వెళ్లగక్కుతున్న బిజెపి : వామపక్షాలు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు కొనసాగించాలి : వామపక్షాలు

నూతన చట్టంతో గ్రామీణ పేదల ఉపాధి పై దెబ్బ, రాష్ట్రాల పై భారాలు..

**విజయవాడ,డిసెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ మోడీ సర్కార్ నూతనంగా తీసుకువచ్చిన జి రామ్ జి చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని వామపక్ష పార్టీల నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎం జి నరేగా) స్థానంలో మోడీ సర్కార్ కొత్తగా తీసుకొచ్చిన వి బి జి రాం జి 2025 (వికసిత్ భారత్‌గ్యారెంటీ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్ ( గ్రామీణ) బిల్లును వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సిపిఎం, సిపిఐ, వామపక్ష పార్టీల జాతీయ నాయకత్వం దేశవ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చిన క్రమంలో విజయవాడ వన్ టౌన్ లోని హెడ్ పోస్ట్ ఆఫీస్, గాంధీ విగ్రహం వద్ద ఆయా పార్టీల నగర శాఖలు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ దేశ స్వాతంత్రోద్యమ కాలపు జాతి నేతల పేర్లను నిస్సిగ్గుగా తొలగించేందుకు వెనకాడటం లేదంటూ మండిపడ్డారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టం వి బి జి రామ్ జి చట్టాన్ని తీసుకురావటం దుర్మార్గమన్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలంతో బిజెపి ప్రభుత్వం మహాత్ముని పై విద్వేషం వెళ్లగక్కుతుందన్నారు. మతోన్మాదం ప్రతిబింబించేలా కొత్త చట్టాలకు పేర్లు పెడుతుందన్నారు. ఇది భారత లౌకిక రాజ్యాంగానికి పూర్తి విరుద్ధమన్నారు. ఈ చర్యను బిజెపి అప్రజాస్వామిక పాలనకు పరాకాష్టగా పేర్కొనవచ్చన్నారు. వర్షాభావంతో కరువు కోరల్లో చిక్కుకున్న రైతు కూలీలకు ఉపాధి కల్పించేందుకు చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బిజెపి ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చిందన్నారు. నూతన చట్టం రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు భారం మోపనుందన్నారు. మన రెండు తెలుగు రాష్ట్రాలు సుమారు రూ.4 వేల కోట్ల భారాన్ని మోయాల్సి వస్తుందన్నారు. 60 రోజులపాటు ఉపాధి పనులపై నిషేధం రాష్ట్రాలపై భారం వేయడంతో ఉపాధి పని రోజులు తగ్గిపోతాయన్నారు. వ్యవసాయ సంక్షోభం పెరిగి మరిన్ని ఆత్మహత్యలకు దారితీస్తుంది అన్నారు. ఓవైపు మహాత్మా గాంధీ పేరు తొలగింపు, మరోవైపు రాష్ట్రంపై అదనపు భారం పడుతున్నా.. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి నోరు మెదపకపోవటం చూస్తుంటే కేంద్రం వద్ద చేతకాని పిరికిపందల్లా మారారా ? అన్నట్లు అనిపిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీల ఆగ్రహానికి గురికాకముందే నూతన చట్టాన్ని రద్దు చేయాలని వామపక్షాల తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. సిపిఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ ..ఆర్ఎస్ఎస్ తో అంటకాగుతున్న మోడీ ప్రభుత్వం మరోసారి మహాత్ముని హత్యగావించిందని ఆరోపించారు. ఓట్ల కోసం మతాల మధ్య విద్వేషం సృష్టించింది చాలదన్నట్లుగా మరోసారి మతాలను ప్రతిబింబించే విధంగా చట్టాలకు పేర్లు పెడుతూ బీజేపీ ప్రజల్లో మరోసారి మత వైషమ్యాలను సృష్టించాలని చూస్తుందన్నారు. మహాత్మున్ని అవమానిస్తున్న బిజెపిని నిలదీయడంలో కూటమి ప్రభుత్వంతో పాటు వైసిపి వైఫల్యం చెందిందన్నారు.




విజయవాడలో ఆందోళన చేస్తున్న వామపక్షాలు

## ఆ పదిరోజులు నిబంధనలు పాటించండి

### - తిరుమలలోట్యాక్సీలను పార్కింగ్ స్థలాల్లో ఉంచవద్దు

- రవాణా,పోలీసు అధికారులు ఆదేశం

**తిరుమల,డిసెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ ఏకాదశి,ద్వాదశిరోజులతోబాటు జనవరి 8వతేదీ వరకు పదిరోజులుపాటు తిరుమలలో ట్యాక్సీ డ్రైవర్లు, ప్రైవేట్ వాహనాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలని తిరుపతి జిల్లా రవాణాధికారి కొర్రపాటి మురళీమోహన్ తెలిపారు. ఆ పదిరోజులు తిరుమలలోని పార్కింగ్ స్థలాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు పార్కుచేయరాదని, ఔటర్‌రింగు రోడ్డులోనే వాహనాలను తిప్పుకోవాలని సూచించారు. తిరుపతినుండి తిరుమలకు వీలైనంతవరకు దర్శన టోకెన్లు, టిక్కెట్ ఉన్న భక్తులను మాత్రమే తిరుమలకు తీసుకు రావాలన్నారు.ఘాట్‌రోడ్లలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.ఈనెల 30, 31తేదీల్లో తిరుమలకు ప్రముఖులు వస్తున్నారని, ఈకారణంగా ట్యాక్సీడ్రైవర్లు, ప్రైవేట్‌వాహనాలను తిరుమలలోని పార్కింగ్ ప్రాంతాలనుండి తీసివేయాలని ఆదేశించారు. సామాన్యభక్తులకు, ప్రముఖులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వాహనాలను ఔటర్‌రింగురోడ్డులోనే నడపాలని స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

## నేడు చంద్రబాబు క్వాంటం టాక్

### - టెక్ విద్యార్థులతో సిఎం చారిత్రాత్మక లెక్చర్..



**విజయవాడ, డిసెంబర్ 22, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి క్వాంటం కంప్యూటర్ కేంద్రం ఏర్పాటుతో సాంకేతికంగా భారీ ముందడుగు వేస్తున్న ఏపీ ప్రభుత్వం ఆ రంగంలో నైపుణ్యాలు పెంచేందుకు కార్యక్రమాలను చేపట్టింది. క్వాంటం టాక్ పేరిట ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు టెక్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. క్వాంటం ఐటీ కంపెనీలు క్యూబిట్, వైసర్ సంస్థలతో సంయుక్తంగా ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న క్వాంటం ప్రోగ్రామ్‌లో భాగంగా సీఎం ముఖ్యమంత్రి విద్యార్థులతో మాట్లాడనున్నారు. ఈ క్వాంటం ప్రోగ్రామ్ కోసం 50 వేల మందికి పైగా టెక్ విద్యార్థులు రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. దేశంలోనే అతిపెద్ద క్వాంటం విద్యా సదస్సులో డిజిటల్ మాధ్యమం ద్వారా రేపు ఉదయం 9.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో క్వాంటం టెక్నాలజీ అభివృద్ధికి సంబంధించిన దీర్ఘకాలిక రోడ్ మ్యాప్‌ను సీఎం వివరించనున్నారు. భవిష్యత్తులో క్వాంటం టెక్నాలజీ ద్వారా సాధించనున్న లక్ష్యాల గురించి ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నారు. క్వాంటం ప్రోగ్రామ్ నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం క్యూబిట్ వైసర్ మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమ నిర్వహణకు సంబంధించి కేవలం 10 రోజుల వ్యవధిలోనే 50 వేలకు పైగా రిజిస్ట్రేషన్లు నమోదు అయ్యాయి. ప్రత్యేకించి ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నవారిలో 51 శాతం మంది మహిళలే ఉండటం విశేషం. అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్ గా తీర్చిదిద్దటంతో పాటు భవిష్యత్ అవసరాలకు

## పవన్ కల్యాణ్, ఎన్టీఆర్ పిటిషన్‌లపై ఢిల్లీ హైకోర్టు విచారణ

### - సోషల్ మీడియా సంస్థలు, ఇ కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లకు నోటీసులు జారీ

**విజయవాడ,డిసెంబరు 22,ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్.. తన వ్యక్తిగత హక్కులు, గౌరవానికి భంగం కలగకుండా చూడాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ మీద ఇవాళ విచారణ జరిగింది. తన అనుమతి లేకుండా తన పేరు, చిత్రం, గొంతు, ఇంకా వ్యక్తిత్వానికి సంబంధించిన అంశాలను వాణిజ్య ప్రయోజనాల కోసం వాడుకోకుండా నిరోధించాలని పవన్ ఈ పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ మన్మీత్ ప్రీతం సింగ్ అరోరా ధర్మాసనం నేడు విచారణ చేపట్టింది.దీంతో పాటు ఇదే అంశంపై హీరో నందమూరి తారక రామారావు పిటిషన్‌ను కోర్టు విచారించింది. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్,ఎన్టీఆర్‌ల తరఫున ప్రముఖ సీనియర్ న్యాయవాది జె. సాయి దీపక్ వాదనలు వినిపించారు.సోషల్ మీడియా వేదికలు, ఈ కామర్స్ సైట్లు, ఇతర ప్లాట్‌ఫారమ్‌లలో తన ప్రతిష్టను దిగజార్చేలా లేదా తన అనుమతి లేకుండా తన ఇమేజ్‌ను వాడుకుంటున్నారని పిటిషనర్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఒక కీలక రాజ్యాంగ పదవిలో ఉన్నందున, తన వ్యక్తిత్వానికి భంగం వాటిల్లడం వల్ల తన ప్రజా జీవితంపై ప్రభావం పడుతుందని పవన్ కళ్యాణ్ తన పిటిషన్ లో కోర్టుకు వివరించారు. 2021 ఐటీ నిబంధనల ప్రకారం, అభ్యంతరకర కంటెంట్‌పై చర్యలు తీసుకోవాలని కోర్టు సంబంధిత సంస్థలను ఆదేశించింది. పవన్ కళ్యాణ్ దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై కోర్టు స్పందిస్తూ, సంబంధిత సోషల్ మీడియా సంస్థలు, ఈకామర్స్ ప్లాట్‌ఫారమ్‌లకు నోటీసులు జారీ చేసింది. పవన్ కళ్యాణ్ ప్రమేయం లేకుండా ఆయన ఇమేజ్‌ను వాడుతున్న లింకులను తొలగించాలని కూడా కోర్టు సూచించినట్లు సమాచారం. ఒక ప్రముఖ వ్యక్తికి సంబంధించి వారి పేరు, గొంతు, సంతకం లేదా ముఖచిత్రాన్ని వారి అనుమతి లేకుండా ఇతరులు వాణిజ్యపరంగా వాడు కోకుండా ఉండే హక్కునే ఖిపర్సనాలిటీ రైట్స్‌ఖి అంటారు. గతంలో అమితాబ్ బచ్చన్, రజనీకాంత్ వంటి అగ్ర నటులు కూడా ఇటువంటి హక్కుల కోసం కోర్టులను ఆశ్రయించి సానుకూల ఉత్తర్వులు పొందారు.

# తిరుమల సమాచారం

## ధనుర్మాసానికి విశేష ప్రాధాన్యం

### - ఏకాంతంగా తోమాల, అర్చన ఆర్జితసేవలు



**తిరుమల,డిసెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి అత్యంత ముఖ్యమైన ధనుర్మాసానికి విశేష ప్రాధాన్యం ఉంది. ఈ మాసంలో శ్రీవారికి విశేష కైంకర్యాలు నిర్వహిస్తారు. బిల్వపత్రాలతో సహస్రనామార్చన చేస్తారు. విల్లిపుత్తూరు చిలుకలను ప్రతి రోజూ స్వామివారికి అలంకరిస్తారు. ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి విశేష ప్రసాదాలను నివేదిస్తారు.పురాణాల ప్రకారం ధనుర్మాసంలో దేవతలు సూర్యోదయానికి ఒకటిన్నరగంట ముందుగా నిద్రలేచి బ్రహ్మముహూర్తంలో శ్రీమహావిష్ణువును ప్రత్యేకంగా ప్రార్థిస్తారు. అందువల్ల ఈ మాసానికి సౌరమానంలో ప్రత్యేక ప్రాధాన్య ఉంది. డిసెంబర్ 17వతేదీ నుండి స్వామివారికి సుప్రభాతసేవ స్థానంలో తిరుప్పావై పాశుర పారాయణాన్ని నివేదిస్తున్నారు. 12మంది ఆళ్వారులలో ఆండాళ్ గోదాదేవి ఒకరు. ఈమెను నాచియార్ అని పిలుస్తారు. శ్రీవేంకటేశ్వరస్వామిని స్తుతిస్తూ ఆండాళ్ రచించిన 30 పాశురాలను కలిపి తిరుప్పావై అంటారు. ఈ మాసంలో ఆలయంలో సాధారణంగా భోగశ్రీనివాసమూర్తికి బదులుగా శ్రీకృష్ణస్వామికి ఏకాంతసేవ నిర్వహిస్తారు. తిరుప్పావై పఠనం పూర్తిగా ఏకాంతంగా జరుగుతుంది. ధనుర్మాసంలో ఆలయంలోపల స్వామివారికి నిర్వహించే తోమాల,అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తున్నారు. ఈ కారణంగా జనవరి 14వరకు ఆర్జితసేవలు కూడా రద్దుచేశారు. అదేగాక ఈనెల 29వతేదీ నుండి జనవరి 1వరకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను రద్దుచేయడం జరిగింది. అదేవిధంగా జనవరి 2వ తేదీ నుండి 8వరకు స్వామివారి కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు. భక్తులను అనుమతించరు.

## విద్యాదీశతీర్థశ్రీపాదరుస్వామికి చిన్నమర్యాద



**తిరుమల,డిసెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** ఉడిపి బండారుకేరిమఠం పీఠాధిపతి విద్యాదీశతీర్థశ్రీపాదరు స్వామికి టిటిడి చిన్నమర్యాద చేసింది. సోమవారం ఉదయం శిష్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ ,అర్చకులు ఇస్తికఫాలత్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోపల తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించిన స్వామి ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుచానూరు శ్రీనివాస ఆలయానికి వెండికాసులహారం



**తిరుమల,డిసెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి అనుబంధ ఆలయం తిరుచానూరు లోని శ్రీనివాస ఆలయానికి దాత వెండ ి కాసుల హారం విరాళంగా అందించారు. తిరుచానూరుకు చెందిన దాత డి.సాంబ శివరావు 600 గ్రాముల వెండి కాసుల హారాన్ని సోమవారం విరాళంగా అందించ ారు. ఈ వెండికాసుల హారాన్ని టిటిడి అర్చకుడు బాబుస్వామి,అధికారులు ముని చంగల్‌రాయలు, ప్రసాద్‌కు దాత అందించారు.

## ఎల్‌విఎం3-ఎం6 ప్రయోగం విజయవంతమవ్వాలి

### - శ్రీవారి సేవలో ఇస్రో ఛైర్మన్ నారాయణన్



**తిరుమల,డిసెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** భారత అంతరిక్షపరిశోధనాసంస్థ (ఇస్రో)భారీ ప్రయోగం ఎల్‌విఎం3-ఎం6 రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ కోరారు. శ్రీహరికోటలోని షార్ కేంద్రం నుండి రేపు (బుధవారం)ప్రయోగించనున్న బాహుబలి రాకెట్ ప్రయోగం ముందు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నారు. సోమవారం ఉదయం బాహుబలి రాకెట్ నమూనాకు శ్రీవారి పాదాలచెంత ఉంచి పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## టిటిడి ఎస్వీబిసిలో అన్యమతస్థుల సేవలకు స్వస్తి

### - మరింత నాణ్యతగా ప్రసారాలు - టిటిడి ఇఒ సింఘాల్



**తిరుమల,డిసెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని ఎస్వీబిసి ఛానల్‌లో పనిచేస్తున్న ఇద్దరు అన్యమతస్థుల ఉద్యోగులసేవలను ఈనెలాఖరుతో ముగుస్తున్నట్లు టిటిడి ఇఒఅనిల్‌కుమార్‌సింఘాల్ తెలిపారు. ఎస్వీబిసిలో టెక్నాషియన్‌గా పనిచేస్తున్న అవాద్‌బిన్‌మొహ్సిన్ సనాజీ, ఆఫీస్ సబార్డినేట్ ఎండి ఖైసర్‌పాషాలు రికార్డుల్లో ముస్లిం వర్గాలుగా నమోదైనందున వారి కాంట్రాక్టు గడువు ఈనెల 31వతేదీతో ముగుస్తుందని, వారిని కొనసాగించరాదని ఇఒ సూచించారు. టిటిడిలో అన్యమతస్థులపై చర్యలు తీసుకోవడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సోమవారం టిటిడి పరిపాలన భవనంలో ఎఫ్ఎసిఎఒ బాలాజీ, ఎస్వీబిసి ఇన్‌ఛార్జి సిఇఒ ఫణికుమార్‌నాయుడుతో కలసి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ కార్యక్రమాల నాణ్యతపై సమీక్షించారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులకు స్వామివారి వైభవాన్ని, కైంకర్యాలను హెచ్‌డి ఛానల్‌నాణ్యతతో ప్రసారాలను అందించాలని అధికారులను ఆదేశించారు. ఎస్వీబిసి కార్యక్రమాలు మరింత నాణ్యంగా అందించేందుకు ఎస్వీబిసి హెచ్‌డి ఛానల్ అప్‌లింకింగ్, డౌన్‌లింకింగ్ కోసం అదనపు ఉపగ్రహ బ్యాండ్‌విడ్జ్ కేటాయింపుకు సంబంధించి కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వశాఖలకు అవసరమైన దరఖాస్తులు చేయాలని సూచించారు. ఎస్వీబిసిలో ఉద్యోగులకు,వారి కుటుంబసభ్యులకు స్విమ్స్‌లో సాధారణ వైద్యచికిత్సలు,అరవింద్ కంటి ఆస్పత్రిలో కంటి వైద్యచికిత్సల కోసం మరోరెండేళ్ళు క్రెడిట్ వైద్యసౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎస్వీబిసి ఉద్యోగులకు వారి కుటుంబసభ్యులకు నిబంధనల ప్రకారం మరోరెండేళ్ళపాటు క్రెడిట్ వైద్యసౌకర్యాలు కల్పించేందుకు అవగాహన ఒప్పందాలు తీసుకోవాలని ఇఒ సింఘాల్ సూచించారు.

## జాతీయ స్థాయి పోలీస్ హాకీ పోటీల్లో తిరుపతి జిల్లా పోలీసుల ప్రతిభ

**తిరుపతి,డిసెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా పోలీస్ శాఖ జాతీయ స్థాయి పోలీస్ హాకీ పోటీల్లో ప్రతిభ చూపినట్లు తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. పోటీల్లో ప్రతిభ కనబరచిన పోలీస్ సిబ్బందికి ఎస్పీ అభినందనలు తెలిపారు. 74వ అఖిల భారత పోలీస్ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలు 2025-26, రాజ్‌కోట్ సిటీ గుజరాత్‌లో జరిగాయి. జాతీయ స్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ హాకీ జట్టుకు ప్రాతినిధ్యం వహించి తిరుపతి జిల్లా పోలీస్ సిబ్బంది టీఎస్ అమృత్ కుమార్ (పిసి-873), ఈస్ట్ పోలీస్ స్టేషన్ ,ఎం. వరముని (పిసి-1037), బిఎన్ కండ్రిగ పోలీస్ స్టేషన్ ప్రతిభ కనబరిచారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం వారిని అభినదించారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో రాష్ట్రానికి ,జిల్లా పోలీస్ శాఖకు గౌరవం తీసుకువచ్చినందుకు ఇరువురు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తూ, వారి క్రీడా ప్రతిభను ఎస్పీ సుబ్బరాయుడు ప్రశంసించారు.

వార్త

మానవజాతిని మార్చాలని ప్రతివాడూ చూస్తాడు. కాని తనను తాను మార్చుకోవాలని మాత్రం ఎవరూ చూడరు.

-లియో టాల్‌స్టాయ్

# 'అణు శాంతి' మంత్రం!

ఎదుటి వాడి వద్ద చేర్నకోల ఉండి మన వద్ద చిన్న చేతి కర్రయినా లేకుంటే అవతలి వానికి మన మీద స్వారీ చేయాలనిపిస్తున్నది నానుడి. అందుకే శత్రువు దగ్గర ఆయుధాలున్నప్పుడు మనకు ఎంతో కొంత బెరుకు తప్పదు. దాయాది దేశాల పోరు సల్పాల్సి వచ్చినప్పుడు అణుయుద్ధానికి వెనుకాడమంటూ పాక్ వంటి దేశాలు బడాయి హెచ్చరికలు చేస్తూంటే మనమూ జాగ్రత్త పడాలేమోననే భయం ఉండడం సహజం.అన్నింటా సమర్థులమై ఉంటే అవతలి వారి గర్జనలను లెక్కపెట్టబోము. ఆయుధాలు వాళ్ళ ఒక్కరి దగ్గరే ఉంటే మనకెప్పుడూ ప్రాణ భయమేనన్న విషయం గుర్తుంచుకోదగినదే! అగ్రదేశాలన్నీ అణుశక్తిని ఇప్పటికే కూడగట్టుకున్నాయి. భారతదేశం తన ఇంధన అవసరాల కోసం శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించి, స్వయం సమృద్ధి సాధించే దిశగా ఒక చారిత్రాత్మక అడుగు వేసింది. దేశ భవిష్యత్తును మార్చే ఉద్దేశంతో తీసుకువచ్చిన సస్టెయినబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్ఫర్మింగ్ ఇండియా (శాంతి) చట్టం, అణుశక్తిని కేవలం విద్యుత్ ఉత్పత్తికే కాకుండా దేశ సమగ్ర అభివృద్ధికి ఒక సాధనంగా మారుస్తుంది. పర్యావరణానికి హాని చేయని నిరంతరాయంగా లభించే ఈశక్తివనరు ద్వారా మనం ప్రపంచ వేదికపై ఒక శక్తివంతమైన దేశంగా ఎదగడానికి అవకాశం ఉంది. ఈచట్టం ముఖ్యంగా దేశంలోని పారిశ్రామిక రంగానికి పెద్ద పీటవేస్తుంది. ఇప్పటివరకు ప్రభుత్వ నియంత్రణలో ఉన్న అణుశక్తి రంగాన్ని ప్రైవేటు భాగస్వామ్యానికి తెరవడమే కాకుండా, విదేశీ సాంకేతికతను మన అవసరాలకు అనుగుణంగా మార్చుకునే వీలు కల్పిస్తుంది. దీని వల్ల రానున్న కాలంలో విద్యుత్ కొరత పూర్తిగా తొలగిపోతుందన్న అంచనాలున్నాయి. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలిని, సురక్షితమైన పర్యావరణాన్ని అందించే అవకాశాలు మెరుగ్గా ఉన్నాయి. అణు విజ్ఞానాన్ని శాంతియుత ప్రయోజనాల కోసం వాడుకుంటూనే, దేశ రక్షణ, ఇంధన భద్రతను పటిష్టం చేయడంలో ఈ చట్టం కీలక పాత్ర పోషిస్తుంది. కేవలం పట్టణాలకే కాకుండా మారుమూల గ్రామాలలోని చిన్నతరహా పరిశ్రమలకు కూడా చౌకగా విద్యుత్ అందించడం ఈ వ్యూహలక్ష్యం. గ్లోబల్ వార్మింగ్ వంటిసవాళ్లను ఎదుర్కోవడానికి కర్బన ఉద్గారాల నియంత్రణకు అణుశక్తిని మించిన ప్రత్యామ్నాయంగా మరొకటి కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో భారతదేశం తన అణుశక్తి సామర్థ్యాన్ని ప్రస్తుతమున్న స్థాయి నుండి రాబోయే రెండు దశాబ్దాలలో పది రెట్లు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. అణుఇంధన రంగంలో ప్రయివేట్ భాగస్వామ్యాన్ని ఆహ్వానించేందుకు నిర్దేశించిన 'శాంతి' బిల్లును పార్లమెంటు ఆమోదించింది. ఈ రంగంలో భారత్ స్వయం సమృద్ధి సాధించేందుకు ఇతర ఇంధన వనరులపై ఆధారపడటాన్ని తగ్గించాలనే ఉద్దేశ్యంతో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. అణు ఇంధన రంగంలోకి ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ఆహ్వానించే చర్యలను విపక్షాలు కూడా స్వాగతిస్తున్నాయి. కాగా భద్రతా ప్రమాణాల విషయంలో ఎలాంటి పరిస్థితుల్లోనూ రాజీపడకూడదని మాత్రమే గట్టిగా చెబుతున్నాయి. 'శాంతి' బిల్లు ప్రస్తుతం ఉభయ సభల్లోనూ చర్చనీయాంశంగా మారింది. ఈబిల్లు 2025పై చర్చనడుస్తోంది.పర్యావరణ పరిరక్షణవిషయమై స్పష్టత కావాలని పలువురు సభ్యులుకోరారు.అణువ్యర్థాల నిర్వహణ, పర్యావరణంపై ఎలాంటి ప్రభావం ఉంటుందో వాటిని ఏ విధంగా పరిష్కరిస్తామన్న విషయంలో స్పష్టత లేదన్నది వారివాదన. వాటికి ఎవరు ఏ స్థాయిలో బాధ్యత వహించడంలో ప్రత్యేకంగా ప్రస్తావనలేదనే అనుమానాలు లేకపోలేదు.నల్లమలలో తవ్వకాలు పరిశోధనల రీత్యా గిరిజన ప్రాంతాల్లో అణుపరీక్షల కారణంగా గిరిజనులు క్యాన్సర్ వంటి రోగాల భారిన పడుతున్నందున భద్రతా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాజ్యసభ్యులు వివిధ అంశాలపై స్పష్టత కావాలని కోరుకున్నారు. తగినభద్రత, రక్షణపర మైన అంశాలను చర్చించకుండా అణుఇంధన వ్యవస్థను ఏర్పాటు చేయడమంటే అంతర్గత భద్రతకు ప్రమాదం ఏర్పడే అంశంపై ఉదాసీన వైఖరి అవలంబించడమేనని విపక్షాలు వాదిస్తున్నాయి. తీవ్రమైన భద్రతా అంశాలపై బిల్లులో ప్రస్తావనలేదని అనుమానాలు లేవనెత్తారు. అణు ఇంధన పరికరాలను సరఫరాదారుని జవాబుదారీతనాన్ని ఈ బిల్లు ద్వారా బలహీనపరచడమేనని వాదిస్తున్నారు.వాతావరణ మార్పులను దృష్టిలోపెట్టుకుని అణు ఇంధన కేంద్రాలు సురక్షితంగా ఉంచే చర్యలు తీసుకోవాల్సి ఉంది. విదేశీ రెగ్యులేటరీ వ్యవస్థల ప్రమేయం నిమిత్తం లేకుండా విదేశీ ప్రైవేట్ అణుఇంధన నమూనాను నేరుగా దిగుమతి చేసుకుంటున్నారని 'ఆప్' ఎంపి ఒకరు వ్యాఖ్యానించడం లో వాస్తవాలు ఉన్నాయి. అదే జరిగితే దేశానికి మంచిది కాదనే వాదనలున్నాయి. దీని కారణంగా స్థానికులకుఉద్యోగ భరోసా ఆయా రాష్ట్రాలకు విద్యుత్ కేటాయింపులో స్పష్టత, ప్రాధాన్యత, సామాజిక అభివృద్ధి వంటి అంశాలకు బిల్లులో చోటులేదని కొన్ని విమర్శలు ప్రస్ఫుటంగానే కన పడుతున్నాయి.ఈ బిల్లుపై దేశవ్యాప్తంగా తీవ్రవ్యతిరేకత వ్యక్తమౌతోంది.ఈనెల 23న ఆలిండియా పవర్ ఇంజి నీర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలకు పిలుపునిచ్చారు. సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు, సంయుక్త కిసాన్ మోర్చాలు కూడా సంఘీభావం ప్రకటిస్తున్నాయి.బిల్లుఎలాగూ ఆమోదం పొందినందునే నిరసనలు మాత్రం కేంద్రానికి హెచ్చరికగా నమోదై ఉంటాయి. అణు విపత్తులు లేకున్నా మనకుంటూ అణ్వాయుధ కేంద్రాలను నిర్మించుకోవడం అవసరం.

సజ్జనులు ఏది న్యాయమో చూస్తారు, అల్పులు ఏది లాభమో అని ఆలోచిస్తారు.



సిసి కాలన్

వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.



వివేకానందుడు

# రైతు బతుకులు బాగు పడేదెప్పుడు?

**ఆహార ధాన్యాల ధరలకు తగిన ప్రోత్సాహాన్ని అందించడం ద్వారా వారు సహేతుకమైన ఆదాయాన్ని పొందేలాచూడాలి. పారదర్శక సరసమైన ధరల విధానాలను ఏర్పాటుచేయాలి. మెరుగైన ధరల ఆవిష్కరణ కోసం సమర్థవంతమైన మార్కెట్ మౌలికసదుపాయాలను అభివృద్ధి చేయాలి.ప్రతీ రాష్ట్రం లో రైతులు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నేరుగా విక్రయించే ఏర్పాట్లు చేయాలి. రైతులకు ఆర్థిక సహాయం మరింత చేయాలి. రైతులు అధునాతన వ్యవసాయ సాంకేతికతలు అందిపుచ్చుకోడానికి డిజిటల్ వ్యవసాయ పద్ధతులపై శిక్షణ అందించాలి. భారతీయ వ్యవసాయం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి, సుస్థిరతను ప్రోత్సహించడానికి, ఉత్పాదకతను పెంచడానికి, దేశవ్యాప్తంగా రైతుల జీవనో పాధిని మెరుగుపరచడానికి ప్రభుత్వాలు కృషి చేయాలి.**

డి జె మోహన రావు

వ్యవసాయ విధానాలను రూపొందించడంలో, రైతుల సాధికారతలో కీలక పాత్ర పోషించిన చౌదరి చరణ్ సింగ్ గౌరవార్థం భారత ప్రభుత్వం 2001లో తొలిసారిగా కిసాన్ దివస్‌ను నిర్వహించింది. గ్రామీణ భారతదేశం సవాళ్లపై అవగాహనకు ప్రసిద్ధి చెందిన సింగ్ రైతుల జీవితాలను మెరుగుపరచడానికి, సుస్థిర వ్యవసాయ అభివృద్ధిని నిర్ధారించడానికి అనేక విధానాలను ప్రవేశపెట్టారు. గ్రామీణ సమాజాల సాధికారత, స్వావలంబన వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను పెంపొందించాలని విశ్వసించారు. రైతుల జీవితాలను మెరుగుపరచడానికి అలుపెరగని కృషికి పేరుగాంచిన భారతదేశంలో భూసంస్కరణలు, గ్రామీణ రుణ ఉపశమనంలో కీలక పాత్ర పోషించారు. అందుకే ఆయనను 'ఛాంపియన్ ఆఫ్ ఇండియాస్ ఫార్మర్స్' అని పిలుస్తారు. రైతు శ్రేయస్సే జాతి శ్రేయస్సు. రైతులు జాతికి ఆత్మ. అందరి కడుపులు నింపేవాడు. వ్యవసాయం తప్ప ఇంకో పని తెలియనివాడు. తన కష్టాన్ని మాత్రమే నమ్ముకున్నోడు. నిత్య కృషీవలుడు. పండించడం మాత్రమే తెలిసినోడు. చలైనా, ఎండైనా, వర్షమైనా రైతుకు ఒక్కటే ! కాలంతో పనిలేకుండా తన పొలంలో విత్తడం, దున్నడం, కోయడం చేసుకుంటాడు. ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద వ్యవసాయయోగ్యమైన భూమిని కలిగి ఉన్న మన దేశ ఆర్థికవ్యవస్థలో ముఖ్యపాత్ర పోషిస్తూ ప్రజల ఆహారవసరాలు తీర్చే వ్యవసాయంగ్రామీణ ప్రజానీకానికి వెన్నెముక. దేశ మొత్తం భూభాగంలో వ్యవసాయ అవసరాల కోసం దాదాపు 60శాతం భూభాగం వినియోగించబడుతున్నది. ఉపాధి, ఉత్పత్తిపరంగా ఆర్థికవ్యవస్థకు ప్రధానమైనది. యాభై ఎనిమిది శాతానికి పైగా గ్రామీణ కుటుంబాలకు వ్యవసాయమే ఆధారం. గ్రామాలలో నివసిస్తున్న 72.8 మంది జనాభాలో ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ ఏభై శాతానికి పైగా ప్రజలకు జీవనోపాధిని అందిస్తుంది. మొత్తం శ్రామిక శక్తిలో యాభై ఎనిమిది శాతం ఈ రంగంలోనే ఉన్నారు. దేశ జిడిపిలో వ్యవసాయ వాటా సుమారు పద్దెనిమిది శాతం. వ్యవసాయం ఆహారపరిశ్రమల ముడిపదార్థాలకు మూలం. అధిక జనాభాతో అభివృద్ధి చెందుతున్న దేశంలో ప్రజల ఆహార భద్రతను నిర్ధారించడంలోను, పరిశ్రమలు సేవారంగాల వృద్ధికి వ్యవసాయం ఎంతగానో దోహదపడుతుంది.గ్రీన్హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడానికి, జీవవైవిధ్యాన్ని రక్షించడానికి వ్యవసాయంసహాయపడుతుంది. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన వ్యవసాయరంగానికి రైతన్నే కీలకం.వ్యవసాయం పర్యావరణ, ఆర్థిక, సంస్థాగత, సాంకేతికతపరంగా ఎన్నో ఆటుపోట్లకు గురవుతున్నది. రైతులు వ్యవసాయంలో ఉత్పాదకత, లాభదాయక జీవన నాణ్యతకు ఆటంకం కలిగించే అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. విత్తు నుండి కోత వరకూ రోజూ రైతుకు ఒత్తిడే. సాగుభూమి చిన్నాభిన్నంగా చిన్న కమతాలుగా మారడం, నాణ్యమైన విత్తనాల కొరత,నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందులు పంట ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపి దిగుబడి తగ్గి వ్యవసాయ ఉత్పాదకత తగ్గుతుంది. సరైన పంట ఉత్పత్తి కాక రైతులు ఉసూరుమంటున్నారు. ఎక్కువ శాతం వ్యవసాయం వర్షాధారమే! 14.1కోట్ల హెక్టార్ల స్థూల విత్తన విస్తీర్ణంలో 52 శాతం అంటే 7.3 కోట్ల హెక్టార్లు నీటిపారుదల సౌకర్యాన్ని కలిగి ఉందని నీతి ఆయోగ్ తెలిపింది. అరవై ఐదు శాతం వ్యవసాయం ఋతుపవన వర్షపాతమే ఆధారం. మొత్తం నీటిపారుదల ప్రాంతంలో 40 శాతం కాలువల మీద, మిగిలినది భూగర్భ జలాల మీద ఆధారపడి ఉంది. ఋతుపవనాలలో ఏమాత్రం తేడా వచ్చి సరైన సమయంలో వర్షంపడకపోతే కాలువల మీద ఆధారపడిన ప్రాంతంలో కూడా పంటలు పండవు. ఇకకాలువేతర ప్రాంతాలలో కేవలం భూగర్భజలాలే ఆధారం. అతివృష్టి, అనావృష్టి, పంట ఉత్పత్తిపై ప్రభావం చూపి ఫలితంగా



ఆహార ధాన్యాల ఉత్పత్తి ఏటా అస్థిరత్వానికి గురవుతోంది. భూ వనరులపై అధిక జనాభా ఒత్తిడి కారణంగా వర్షాధార ప్రాంతాలు, ముఖ్యంగా పొడి భూములు తక్కువ దిగుబడిని ఎదుర్కొంటున్నాయి. వరి, గోధుమలు, పత్తి, నూనె గింజలతో సహా భారతీయ పంటల దిగుబడులు అంతర్జాతీయ ప్రమాణాలతో పోలిస్తే తక్కువగా ఉన్నాయి. హరితవిప్లవం, అస్తవ్యస్త నీటిపారుదల వ్యవసాయ పద్ధతులు భూమి క్షీణతకు దారితీశాయి. మానవ కార్యకలాపాల వల్ల వర్షాధార ప్రాంతాలు కూడా నేల కోతను క్షీణతను ఎదుర్కొంటుంది. ఒకే పంటను పదేపదే సాగుచేయడం వల్ల నేల పోషకాలను కోల్పోయి నిస్సారంగా మారింది. ఎరువులు, పురుగుమందులు, విత్తనాల ధరతో పాటుగా లేబర్ ఛార్జీలు కూడా పెరుగుతున్నాయి. పంట పెట్టుబడికి రైతులు అధిక వడ్డీకి రుణాలు వాడుతున్నారు. పంట నష్టపోవడం, పంటలకు గిట్టుబాటుధర లేకపోవడం, అధిక ఖర్చులు వలన సగానికి పైగా వ్యవసాయ కుటుంబాలు అప్పుల పాలవుతున్నారు. చాలా మంది అనధికారిక వనరుల నుండి రుణాలు పొందుతున్నారు. వాణిజ్యపంటలు సాగుచేసే రైతులు ఎక్కువగా నష్టపోతున్నారు. కరవు, పంట నష్టాలు వలన అప్పుల ఊబిలో కూరుకుపోయి ఒక్కోసారి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.అసమర్థమైన వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థలు ధరల అస్థిరతకు దారితీస్తాయి. సరైన నిల్వ,రవాణా సౌకర్యాలు లేకపోవడం వలన రైతులు వెంటనే తక్కువ ధరకే ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. ఇది పంట అనంతర నష్టాలను మరింత పెంచుతుంది. వీరు పండించే పంటలను విక్రయించడానికి ఇప్పటికీ దళారులపైనే ఆధారపడుతున్నారు. దళారులు రైతులను మోసం చేస్తున్నారు.ఇంకా కొన్ని రాష్ట్రాలలో ఇప్పటికీ నేరుగా మార్కెటింగ్ విధానం లేకపోవడం వలన వచ్చేఆదాయంలో కొంత భాగం మధ్యవర్తుల పాలవుతున్నది. ప్రస్తుతం ఉన్న పంటల విధానం కొన్ని ప్రధాన పంటల వైపు మాత్రమే మొగ్గుచూపే విధంగా ఉన్నాయి. పంటలలో వైవిధ్యం లేకపోవడం వల్ల వ్యవసాయ రంగం తెగుళ్లు,వ్యాధులు,మార్కెట్ ఒడిదుడుకుల బారినపడుతుంది. సాగులో ఆధునిక సాంకేతికలు అమలు పరచడం లేదు. అందరూ స్వంతవ్యవసాయ కమతాలు కలిగిఉండరు.ఇంకొక పెద్ద రైతుదగ్గర వ్యవసాయ క్షేత్రాన్ని కౌలుకుతీసుకుంటారు. పంట సరిగా పండకపోతే వీరు మరింత పేదరికంలోనికి నెట్టబడుతున్నారు.సవాళ్లను పరిష్కరించడానికి బహుముఖ విధానం అవసరం. వ్యవసాయంలో సాంకేతికతను జోడించి ఖర్చులను కనిష్టం చేసే మార్గాలను ప్రవేశపెట్టాలి. వ్యవసాయ పనితీరును మెరుగుపరచడం, ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వం, గ్రామీణాభివృద్ధికి భరోసా ఇవ్వడానికి ఈసవాళ్లను పరిష్కరించడం అత్యవసరం. ఇటు రైతు అటు ప్రభుత్వాలు వ్యవసాయానికి రెండు చక్రాల్లాంటి వారు. రైతులు నేల క్షీణతను అరికట్టడానికి తగుచర్యలు తీసుకోవాలి.పర్యావరణ అనుకూల పద్ధతులు పాటించాలి. డ్రిప్, స్ప్రింక్లర్ సిస్టంలతో సహా,సమర్థవంతమైన నీటి నిర్వహణ పద్ధతులు అవలంబించాలి. విభిన్న పంటరకాలు, పద్ధతులను అనుసరించాలి. సేంద్రీయ ఎరువులు వాడాలి. ఇక ప్రభుత్వపరంగా సమర్థవంతమైన నీటిపారుదల పద్ధతులు, వర్షపునీటి సంరక్షణను అమలు చేయాలి. తీవ్రమైన వాతావరణ సంఘటనల కోసం ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను అందుబాటులోకి తేవాలి. ఆహారోత్పత్తిని పెంచేందుకు ఎప్పటికప్పుడు నిర్ణయించే ఆహార ధాన్యాల ధరలకు తగిన ప్రోత్సాహాన్ని అందించడం ద్వారా వారు సహేతుకమైన ఆదాయాన్ని పొందేలాచూడాలి. పారదర్శక సరసమైన ధరల విధానాలను ఏర్పాటుచేయాలి. మెరుగైన ధరల ఆవిష్కరణ కోసం సమర్థవంతమైన మార్కెట్ మౌలికసదుపాయాలను అభివృద్ధి చేయాలి.ప్రతీ రాష్ట్రంలో రైతులు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నేరుగా విక్రయించే ఏర్పాట్లుచేయాలి. రైతులకు ఆర్థికసహాయం మరింత చేయాలి. రైతులు అధునాతన వ్యవసాయ సాంకేతికతలు అందిపుచ్చుకోడానికి డిజిటల్ వ్యవసాయ పద్ధతులపై శిక్షణ అందించాలి. భారతీయ వ్యవసాయం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి, సుస్థిరతను ప్రోత్సహించడానికి, ఉత్పాదకతను పెంచడానికి, దేశవ్యాప్తంగా రైతుల జీవనోపాధిని మెరుగుపరచడానికి ప్రభుత్వాలు కృషి చేయాలి. ●

# మానవ హక్కులపై అవగాహన అవసరం

తరిగోపుల నారాయణస్వామి

ప్రతి మనిషి స్వేచ్ఛగా, గౌరవంగా, భయపెట్టబడకుండా, వివక్ష లేకుండా జీవించడానికి ఉన్న అధికారాన్నే మానవ హక్కులు అంటారు, ఈ హక్కులు మనిషి పుట్టుకతోనే వస్తాయి, ఎవరు ఇవ్వాల్సిన అవసరం లేదు, ఎవరు కాజేయకూడదు, మనిషి జీవితం సమానత్వం, న్యాయం, భద్రత, గౌరవం అనే నాలుగు మూలాలపై నిలబడాలి. ఈ నాలుగు విలువలు బలహీనపడితే నాగరికత వెనక్కి తగ్గుతుంది. ప్రపంచంలో ఎన్నో యుద్ధాలు, దోపిడీలు, అణచివేతలు, దాస్యాలు, కులవివక్షలు జరిగిన తర్వాతే మానవ హక్కుల అవసరం ప్రపంచానికి అర్థమైంది. ఒక వ్యక్తి హక్కులు ఉల్లంఘించబడితే అది ఒక్కరికి జీవననష్టం కాదు, అది సమాజానికి నైతిక నష్టం, దేశానికిప్రతిష్టనష్టం, మానవతకు గాయం, అందుకే మానవ హక్కులను రక్షించడం ప్రభుత్వాల పనికాదు, ప్రతి మనిషి బాధ్యత.మన దేశంలో రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ సమాన హక్కులను కల్పించింది, అదివ్యక్తి స్వేచ్ఛ, వ్యక్తిత్వ వికాసం, విద్య, ఉపాధి, ఆస్తి, సంచారం, మతబంధం, భద్రత, చట్టపరమైన రక్షణ ఇవన్నీ ప్రతి పౌరుడి హక్కులు, కానీ హక్కులు ఉన్నంత మాత్రమే సరిపోదు, అవగాహన కూడా ఉండాలి. ఎందుకంటే అవగాహన లేని హక్కులు చేతిలో ఉన్నాలేనట్లే. హక్కులను రక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు చేసింది. మానవ హక్కుల సంఘాలు ఏర్పాటు చేయబడ్డాయి, కానీ సమాజం మార్చుకోవాలనే నైతికత లేకపోతే హక్కులు కేవలం కాగితాలపై మాత్రమే మిగిలిపోతాయి. ప్రత్యేకించి చిన్నారులు, మహిళలు, వృద్ధులు, కార్మికులు, దళితులు, గిరిజనులు, నిరుపేదలు, అణగారిన వర్గాలు, అశక్తులు ఇలా ఎంతోమంది హక్కుల అణచివేతకు గురవుతుంటారు. వీరి హక్కులు రక్షించడంలో సమాజం స్పందించకపోతే అభివృద్ధి అసాధ్యం అవుతుంది. పిల్లలపై హింస, బాల్య వివాహాలు, బాలకార్మికులు, విద్య లేకపోవడం ఇవి మానవ హక్కుల ఉల్లంఘనలు, మహిళలపై వేధింపులు, అసమాన వేతనాలు,అవకాశాల లోపం హక్కుల ఉల్లంఘనలు,వృద్ధుల నిర్లక్ష్యం, కార్మికుల దోపిడీ, కులమత రాజకీయాలు, ఆలోచన స్వేచ్ఛ అణచివేత, ఇవన్నీ మానవ హక్కులకు ఎదురయ్యే ప్రమాదాలు. ఎవరిమీదైనా వివక్ష చేయకుండా జీవించడం మానవత, వారి స్వేచ్ఛ, భావాలు, గౌరవం, కలలు, భావోద్వేగాలు కూడా మనలాంటివేననే భావన పెరగాలి. హక్కులను కేవలం మనకోసమే వినియోగించడం కాదు, ఇతరుల హక్కులను గౌరవించడం నేర్చుకున్నప్పుడే నిజమైన మనిషితనం పుడుతుంది. నా హక్కులు ఎంత ముఖ్యమో, మీ హక్కులు కూడా అంతే ముఖ్యమని మనసులో నిలిపినప్పుడే సమానత్వం సాధ్యమవుతుంది. మానవ హక్కులు సాకారం అయ్యే సమాజంలో ద్వేషం ఉండదు, హింస ఉండదు, దోపిడీ ఉండదు, ఇతరుల బాధను చూసి నిర్లక్ష్యం ఉండదు. పేద, ధనిక మధ్య గోడలుండవు, విద్య, వైద్యం,ఉపాధి, భద్రత అందరికీ చేరుతాయి. మనిషి మనిషిని గౌరవించే సంస్కృతి బలపడుతుంది. దేశం అభివృద్ధి చెందుతుంది, శాంతి పెరుగుతుంది, మానవత్వం వెలుగుతుంది. హక్కులను అర్థం చేసుకోవడం ప్రతి ఒక్కరి అవగాహనగా మారాలి, హక్కులను రక్షించడం మన కర్తవ్యంగా మారాలి, ఇతరుల హక్కులను కాపాడడం మన మానవత్వపు పరీక్షగా మారాలి, మానవ హక్కుల గురించి ప్రతి మనసులో అవగాహన కలిగితేనే సమాజం దయతో, న్యాయంతో, ప్రేమతో, శాంతితో, సమానత్వంతో నిండిన ఆధ్యాత్మిక శక్తిగా నిలుస్తుంది. ●

# ప్రజావాక్కు



## దేశ భద్రతకు పెను సవాల్

**బంగ్లాదేశ్‌లో** ప్రస్తుత పరిస్థితులు భారతదేశ భద్రతకు పెను సవాలుగా మారుతున్నాయి. ముఖ్యంగా జులై ఐక్యమంచో అనే సంప్రదాయవాద తీవ్రవాద సమూహాల కూటమి ఢాకాలోని భారత హైకమిషన్‌ను ముట్టడించేందుకు ప్రయత్నించడం అత్యంత ఆందోళనకరమైన పరిణామం. ప్రస్తుతం భారతదేశంలో ఆశ్రయం పొందుతున్న మాజీ ప్రధాని షేక్ హసీనాను తిరిగి అప్పగించాలని డిమాండ్ చేస్తూ ఈ శక్తులు చెలరేగిపోతున్నాయి. ఈ క్రమంలో వారు భారతదేశాన్ని ఒక శత్రు దేశంగా అభివర్ణించడమే కాకుండా, భారత ఈశాన్య రాష్ట్రాలను ప్రధాన భూభాగం నుండి వేరు చేస్తామంటూ దేశ సార్వభౌమాధికారానికి భంగం కలిగించేలా హెచ్చరికలు జారీ చేశారు. నేషనల్ సిటిజన్ పార్టీ నాయకులు కూడా ఈ భారత వ్యతిరేక ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## హెల్మెట్ తప్పనిసరి

**ఇటీవల** సంభవిస్తున్న రోడ్ ప్రమాదాల్లో హెచ్చు శాతం మోటార్ వాహన చోదకులు సరైన హెల్మెట్ ధరించక,లేక ఉన్నప్పటికీ ఎదుటి వాహనాన్ని ఢీకొట్టడంవల్ల తలభాగం మరణానికి కారణంగా ఉన్నది. ఇది ఒక రక్షణకు ముఖ్య వస్తువు. దాన్ని ధరించడం తప్పనిసరిచేయాలి. అందరూ విధిగా చేస్తే ట్రాఫిక్ పోలీసులు లేనివారికి తనిఖీ అవసరమే లేదు. తిరుపతిలో దీన్నిప్రత్యేకంగా ప్రచారం భాగంలో ప్రత్యేకంగా తయారుచేసిన హెల్మెట్లు బంక్ ద్వారా అమ్మకం చేశారు.ఇది రెండులాభాలు ఇస్తుంది. ఇదే మిగిలిన జిల్లాల్లో కూడా చేస్తే దాన్నే కొని ధరిస్తారు.

- బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

## అప్రమత్తతే మన రక్షణ కవచం

ఔషధతయారీ, పంపిణీ వ్యవస్థల్లో పారదర్శకత లేకపోతే ప్రజారోగ్యంఎంత ప్రమాదంలో పడుతుందో కోల్డ్రిఫ్ దగ్గు సిరప్ ఈ ఘటనస్పష్టంగా చూపించింది.ప్రజలు అప్రమత్తంగా ఉండటం అత్యవసరం. ఇంట్లో లేదా ఫార్మసీలలో కోల్డ్రిఫ్ సిరప్ నిల్వఉంటే వెంటనే తొలగించాలి. పిల్లలకు వైద్యుల సూచన లేకుండా ఏ సిరప్ ఇవ్వకూడదు. ప్రతి మందువాడే ముందు దానిలేబుల్, తయారీసంస్థ, బ్యాచ్ నంబర్ వంటివివరాలు పరిశీలించడం అలవాటు కావాలి.

- వి. కృష్ణ కుమార్, హైదరాబాద్

## మగ్గం రంగంలో విప్లవాత్మక మార్పు

**నూలుబట్టలు** నెయ్యడం భారతదేశపు సంప్రదాయ వృత్తుల్లో ఒకటి. తరతరాలుగా లక్షలాది కుటుంబాలకు జీవనాధారంగా నిలిచిన ఈ రంగం, కాలానుగుణంగా మార్పులను స్వీకరిస్తూ నేటి ఆధునిక సాంకేతికత వైపు అడుగులు వేస్తోంది. నూలు నెయ్యడంలో తాజాగా ప్రవేశపెట్టిన ఎలక్ట్రానిక్ మగ్గాలు ఈ రంగ భవిష్యత్తుపై కొత్త ఆశలను రేకెత్తిస్తున్నాయి.సాంప్రదాయ జక్కట్ మగ్గాలను నడపాలంటే నేయువాడు రెండు కాళ్ళు, రెండు చేతులను ఒకేసారి ఉపయోగించాల్సి వచ్చేది.ఈ ప్రక్రియ శారీరకంగా ఎంతో కష్టసాధ్యమైనది.దీర్ఘకాలం ఇలా పని చేయడంవల్ల మోకాళ్ల నొప్పులు,వెన్నునొప్పులు, చేతి కీళ్ల సమస్యలు వంటి ఆరోగ్య సమస్యలు నేయువాళ్లను వేధించేవి. ఈ కారణాల వల్లకొందరు నేయువాళ్లు వృత్తినే వదిలేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈపరిస్థితులకు పరిష్కారంగా రూపొందించిన ఎలక్ట్రానిక్ జక్కట్‌మగ్గం నేయువాళ్లకు వరంగా మారుతోంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## ఉపాధి రోజులకు పెంచితే లాభం ఏమిటి?

**కొత్తగావచ్చిన** ఉపాధిహామీ బిల్ హక్కులకు శరాఘాతంలా కనిపిస్తుంది. ఒకటి కేంద్రం తమ బాధ్యతలు నుండి తప్పుకోవడం మాత్రమేకాదు ఎటువంటి ఆబ్లిగేషన్స్ లేకుండా కేంద్రం పక్కకు తప్పుకోవడం విచారకరం అయితే 2005లో బిల్ వచ్చినప్పుడు పార్టీలకు అతీతంగా కళ్యాణ్ సింగ్ నేతృత్వంలో వేసిన సలహా కమిటీ ఈ బిల్‌డ్రాఫ్ట్ తయారుచేసింది. ఈబిల్ చట్టంగా మారడానికి ముందు ఒకసంవత్సరంపాటు చర్చజరిగింది కానీ ఇప్పుడు అంత క్షణాల్లో అయిపోయింది.కేవలం లోక్‌సభలో అధికార పక్షానికి ఉన్న సంఖ్యా ఆధిపత్యం వల్లనే సుమా. తెలంగాణ ఎలా వెనుకబడిన ప్రాంతంగా మారిందో ఉపాధి హామీ చట్టం కూడా నిర్వీర్యం చేయబడిన చట్టంగా తయారు అయింది.

- భారత అవినాష్, జనగామ

## దర్శనానికి నిర్ణీత సమయం కేటాయించాలి

**ప్రముఖఆలయాలున్న** భద్రాచలం, కొండగట్టు, యాదగిరిగుట్ట, అన్నవరం, శ్రీశైలం ఆదిగాగల పుణ్యక్షేత్రాలలో పండుగలనాడే గాక మామూలు రోజుల్లో కూడా భక్తుల రద్దీ సాధారణం కంటే ఎప్పుడూ ఎక్కువగా ఉంటోంది. ఈ కారణంగా అరవైఏళ్ళు పైబడిన వృద్ధులు క్యూలలోగంటల తరబడి నిలబడి దైవ దర్శనం చేసుకోవడం కష్టతరంగా ఉంది. తిరుపతిలో మాదిరిగా వృద్ధులదర్శనానికి ప్రతీరోజూఒనిర్ణీత సమయాన్ని కేటాయించాలి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

# విశ్వసనీయత కల్పించే బాధ్యత ఎవరిది?

బైరబోయిన వెంకటేశ్వర్లు

ఏ తల్లి అయిన తన కడుపున పుట్టిన పిల్లలందరినీ సమానంగా చూస్తుంది. కానీ భారతదేశం కడుపున పుట్టిన బిడ్డలకు సమాననైపుణ్యమైన విద్య,మెరుగైన వైద్యం అందుతుందా అంటే అది లేదనే చెప్పాలి.ఎందుకంటే ఉన్న వాళ్ల కడుపున పుడితే కార్పొరేట్, ఇంటర్నేషనల్ స్థాయిలో మధ్యతరగతి, పేదల కడుపున పుడితే సాధారణ ప్రవేట్, ప్రభుత్వ బడులలో విద్య, ఆసుపత్రులలోవైద్యం అందుతున్నాయి. ఆర్థిక అంతరాలను బట్టి అందే విద్య,వైద్యం తీరు మారుతుంది.కానీ ఫిన్లాండ్, డెన్మార్క్,స్వీడన్, కెనడా,నార్వే వంటి అత్యుత్తమ విద్య విధానం కలిగిన దేశాలు అందరికీ సమాన నాణ్యమైన విద్యఅందిస్తున్నాయి.ఈదేశాలలో అందిస్తున్న విద్యలో 98 శాతం బడులు ప్రభుత్వ అధీనంలో నడుస్తే మిగిలిన రెండుశాతం ప్రైవేట్ బడులు ప్రభుత్వ నిధుల ద్వారానే నడుస్తున్నాయి. అక్కడ పిల్లలందరికీ పట్టణ, గ్రామీణ, పేద, ధనిక అనే తేడాలేకుండా ఒకే రకమైన పాఠ్యాంశాలు, మౌలిక వసతులు కల్పిస్తూ పిల్లలందరికీ సమాన నైపుణ్యమైన విద్యను అందిస్తూ సమాన అవకాశాలు కల్పిస్తున్నాయి. ప్రజలకు కావలసిన సంక్షేమంలో కనీస అవసరాలు విద్య, వైద్యం కానీ మన దేశంలో అందే విద్య అంతరాన్ని బట్టి, సామాజిక ఆర్థిక పరిస్థితులను బట్టి మారుతుంది. ఏది నిర్మించాలన్నా దానికి పునాది బలంగా ఉండాలి. వ్యక్తిగత వికాసానికి, మనిషి ఎదుగుదలకుపునాది ప్రాథమిక విద్య.మన దేశంలో కార్పొరేట్, ప్రైవేట్‌తో పోలిస్తే ప్రభుత్వ బడులలో ప్రాథమిక విద్య బలహీనమవుతుంది అనడంలో సందేహం లేదు. ప్రభుత్వం అంటేనే ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు పాలించే నాయకులు,ప్రభుత్వాలు పథకాలను ప్రవేశపడితే ప్రభుత్వ ఉద్యోగులు వాటిని సక్రమంగా ప్రజలకు అందేలా చూస్తారు.దేశంలో అధికారంలో ఉన్న నాలుగు వేలకుపైగా శాసన సభ్యులు, 750కి పైగా లోక్‌సభ రాజ్యసభ సభ్యులు, వేలకు పైగా నామినేటెడ్ పదవుల్లోని సభ్యులు, ఇలా పాలక పక్షం ప్రతి పక్షం కలుపుకొని గల్లీ నుండి ఢిల్లీ వరకు లక్షలకు పైగా రాజకీయ నాయకుల ఆకాంక్ష ప్రజాసేవ ప్రజా సంక్షేమం.అలాగే కేంద్ర ప్రభుత్వంలో 50 లక్షలకు పైగా, ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో పది లక్షలకు పైగా, ఇలా దేశ వ్యాప్తంగా కోటి మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు నిరంతరం ప్రజలకు సేవలు అందించడంలో విధులు నిర్వహిస్తుంటారు. వీరిలో ఎంతమంది తమ పిల్లలని ప్రభుత్వ బడులలో చదివిస్తున్నారు? ఎంతమంది ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలను ఉపయోగిస్తున్నారో ఆలోచిస్తే సమాధానాలు ఆశ్చర్యంకలిగిస్తాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్య బోధిస్తున్న చాలామంది ఉపాధ్యాయుల పిల్లలు కార్పొరేట్ స్కూల్లో చదువుతున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 21లక్షల విద్యార్థుల ఆర్థిక స్థితిగతులు పరిశీలిస్తే అర్థం అవుతుంది ఏ వర్గం వారికి ప్రభుత్వ పాఠశాలలు వేదికలవుతున్నాయో. ఏ రంగంలోనైన సాధించిన అంతిమ లక్ష్యలానే ప్రామాణికంగా తీసుకుంటారు. దేశంలో ఉన్నతస్థాయి ఉద్యోగాలైనఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ లాంటి ఉద్యోగాలకు ఎంపిక అవుతున్న



వారిలో అలాగే ఇటీవలే తెలంగాణలో ఎంపికైన గ్రూప్ 1,2,3,4 ఉద్యోగులలో, ప్రతి సంవత్సరం ప్రభుత్వరంగ సంస్థల్లో, క్యాంపస్ రిక్రూట్మెంట్లో ఎంపికవుతున్నఇంజినీర్లు, డాక్టర్ సీట్లు సాధిస్తున్న వారిలో ఎంత మంది ప్రాథమిక విద్య ప్రభుత్వ బడులలో చదివి ఎంపికయ్యారో తెలిస్తే విద్యపై ప్రభుత్వ లక్ష్యాలు ఎంతవరకు గమ్యం చేరుతున్నాయో తెలుస్తుంది. బడి చదువులు బ్రతుకుదెరువు నేర్పాలి. బ్రతుకు తెరువు నేర్పని చదువులపై ప్రజల్లో నమ్మకం ఉండదు అనేది నిజం. ఒక గ్రామంలో విద్య, విద్యుత్, పంచాయతీరాజ్, వ్యవసాయ, ఉద్యాన, రెవెన్యూ, ఆరోగ్య, ఇలా ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు విధులు నిర్వహిస్తుంటారు. ప్రజలకు అందేసేవలలో ఎవరి విధులు వారివే.ఇలా గ్రామంలో చిన్నపాటి మండల స్థాయిలో గ్రూప్ 1 2 3, జిల్లా స్థాయిలో ఐఎస్ ఐపీఎస్ వంటి అత్యున్నత స్థాయి ఉద్యోగులుంటారు. సమజంలో గౌరవ ప్రదమైన హోదాలో ఉన్న వీరు ప్రభుత్వ విద్య వైద్యాన్ని ప్రోత్సహిస్తే ప్రజల్లో బలమైన నమ్మకం కలుగుతుంది. రాష్ట్ర ఆదాయంలో మూడోవంతు ఆదాయాన్ని జీతాల రూపంలోతీసుకుంటున్న ఉద్యోగులు ప్రభుత్వ విద్య వైద్యంపై ప్రజల్లో విశ్వసనీయత కల్పించే బాధ్యత ఉందన్నది ఆలోచించాలి. ప్రజల్లో విశ్వసనీయత పెంచకుండా ప్రభుత్వాలు విద్య వైద్యంపై ఎన్ని నిధులు ఖర్చుపెట్టినా ప్రయోజనం లేదన్నదినిజం. 2025-26 సంవత్సరానికి గాను మన దేశం ప్రాథమిక విద్యకు 78,572 కోట్లు, ఉన్నత విద్యకు 50,078 కోట్లు బడ్జెట్లో కేటాయించింది. అలాగే తెలంగాణ ప్రభుత్వం 24 వేల కోట్లు (రాష్ట్ర బడ్జెట్లో 8 శాతం) విద్యకు కేటాయించింది. మౌలిక వసతుల కల్పన, మధ్యాహ్న భోజనానికి,పుస్తకాలు, యూని ఫార్మ్కు నిధులను ఖర్చు చేస్తున్నాయి. మనం విద్యపై ఎన్ని నిధులు ఖర్చు పెట్టారన్నది ముఖ్యం కాదు నిధులతో పాటు మనం ప్రభుత్వ విద్యపై ప్రజల్లో ఎంత విశ్వాసం కల్పిస్తున్నామన్నది కూడా ముఖ్యం. ఈ విశ్వసనీయత కల్పించే బాధ్యత మొదటగా రాజకీయ నాయకుల, ప్రభుత్వం ఉద్యోగుల అందరి మీద ఉన్నదని గమనించాలి. ఒక జిల్లా కలెక్టర్ జిల్లాలోని అన్ని విభాగాలకు అధికార అధిపతి. ఇలాంటి స్థాయి అధికారి తమ పిల్లలను ప్రభుత్వ స్కూల్లో చదివిస్తే తమ దిగువ స్థాయి ఉద్యోగులకు,ప్రజలకు ప్రభుత్వ విద్యపై నమ్మకం కలిగించిన అలాగే సామాజిక ఆర్థిక అంతరాలను తొలగిస్తూ సమానత్వ భావాన్ని కల్పిస్తూ ప్రభుత్వ బడులను ప్రోత్సహించిన వారవుతారు. వైద్యం పరంగా నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులుప్రభుత్వ సేవలు సౌకర్యాలు వాడుకున్నప్పుడే ప్రజలకు వాటిపై నమ్మకం కలుగుతుంది. ఉన్నతస్థాయి ఉద్యోగులు ప్రభుత్వ సౌకర్యాలను వాడుకోవడంవల్ల ప్రజల్లో అసమానతలు తొలగిపోయి ప్రభుత్వఆసుపత్రులపై విశ్వసనీయత పెరుగుతుంది. ఏ పాలకులు ప్రజా సంక్షేమం కోసం సొంత ధనాన్ని ఖర్చుపెట్టారు. ఆదాయం మొత్తం ప్రజలపన్నుల ద్వారా వచ్చేవే. ప్రజాధనంపై అజమాయిషీ వహించిపాలన నిర్వహించే రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను నడిపేనాయకులు, ప్రజలు పన్నుల రూపంలో చెల్లించే ధనాన్ని జీతంగా తీసుకునే ప్రభుత్వఉద్యోగులు ప్రభుత్వం సంక్షేమ రూపంలో అందిస్తున్న పథకాలు విద్య,వైద్యంపై ప్రజల్లో విశ్వవసనీయతపెంచడంలో ముందువరసలో ఉండాలని ఆలోచించాలి. అప్పుడే ప్రభుత్వం ఖర్చుపెట్టే నిధులకి సార్థకత దక్కుతుంది. ●

**మన వి** ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# గుంటూరు వార్త

## జిల్లా వ్యాప్తంగా నాకాభంది

**గుంటూరు క్రైమ్,డిసెంబర్22,ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు నాకాబంది నిర్వహించారు. గంజాయి,మత్తు పదార్థాల రవాణా, ఇతర నేరాల అరికట్టడమే లక్ష్యంగా గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు తమ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం విస్తృతంగా "నాకాబందీ" ఏర్పాటు వివరాలను తెలుసుకొని, అవసరమైన చోట్ల హెచ్చరికలు జారీ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధం కోసం ఈ నాకాబందీ కార్యక్రమం చేపట్టామని, రాబోయే రోజుల్లో కూడా ఈ తరహా తనిఖీలను మరింత కఠినంగా కొనసాగిస్తామని గుంటూరు జిల్లా



చేశారు. ఈ తనిఖీలలో మొత్తం 603 కేసులు నమోదు చేసి, రూ.4,27,832/ జరిమానా విధించారు. అదేవిధంగా 31 అనుమానిత వాహనాలను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గంజాయి,ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లు, అక్రమ ఆయుధాల తరలింపు వంటి నేరాలను పోలీసులు తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణం, వాహన ధ్రువపత్రాలు లేని వారిపై పోలీసులు చర్యలు తీసుకుని 603 కేసులు నమోదు చేసి



అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అనుమానిత వ్యక్తులు, వాహనాలను ఆపి సమగ్రంగా తనిఖీ చేశారు. వాహనాల రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పొల్యూషన్ సర్టిఫికేట్ వంటి పత్రాలను పరిశీలించారు. వాహనదారుల ప్రయాణ మార్గం, గమ్యస్థానం, ప్రయాణ ఉద్దేశ్యం వంటి రూ.4,27,832/ జరిమానా విధించారు. అదేవిధంగా 31 అనుమానిత వాహనాలను సీజ్ చేశారు. పెదనందిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 131క్వార్టర్ మద్యం సీసాలను సీజ్ చేసి, వాటిని తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని, పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## వాహనాలు తనిఖీల్లో పట్టుబడిన అక్రమ మద్యం సీసాలు

**పెదనందిపాడు డిసెంబర్ 22(ప్రభాతవార్త)** గుంటూరు పర్చూరు రహదారిలో పెదనందిపాడు ఎస్ఐ సత్యనారాయణ తన సిబ్బందితో జిల్లా పోలీసు ఉన్నతాధికారి ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా పెదనందిపాడు నుండి పాలపర్రుకు ఎలాంటి రసీదులు లేకుండా అక్రమంగా కారులో 131 క్వార్టర్ బాటిల్స్ తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. కారు డ్రైవర్‌ను అదుపులో తీసుకొని విచారిస్తున్నారు. సందర్భంగా ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ వాహనాల్లో మారణాయుధాలు మాదకద్రవ్యాలు వంటివి రవాణా చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## రాజధాని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం : మంత్రి నారాయణ

**తుళ్ళూరు డిసెంబరు 22,ప్రభాతవార్త :** జనవరి నుంచి రాజధాని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు ప్రారంభమవుతాయని రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ చెప్పారు. తుళ్ళూరు మండలంలోని వడ్డమానులో రూ.98.7లక్షల వ్యయంతో నిర్మించిన బిటి రోడ్డును స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ తో కలసి మంత్రి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..రాజధాని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం రూ.906కోట్లతో డిపిఆర్ రూపకల్పన



జరుగుతుందని,జనవరి నుంచి పనులు మొదలుపెట్టి జూన్ నాటికిపూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు.అన్ని గ్రామాల్లో రోడ్లు,వీధి దీపాలు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,వరద నీటి కాల్వల పనులు పూర్తి చేసేలా ముందుకెళ్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. ల్యాండ్ పూలింగ్‌కు రైతులు స్వచ్ఛందంగా ముందుకొస్తు న్నారని అన్నారు. ఇన్నర్ రింగురోడ్డు,ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ,రైల్వే ట్రాక్,రైల్వే లైన్ నిర్మాణం కోసం మలి విడత భూసమీకరణ చేస్తున్నా మన్నారు. భూములిచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు.

## ఉత్సాహంగా మంగళగిరి ప్రీమియర్ లీగ్4 క్రికెట్ పోటీలు

**మంగళగిరి, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి, మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నారా లోకేష్ క్రీడా



ప్రాంగణంలో జరుగుతున్న ప్రీమియర్ లీగ్4 పోటీలు రెండో రోజు ఉత్సా హంగా జరిగాయి. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం వరకు ఎనిమిది జట్ల మధ్య నాలుగు మ్యాచ్‌లు జరిగాయి. అంబేద్కర్ లెవెన్స్ ఈమని వర్సెస్ పీసీ లయన్స్ కాజ మధ్య జరిగిన మ్యాచ్‌లో పీసీ లయన్స్ కాజ జట్టు గెలుపొందింది. లెవెన్ తండర్స్ వర్సెస్ సాయి సీసీ లెవెన్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో లెవెన్ తండర్స్, కొత్తపేట సూపర్ కింగ్స్ జట్ల గల్లీ వారియర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో కొత్తపేట సూపర్ కింగ్స్, పవన్ సీసీ వర్సెస్ హనుమాన్ యూత్ మధ్య జరిగిన మ్యాచ్‌లో పవన్ సీసీ జట్టు విజయం సాధించాయి. అన్ని మ్యాచ్‌లకు సామాజిక మాధ్యమాల ద్వారా స్కోర్ వివరాలను ఎప్పటికప్పుడు లైవ్‌లో అందిస్తున్నారు. ప్రతీ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారుడికి మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో రూ.మూడు వేల నగదు బహుమతి, ట్రోఫీ అందజేశారు. రెండవ రోజు జరిగిన ఈ టోర్నమెంట్ లో మైనారిటీ సెల్ నాయకులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు,టీడీపీ నాయకులు,తెలుగు యువత నాయకులు క్రికెట్ పోటీలను పర్యవేక్షించారు. ప్రతి మ్యాచ్‌కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రూ.3 వేలు జవ్వాది కిరణ్ చందు అందించనున్నారు.

## జైన్ హైస్కూల్‌లో ఘనంగా మ్యాథ్స్ మార్వెల్ ఎక్స్‌పో - 2025

**గుంటూరు విద్య డిసెంబర్ 22 ప్రభాతవార్త:** జైన్ హై స్కూల్‌లో "మ్యాథ్స్ మార్వెల్ ఎక్స్‌పో - 2025"ను నేషనల్ మ్యాథమెటిక్స్ డే సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జైన్ హై స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మహమ్మద్ మున్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని స్మరించుకుంటూ, ఆయన పేరుతో విద్యార్థులు రూపొందించిన గణిత ప్రాజెక్టులు, నమూనాలు, ఆలోచనా ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అంకెల అద్భుత లోకం" పేరుతో ఏర్పాటు చేసిన ప్రదర్శనలను డాక్టర్



మొహమ్మద్ మున్ను పరిశీలించి, విద్యార్థుల సృజనాత్మకతను, తార్కిక ఆలోచనా శక్తిని ప్రశంసించారు. గణితాన్ని కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, జీవితంలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కార మార్గంగా మలచడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ తరహా ప్రాజెక్టుల ద్వారా విద్యార్థుల్లో ఆవిష్కరణ శక్తి, విశ్లేషణాత్మక దృష్టి, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ విద్యార్థులు శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, గణిత నిపుణులు, పరిశోధకులుగా ఎదిగి సమాజానికి సేవ చేసే స్థాయికి చేరుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. జైన్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభకు ఈ మ్యాథ్స్ ఎక్స్‌పో ఒక నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందించడమే కాకుండా, వారి ప్రతిభను వెలికి తీసే వేదికగా నిలిచిందని డాక్టర్ మున్ను పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జైన్ హై స్కూల్ ప్రిన్సిపల్ పి కనకదుర్గ తదితరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు విద్యార్థులు రూపొందించిన పలు ప్రాజెక్టులను తల్లిదండ్రులు మరియు స్థానికులు సందర్శించి విద్యార్థులను అభినందించారు.

## ఇంటింటి సర్వేలో పాల్గొన్న పెదనందిపాడు పీ హెచ్ సి అధికారులు

**పెదనందిపాడు డిసెంబర్ 22 (ప్రభాతవార్త)** పెదనందిపాడు మండల ఆరోగ్య కేంద్రం పరిధిలో రెండవ రోజు పల్స్ పోలియో లో భాగంగా అన్ని గ్రామాలలో పనిచేయుచున్న ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు అంగన్వాడీ కార్యకర్తలు బృందాలుగా విడిపోయి,నిన్న పోలియో బూత్ లలో పోలియో చుక్కలు వేయుంచుకోని పిల్లలను గుర్తించడం మరియు వారి ఇంటి వద్దే నేడు పోలియో చుక్కలు వేయుట కొరకు, ఇంటింటికి వెళ్లి గృహ లో ఉన్న 05 సంవత్సరాల లోపు ఉన్న పిల్లల వివరాలు తెలుసుకొని, వారికి పోలియో చుక్కలు



వేశారా లేదా? తదితర విషయాలు తెలుసుకొంటూ, పోలియో చుక్కలు వేయుంచుకోని పిల్లలకు, నేడు పోలియో చుక్కలు ఆరోగ్య సిబ్బంది చే వేయుట జరిగింది. మరియు ప్రతి ఇంటి పై మార్కింగ్ పెట్టుట కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం, క్షేత్ర స్థాయిలో ఆరోగ్య సిబ్బంది చే జరుగుచున్న ఇంటింటి సర్వే పనితీరు ను. సి హెచ్ ఓ ఎస్ ఆర్. ప్రసాద స్వామి, హెచ్ ఈ షేక్ సుజ . ఎం పి హెచ్ ఎస్. ఈ. చెన్నయ్య తదితరులు పర్యవేక్షించారు.

## తెదేపా గుంటూరు జిల్లా అధ్యక్షులు పిల్లి మాణిక్యరావుకు ఘన సన్మానం

**గుంటూరు కార్పొరేషన్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా గుంటూరు జిల్లాకు



టిడిపి పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన పిల్లి మాణిక్యరావు పనితీరు గర్వించేలా ఉండాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. గుంటూరు జిల్లా అధ్యక్షునిగా నూతనంగా నియమితులైన పిల్లి మాణిక్యరావు సోమవారం కార్పొరేషన్ లోని నగర మేయర్ కోవెలమూడి రవీంద్రను ఆయన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేయర్, పలువురు పార్టీ నాయకులు కలిసి మాణిక్యరావును శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. లిడ్ క్యాప్ చైర్మన్ గా ఉన్న పిల్లి మాణిక్యరావుకు గుంటూరు జిల్లా టిడిపి అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవకాశం కల్పించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. జిల్లాలోని అందరి నాయకులను కలుపుకొని, సమన్వయంతో సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్, టిడిపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పాత చట్టాన్ని కొనసాగించాలి సిపిఎం డిమాండ్

**పెదనందిపాడు డిసెంబరు 22 (ప్రభాతవార్త):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పాత చట్టాన్ని కొనసాగించాలని కోరుతూ, సి.పి.ఎం. పార్టీ పెదనందిపాడు మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . సోమవారం వామపక్ష పార్టీల పిలుపుమేరకు ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని కోరుతూ పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్లో



సి.పి.ఎం. పార్టీ ఆధ్వర్యంలోనిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రలకు తెరతీసిన కేంద్ర ప్రభుత్వం ,మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని, ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు .ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం 90 శాతం ,రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం నిధులు కేటాయించి ఉపాధి హామీ పథకాన్ని కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు .ప్రస్తుతం మారిన చట్టం ప్రకారం 60 శాతం మాత్రమే కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని ,40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని నిబంధన విధించారని అన్నారు .2005 వ సంవత్సరంలో యూ.పీ.ఏ. ప్రభుత్వ హయాంలో వామపక్ష ఎం.పీ.ల ఒత్తిడితోనే గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చిందని, గ్రామీణ పేదలకు పని దినాలు గ్యారెంటీ కల్పించబడ్డాయని తెలియజేశారు .18 ఏళ్లుగా ఈ చట్టం అమలులో ఉన్నప్పటికీ ,కేంద్రంలోని బి.జె.పి ప్రభుత్వం వచ్చిన తర్వాత, ఉపాధి హామీ కి నిధులు కేటాయింపు తగ్గించడంతోపాటు, పని దినాలకు గ్యారెంటీ లేకుండా చేసిందని అన్నారు .పేరు మార్చి 125 రోజుల పరిధికి పెంచుతున్నామని ,ఇది గొప్ప పథకం అని బి.జె.పి అబద్దాలు చెబుతుందని అన్నారు. గ్రామీణ పేదలకు 200 రోజులు పనిదినాలు కల్పించాలని ,చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, రోజుకు 600 రూపాయల వేతనం ఇవ్వాలని ,దీనికి కేంద్రమే నిధులు కేటాయించి ,అమలు జరపాలని కోరారు .ఒక పూట పరిధినాన్ని రెండు రెండు పూట్లకు మార్చి కొత్త కొత్త నిబంధనలతో ,ఈ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. ఏ నెలకి ఆ నెల బిల్లులు చెల్లించకుండా, ఐదు, ఆరు నెలలకి ఒకసారి చెల్లిస్తున్నారని, ఆ విధానాన్ని మానుకొని, ప్రతి నెల వేతనాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం. నాయకులు జంపని రామారావు ,ముద్దన వెంకటేశ్వర్లు ,షేక్ షమీ , అన్నలదాసు ఆశీర్వాదం,నల్లమోతు రాజేంద్ర, సలోమాన్ .గోపి నాయక్. బుజ్జి బాయ్. అంకమ్మ .రత్నం తదితర కార్మికులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన ఐ.పి.ఎస్.జి.ఎం 2025 క్రీడా పోటీలు


**గుంటూరు విద్య డిసెంబర్ 22 ప్రభాతవార్త:** ఎం బి టి ఎస్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం ఐ పి ఎస్ జి ఎ 20 25



క్రీడా పోటీలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే విశ్రాంత ఐఏఎస్ అధికారి బూర్ల రామాంజనేయులు విచ్చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్రీడల ద్వారా మీలో ఆత్మ విశ్వాసం పెరగాలి. జీవితం లో పైకి ఎదగాలి అంటే క్రీడలు ఒక గొప్ప వేదికగా ఉంటాయని సూచించారు.. ఆటలు ఆడే టప్పుడు కేవలం ప్రతిభ కాదు గెలవాలన్నా కసి కూడా ముఖ్యం అని చెప్పారు. ఈ ఐ.పి.ఎస్.జి.ఎం 2025 జరుపుతున్నందుకు సాంకేతిక విద్యా శాఖ, డైరెక్టర్ గణేష్ కుమార్ కి ధన్యవాదములు తెలిపారు. అలాగే క్రీడా స్ఫూర్తి తో ఆట ని గెలిపించాలి, ఎవరు గెలిచారు ఎవరు ఓడారు అన్నది ప్రధానమైన అంశం కాదు అని ప్రిన్సిపాల్ పి. రాజ శేఖర్ తెలిపారు. ఈ గుంటూరు రీజినల్ స్పోర్ట్స్ మీట్ కు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు (19) పాలిటెక్నిక్ ల నుండి వివిధ ఆటలలో 382 మంది రిజిస్టర్ అయ్యారు. బహుమతి ప్రధానోత్సవం 23వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు జరుగుతుందనీ ఎం బి టి ఎస్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ నల్లపాడు..కళాశాల ప్రిన్సిపాల్ పి రాజశేఖర్ తెలిపారు

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారం పై అధికారులు జవాబుదారీగా ఉండాలి : నగర కమిషనర్

**గుంటూరు కార్పొరేషన్, డిసెంబర్ 22 ( ప్రభాతవార్త) :** గుంటూరు నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై అధికారులు జవాబుదారీగా ఉండాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ పరిష్కరించాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వ్యక్తికి సంబంధిత విభాగాల అధికారులు సమాచారం అందించాలని, ఏ స్థాయిలో ఉంది, ఎప్పటిలోపు పరిష్కరిస్తామని స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను ప్రాధాన్యత




యువర్ కమిషనర్, పి జి ఆర్ ఎస్ కు హాజరయ్యే అధికారులు ఇక నుంచి గతంలో వచ్చిన ఫిర్యాదులు ఎన్ని పరిష్కరించాము, పెండింగ్ ఎందుకు ఉన్నాయి, ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో పూర్తి వివరాలతో యాక్షన్ టేకెన్ రిపోర్టుతో రావాలని స్పష్టం చేశారు. కార్పొరేషన్ లోని కమిషనర్ చాంబర్లో డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం ముగిశాక, కౌన్సిల్ హాల్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్ ) కార్యక్రమంలో భాగంగా ప్రజలనుంచి అర్జీలను స్వీకరించారు. డయల్ ఎవరు కమిషనర్ లో 24 ఫిర్యాదులు అందాయని, పి జి ఆర్ ఎస్ లో 25 మంది అర్జీలు అందించినట్టు కమిషనర్ వెల్లడించారు. ప్రజలు చేసే ఫిర్యాదులు, వివిధ సమస్యలపై ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో వెళ్లి క్రమంలో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులు బిఎండు ఎస్ఎల్ఏలోకి వెళ్లడానికి వీల్లేదని స్పష్టం చేశారు. తక్షణమే పరిష్కరించే అంశాలు అయితే ప్రజలను ఆఫీసుల చుట్టూ తిప్పించకుండా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి విభాగంలో పి జి ఆర్ ఎస్, గ్రీవెన్స్ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని వారు సమస్యను తక్షణమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ సిహెచ్ శ్రీనివాస్, సిటీ ప్లాను రాంబాబు, ఇన్చార్జి ఎస్ ఈ సుందర్ రామిరెడ్డి, సీఎం ఓహెచ్ డాక్టర్ శాంతి కళ, మేనేజర్ బాలాజీ భాష తదితరులు పాల్గొన్నారు.

## ఉరకలెత్తిన ఉత్సాహం

### వివా,వివిఐటియూ యువజనోత్సవం

గుంటూరు విద్య డిసెంబర్ 22 ప్రభాతవార్త: వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్శిటీ నందు జాతీయస్థాయి యువజనోత్సవం వివావివిఐటియు 202526 వేడుకలు ఘనంగా ముగిసాయి. రెండవరోజు యువజనోత్సవంలో భాగంగా నిర్వహించిన సాంకేతిక, సాంస్కృతిక క్రీడలు యువతను ఆకట్టుకున్నాయి. విద్యార్థుల కేరింతలతో ప్రాంగణం మారుమ్రోగింది. ఆటపాటలతో విద్యార్థులు ఉర్రూతలూగించారు. విద్యార్థులలో అపరిమిత సామర్థ్యాలను ప్రోత్సహిస్తూ, వారిలోని అంతర్గతశక్తిని వారే గ్రహించే విధంగా ఈ వేడుకలు సాగాయి. 20,000 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ వేడుకలలో సాహితీ ప్రహేళిక,



ఆధునిక అష్టావధానం, జానపద శాస్త్రీయ నృత్యం సంగీతం వంటి సాంస్కృతిక అంశాలతో పాటుగా ది డ్రోన్ ఛాలెంజ్, సైబర్ క్లాష్, బ్రెయిన్ బజ్, కాంపోనెంట్స్ క్లాష్, ఎలక్ట్రోబిడ్జ్, వైర్ వార్స్, క్యాడ్ బిల్డర్స్ వంటి సాంకేతిక అంశాలలో పోటీలు నిర్వహించారు. బాస్కెట్ బాల్, వాలీబాల్, హ్యాండ్ బాల్, ఖోఖో క్రీడలు ఉత్కంఠతతో సాగాయి. విద్యార్థులు ప్రదర్శించిన ఫ్లాష్ మాబ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముగింపు వేడుకలలో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత లావు రత్తయ్య, వివిఐటియు ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసారు. ఈ వేడుకలో ఛాంపియన్ చిత్రబృందం హీరో రోషన్, హీరోయిన్ అనస్వరారాజన్ బృందం మరియు వానర చిత్రబృందం హీరో అవినాష్ తిరువీధుల, హీరోయిన్ సిమ్రాన్ చౌదరి సందడి చేసారు. విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత లావు రత్తయ్య మాట్లాడుతూ యువజన ఉత్సవాల నిర్వహణ వెనుక గొప్ప ఉద్దేశం ఉంటుందని, నాయకత్వ లక్షణాలు, జీవన నైపుణ్యాల పెంపుకు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఆరోగ్యం, భావోద్వేగాల సమతుల్యత,మంచి ఆలోచన విజయాన్ని అందిస్తుందని తెలిపారు. ఆధునిక నైపుణ్యాలను అందిపుచ్చుకుంటూ సెల్ఫ్ లర్నింగ్ కెపాసిటీ పెంచుకోవడం ద్వారా మంచి ఉద్యోగాలు సాధించవచ్చని పేర్కొన్నారు. వివిఐటి విశ్వవిద్యాలయం ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ రెండు రోజులపాటు ఈ యువజనోత్సవంలో యువత ఉత్సాహంగా పాల్గొన్నారని, మంచి అనుభూతులతో సంతోషంగా గడిపారని తెలిపారు. వివిఐటి విశ్వవిద్యాలయం ప్రోఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ మాట్లాడుతూ విద్యార్థులు విజయవంతంగా ఈ యువజనోత్సవాన్ని నిర్వహించారని వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుదలకు ఈ కార్యక్రమం దోహదపడిందని తెలిపారు. ఈకార్యక్రమములో వైస్ ఛాన్సలర్ ప్రొ కొడాలి రాంబాబు, రిజిస్ట్రార్ డా వై. మల్లికార్జున రెడ్డి, డీన్ ఆఫ్ అకడమిక్ డా కె.గిరిబాబు, ఆధ్యాపకులు పాల్గొన్నారు.

## నేడు అవగాహన..లో హాస్యవల్లరి

గుంటూరు కల్చరల్,డిసెంబరు 22,ప్రభాతవార్త : అవగాహన సంస్థ గత 15సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న హాస్యవల్లరి 126వ కార్యక్రమం డిసెంబర్ 23వ తేది మంగళవారం సాయంత్రం 6గంటలకు సంస్థ కార్యాలయంలో జరగనుంది. పలువురు హాస్యప్రియులు పాల్గొని తమ జోక్స్,హాస్య,వ్యంగ్య కవితలు,పారడీసాంగ్స్,మేజిక్,మిమిక్రీ తదితరాలు ఆలాపిస్తారని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.

## గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు

**గుంటూరు క్రైమ్,డిసెంబర్22,ప్రభాతవార్త :** వాహన తనికిల్లో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో మూడున్నర కేజీ గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సోమవారం సౌత్ డిఎస్పి బానోదయ. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు సౌత్ డిఎస్పీ ఆధ్వర్యంలో వాహన తనిఖీల్లో చేపట్టారు. ఇందులో భాగంగా కాకుమాను,అప్పాపురం రోడ్డు లోని కరుణ రూరల్ గౌడెన్స్ దగ్గర వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా ఓ వ్యక్తి పరరావడానికి ప్రయత్నించాడు. పోలీసులు అతన్ని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి మూడున్నర కేజీల గంజాయి,సెల్ ఫోన్ స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసినట్లు సౌత్ డిఎస్పీ బానోదయా వెల్లడించారు.


కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం : గుంటూరు
విజయపురి 5వ లేను ఎదురుగా, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి ఋణగ్రహీత: శ్రీ ముత్యాల పోతు రాజు వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము రూ. 9,12,245.69/- (అక్షరాల తొమ్మిది లక్షల పన్నెండు వేల రెండు వందల నలభై ఐదు రూపాయల అరవై తొమ్మిది పైసలు మాత్రమే) మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది 06.10.2025 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని 18.12.2025వ తేదీన స్వాధీనపరచుకున్నారని ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియచేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీతకు మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి కెనరా బ్యాంక్, తంగెడుమల్లి (13698) బ్రాంచ్ వారికి తేది 30.11.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 9,12,245.69/- (అక్షరాల తొమ్మిది లక్షల పన్నెండు వేల రెండు వందల నలభై ఐదు రూపాయల అరవై తొమ్మిది పైసలు మాత్రమే) + వడ్డీ మరియు కలిపి మొత్తమునకు లోబడి వుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

**స్థిరాస్తి వివరములు:**
నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్-జిల్లా రిజిస్ట్రేషన్, యాదవల్లి గ్రామం, చిలకలూరిపేట మండలం, డి నెం.473/4 నందు విస్తీర్ణం 733 చ॥గ॥లుకు సమానమైన 632.65 చ॥మీ॥లులోని స్థలం. హద్దులు : తూర్పు : స్వంత 20 అ॥ల రోడ్డు, దక్షిణం : ముత్యాల రామారావు, పడమర : మేడిశెట్టి రామాంజనేయులు మరియు కొండలు, ఉత్తరం : ముత్యాల పిచ్చయ్య.
పై హద్దుల యందు విస్తీర్ణం 733 చ॥గ॥లుకు సమానమైన 632.65 చ॥మీ॥లులోని స్థలం.
టైటిల్ హోల్డర్ పేరు : శ్రీ ముత్యాల పోతు రాజు, తండ్రి : వెంకటేశ్వర్లు

తేది : 18.12.2025
ప్రదేశం : గుంటూరు

సం/- అధీకృత అధికారి
కెనరా బ్యాంక్

# కొత్త నాయకత్వం సమన్వయంతో పనిచేసి పార్టీ ప్రతిష్ట పెంచాలి : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** లోక్ సభ నియోజకవర్గాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎంపికలో టీడీపీ అధినాయకత్వం నిర్ణయం.. అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి లోకేశ్ ప్రాంతీయ సమీకరణలు, సామాజిక వర్గాల్లో సమతూకం పాటించారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. నరసరావుపేట పార్లమెంట్ అధ్యక్షులుగా నియమితులైన షేక్ జాన్ సైదాను సోమవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటిని స్థానిక క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు కలిసేందుకు వచ్చిన నూతన




నాయకుల్ని ఘనంగా సత్కరించిన ప్రత్తిపాటి.. నియోజకవర్గ పార్టీశ్రేణుల్ని పేరుపేరునా వారికి పరిచయం చేసి, విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సోషల్ ఇంజనీరింగ్ కు ప్రాధాన్యత ఇచ్చారు. జనాభా ప్రాతిపదికన అన్నివర్గాలకు ప్రాముఖ్యత ఇస్తూ సోషల్ ఇంజనీరింగ్ కు ప్రాధాన్యత ఇచ్చి అనుభవం, యువరక్తం మేళవింపుతో అభ్యర్థుల్ని ఎంపికచేయడం పార్టీ బలోపేతానికి, ప్రజాకర్షణ పెంపున కు తోడ్పడుతుందన్నారు. రాష్ట్రంలో లోక్ సభ అధ్యక్షుడిగా ఎన్నికైన ఒకే ఒక మైనారిటీ నాయకుడు జాన్ సైదా అన్న ప్రత్తిపాటి.. పల్నాడుజిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ముస్లిం మైనారిటీల ప్రాబల్యం అధికంగా ఉండటం కూడా అందుకు ఒక కారణమన్నారు. ప్రధాన కార్యదర్శిగా రాజకీయ నేపథ్యమున్న సీనియర్ నాయకుడు నల్లపాటి రాముని నియమించడం పార్టీ బలోపేతానికి దోహదం చేస్తుందన్నారు. ఇద్దరు నాయకులు సమన్వయంతో కూటమిప్రభుత్వ పనితీరు, సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లి టీడీపీ మైలేజ్ పెంచాలని ప్రత్తిపాటి సూచించారు. వారిద్దరికీ టీడీపీ తరుపున అన్నివిధాల అండగా ఉండి సహకరిస్తామని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు. టీడీపీ ముస్లింల పక్షమని చెప్పేందుకు నాకు అప్పగించిన బాధ్యతలే నిదర్శనం : జాన్ సైదా (నరసరావుపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు) నా ఎంపికకు కారకులైన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. నరసరావుపేట పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల శాసనసభ్యులు, మాజీమంత్రులు. కీలక నేతలతో పాటు, పార్టీ కేడర్ నుసమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతాను. టీడీపీ ముస్లింల పక్షాన ఉంటుందని, మైనారిటీలకు అండగా నిలిచి, వారి సంక్షేమానికి పాటుపడుతుందని చెప్పేందుకు తనకు అప్పగించిన బాధ్యతలే నిదర్శనం. సీనియర్ నాయకుల సూచనలు, సలహాలతో యువనేతల సమన్వయంతో పార్టీని పార్లమెంట్ వ్యాప్తంగా అన్ని వర్గాలకు చేరువ చేసేందుకు, ఓటు బ్యాంకు పెంచేందుకు శాయశక్తులా కృషి చేస్తాను." అని జాన్ సైదా తెలిపారు. విలేకరుల సమావేశంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, టీడీపీ నాయకులు , పెదకూరపాడు నియోజకవర్గం టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సజ్జల వ్యాఖ్యలతో రాష్ట్ర ప్రజలకు వెన్నులోంచి జలదరింపు: ప్రత్తిపాటి

చిలకలూరిపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త: జగన్ మళ్లీ వస్తే ఆన్న అలోచన 'సజ్జల'కు చెప్పడానికి ఇంపుగా ఉన్నా.. రాష్ట్ర ప్రజలకు మాత్రం వెన్నులో నుంచి జలదరింపు, దేశానికి యావగింపుగా ఉందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పేర్కొన్నారు. అసలు ఆ ఊహే రాష్ట్రప్రజలతో పాటు భారతీయులకే భయంకరంగా ఉందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అనుకూలంగా సన్నాయినొక్కులు నొక్కిన



సజ్జల.... ఇప్పుడేమో దింపుడు కళ్లం గిమ్మిక్కులు ప్లే చేస్తున్నారన్నారు. 5 ఏళ్లలో 1520 ఏళ్ల అభివృద్ధి జరిగిందని చెబుతున్న అది ఎక్కడుందో, ఎలా ఉందో ప్రజలకు చెప్పాలి. ఆ అభివృద్ధి వైసీపీశ్రేణులకు.. తనకు.. తనకుటుంబానికా అనేది కూడా స్పష్టత ఇవ్వాలి. మరోసారి అధికారమిస్తే 30 ఏళ్ల ముందుకు కాదు.. నేరుగా రాతియుగానికేనని ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఈ వాస్తవం సజ్జలకు, వైసీపీనేతలకు ఇంకా అర్థం కాకపోవడం బాధాకరం.ప్రజలపై పన్నుల భారం.. అవినీతి, దోపిడీల స్వైరవిహారం 5 కోట్ల ప్రజల్ని ఐదేళ్లలో మరణం అంచులవరకు తీసుకెళ్లిన అసుర పాలన జగన్ ది. ఒక్క ఛాన్స్ కే అమరావతి అడవిగా మారితే, పోలవరం గోదారి పాలైంది. సంక్షేమం, అభివృద్ధి నేతిబీరలో నెయ్యి చందంగా మారాయి. ప్రజలపై పన్నుల భారం... అవినీతి..దోపిడీల స్వైరవిహారమే మిగిలింది. అత్యాచారాలు.. రైతుఆత్మహత్యల్లో ఏపీది అగ్రస్థానం.. పారిశ్రామిక ప్రగతిలో ప్రజలకు మిగిలింది భరించలేని అవమానభారం. విద్య, వైద్య, వ్యవసాయ రంగాల ప్రగతి సున్నా.. రాష్ట్రం ఇమేజ్ డ్యామేజ్ లో మాత్రం దేశానికే మిన్నగా నిలిచిన దౌర్భాగ్యపు పాలన జగన్ ది. హానికారక మద్యం, గంజాయి..మాదకద్రవ్యాలు అంగడి సరుకుగా మారి... ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తుంటే..జగన్ ఖజానా నిండగా....వైసీపీనేతలకు నిత్యం పండుగ. ప్రభుత్వ.. ప్రైవేట్ భూములు, ఇసుక, గ్రావెల్, క్వార్జ్, సహా రాష్ట్ర ఖనిజసంపద లూఠీ... ప్రజల్ని చేశారు, అప్పులు, వడ్డీల చెల్లింపులో దేశంలో నెంబర్ వన్ జగన్ అండ్ కో." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

## తుబాడు సెమీ క్రిస్మస్ వేడుకల్లో ప్రత్తిపాటి

నాదెండ్ల, డిసెంబర్ 22, ప్రభాతవార్త: నాదెండ్ల మండలం తుబాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గుమళ్లి సాంబయ్య సాంబయ్య ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీమంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారు పాల్గొని కేక్ కటింగ్ చేసి ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం



ప్రత్తిపాటి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా చంద్రబాబు ప్రభుత్వమే సూపర్6 సహా, పలు పథకాలు అందిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ స్వార్థం వీడి, సమాజహితం, రాష్ట్రక్షేమం కోరుకోవాలని, అదే ఏసుక్రీస్తు మనకు చూపిన సన్మార్గమని ప్రత్తిపాటి హితవుపలికారు. వ్యక్తిగత విద్వేషాలు, వైషమ్యాలు, పరనిందల్ని ప్రభువు మెచ్చడన్నారు. క్రీస్తుబోధనలు ఆచరణలో పాటిస్తూ, ఆయన చూపిన మార్గంలో నడవడమే మనం ఆ కరుణామయునికి ఇచ్చే గొప్పకానుకని ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, డీఎం హరిగోపాల్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, గ్రామ నాయకులు గాదె రాయపు రెడ్డి, దగ్గుమళ్లి వెంకటేశ్వర్లు, షేక్ యాసిన్, రాజు, వానుమల్ల మారియ కుమారు, వెంకయ్య గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవిర్భావ దినోత్సవం

చిలకలూరిపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త: పట్టణంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవరణలో సోమవారం బ్యాంకు 115వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ




సందర్భంగా బ్యాంకు వ్యవస్థాపకుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ మురళీమోహన్, అధికారులు మధుబాబు, శివకుమార్, మాధవి, వింధ్య, దివ్య, బ్యాంకు స్టాఫ్ పాల్గొని నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.

## సైదమ్మకు ఘన నివాళి

నాదెండ్ల, డిసెంబర్ 22, ప్రభాతవార్త: నాదెండ్ల మండలం సాతులూరు గ్రామ వాస్తవ్యులు బాలభారతి స్కూల్ డైరెక్టర్ జంపని లక్ష్మీనారాయణ (బుజ్జి) అత్తయ్య వజ్జ సైదమ్మ స్వర్గస్థులైనారు. పెద్దకర్మ సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని



సంతాపాన్ని తెలియజేసిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్,నర్రా (శ్రీనివాసరావు (బుజ్జి) గారు , నార్నె సాంబశివరావు, వేజండ్ల శివ కోటేశ్వరరావు , వేజెండ్ల శ్రీనివాసరావు , నార్నె శరభయ్య, నాదెండ్ల మనోజ్ కుమార్ , గొట్టిపాటి శ్రీనివాసరావు (పెదకాపు) తదితరులున్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## ఆడియో,వీడియో ఆధారాలు మా దగ్గర ఉన్నాయి .. కమిటీ ముందు బయటపెడతాం: వైసిపి నాయకులు

నరసరావుపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త :: వైసీపీ నాయకులు స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు పాలపర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నరసరావుపేట లో జరిగిన డ్వాక్రా కుంభకోణానికి సంబంధించి తెలుగుదేశం పార్టీ ద్వితీయ శ్రేణి నాయకుల ప్రెస్ మీట్ పెట్టి మున్సిపాలిటీలో డ్వాక్రా గ్రూపులకు సంబంధించి కూటమి ప్రభుత్వం ఎటువంటి అవినీతికి పాల్పడలేదని, గోపి రెడ్డి గారి హయాంలోనే ఈ కుంభకోణం జరిగిందని విమర్శించడం శోచనీయం.



ఎమ్మెల్యే 11వ తారీఖున కలెక్టర్ గారిని కలిసి ఫిర్యాదు చేశామని చెప్తున్నారు మరి ఫిర్యాదు చేస్తే పత్రికలు ఎందుకు తెలియజేయలేదు అని ప్రశ్నిస్తున్నాం? అన్నారు. 9వ తారీఖున పాలపర్తి సామ్రాజ్యం అనే ఒక గిరిజన మహిళ మెప్మా పిడి గారిని కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది. కుంభకోణంపై, మెప్మా పిడి దాన్ని కలెక్టర్ గారికి సమర్పించడంతో కలెక్టర్ గారు ప్రాథమిక విచారణ జరిపి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలో 140 నుంచి 150 దాకా నరసరావుపేటలో ఫేక్ డ్వాక్రా గ్రూపులో సృష్టించి అక్రమంగా కొన్ని కోట్ల రూపాయలు టిడిపి వాళ్ళు దోచుకున్నారని ఆరోపించారు. పక్కా సమాచారం తోనే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు కలెక్టర్ గారికి ఫిర్యాదు ఇవ్వడం జరిగిందన్నారు. 2019 14 నలో అవినీతి జరిగితే, మీరు వచ్చి 18 నెలలు అవుతుంది మరి మీరు ఎందుకు విచారణ జరిపించలేదు అన్నారు. సామ్రాజ్యం అనే గిరిజన మహిళను బెదిరించి ,మాయమాటలు చెప్పి 50 లక్షలు తీసుకున్న మాట వాస్తవం కాదా! దానికి సంబంధించిన ఫోన్ పే తో ఆధారాలతో సహా మా దగ్గర ఉన్నాయి! డబ్బులు ఇచ్చిన వీడియోలు ఉన్నాయి !డబ్బులు కట్టలు పట్టుకుని అధికారులు ఫోటోలు ఉన్నాయి! వీటన్నిటిని విచారణ సమయంలో గౌరవ కలెక్టర్ గారికి అందిస్తాం అని తెలిపారు. బ్యాంకులో ఒక డ్వాక్రా సంఘానికి రుణం ఇవ్వాలంటే ఆధార్ సీడింగ్ ఎం సి పి ఫార్మ్స్ అప్లికేషన్ ఇచ్చి సంతకాలు చేయాలి .తీర్మానాలు చేయాలి. అధికారులు చేస్తేనే బ్యాంకు అధికారులు రుణం ఇస్తారు. దీప మరియు ప్రణతి ఈ ఫేక్ గ్రూపుల పైన పెట్టిన సంతకాలు ప్రతి బ్యాంకులో ఉన్నాయి. అన్ని బ్యాంకులు తనిఖీ చేసి విచారణ జరిపితే నిజా నిజాలు బయటికి వస్తాయి. పట్టణంలో వన్ టౌన్ సమాఖ్య, టూ టౌన్ రెండు సమాఖ్యలు ఉన్నాయి .వీటన్నిటిమీద విచారణ జరిపిస్తే నిజ నిజాలు బయటకు వచ్చే అవకాశం ఉందన్నారు. దీప, ప్రణతి అనే అధికారులు ఇద్దరు 10 లక్షలు తీసుకున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ లంచాల సెటిల్మెంట్ వ్యవహారాలు మెప్మా అధికారులు ఆఫీసులో కాకుండా నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్ లో వేదికగా జరుగుతాయన్నారు. ఆర్టీసీ బస్టాండ్ లోని సీసీ కెమెరాలు ఫుటేజ్ లు పరిశీలిస్తే నిజ నిజాలు బయటికి వస్తాయని ఈ సందర్భంగా తెలియజేశారు. పార్టీ అధ్యక్షులు షేక్ కరీముల్లా మాట్లాడుతూ టిడిపి నాయకులు నిన్న ప్రెస్మీట్లో మా నాయకుడు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మీద చేసిన ఆరోపణలన్న అవాస్తవాలన్నారు. పార్టీ జాయింట్ సెక్రెటరీ గాబ్రియల్ మాట్లాడుతూ మొన్న తెలుగుదేశం మున్సిపాలిలో ఎటువంటి అవినీతి జరగలేదని చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు . మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సిలర్ మాట్లాడుతూ మెప్మా కుంభకోణంలో పేద మహిళలకు న్యాయం చేయాలని మాత్రమే కలెక్టర్ కు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వినతిపత్రం ఇచ్చారని గుర్తు చేశారు. ,కలెక్టర్ నిష్పక్షి కంగా ఈ కుంభకోణాన్ని విచారించాలని దోషులను కఠినంగా శిక్షాలనించాలని కోరారు.

## నకిలీ డ్వాక్రా గ్రూపుల ద్వారా దోచుకున్న వారిని కఠినంగా శిక్షించాలి

రొంపిచర్ల,డిసెంబర్ 22 ప్రభాతవార్త : :పల్నాడు జిల్లాలోని నరసరావుపేట, పెదకూరపాడు, సత్తెనపల్లి, చిలకలూరిపేట నియోజకవర్గాలలో నకిలీ డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేసి కోట్లు కాజేసిన మెప్మా అధికారులు, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ లతోపాటు నకిలీ గ్రూపులకు కారణమైన వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షి ంచాలని కోరుతూ సోమవారం మాల మహానాడు, ఎంఐఎం నాయకులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కి అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్, ఎంఐఎం పట్టణ అధ్యక్షులు షేక్. మోలాలి మాట్లాడుతూ బ్యాంకులలో పేద బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ వారికి ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలలో సబ్సిడీ పేరిట కొంత మొత్తాన్ని, మిగిలిన మొత్తాన్ని బ్యాంకులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్లు ఆదేశాలు జారీచేసినా కూడా షూరుటీలు పేరిట బ్యాంకు అధికారులు నిర్వీర్యం చేస్తూ ఉంటారని అన్నారు. ఐతే బ్యాంక్ అధికారులు తమ కమిషన్ల కోసం ఎటువంటి ఆధారాలు లేకుండా కోట్ల రూపాయలను మెప్మా అధికారులతో నకిలీ గ్రూపుల తయారీ మహిళలతో కుమ్మక్కై సుమారు 40 కోట్లకు పైగా ఈ జిల్లాలో కుంభకోణానికి పాల్పడ్డారంటూ ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పినట్లు ఆ సొమ్ము మొత్తం రికవరీలో భాగంగా ఆ అధికారుల ఆస్తులను జప్తు చేయడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులపై సర్వీస్ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. డ్వాక్రా గ్రూపులలో చేర్చే మహిళల నిర్ణీత వయసు ఆధారంగా కూడా గ్రూపులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎవరైతే ఈ కుంభకోణంలో భాగస్వాములై ఉన్నారో వారికి కఠిన శిక్షలు పడేలా ప్రభుత్వం తీసుకోకపోతే, ప్రజాక్షేత్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మాల మహానాడు, ఎంఐఎం లతో పాటు పలు సంఘాలను కలుపుకొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ప్రజలు నుండి 154 అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

నరసరావుపేట,డిసెంబర్ 22 ప్రభాతవార్త ::సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల తోపాటు



అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మురళీ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 154అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అధికారులు నేరుగా అర్జీదారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలకు సంబంధించి ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల అన్నారు.

## కార్లును దొంగిలిస్తున్న ముఠా అరెస్ట్

### వివరాలు తెలిపిన పల్నాడు జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు

నరసరావుపేట క్రైమ్,డిసెంబర్ 22 ప్రభాతవార్త :: కార్ల తాకట్టు మోసాలపై మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోందని, ఈ నేపథ్యంలో ఆ కేసుకు సంబంధించి వివరాలను పల్నాడు ఎస్పి బి. కృష్ణారావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ నెల 12వ తేదీన శ్రీనివాసరెడ్డి అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. గత ఏడాది ఆగస్టు 24న ఆయన తన స్విఫ్ట్ కారును ఆంజనేయులు అనే వ్యక్తి వద్ద సుమారు లక్ష రూపాయలకు తాకట్టు పెట్టినట్లు చెప్పారు. వాహనం తిరిగి తీసుకునే సమయంలో తాకట్టు పెట్టుకున్న వ్యక్తి అధిక వడ్డీ చెల్లించలేదని చెబుతూ వాహనం ఇవ్వకుండా తప్పించుకున్నట్లు పేర్కొన్నారు. ఈ



కేసును లోతుగా పరిశీలించిన పోలీసులు, ఇది ఒక వ్యవస్థబద్ధమైన మోసగాళ్ల గ్యాంగ్ పనే అని గుర్తించారన్నారు. పోలీసులు చేపట్టిన విచారణలో భానుప్రకాశ్, ఆంజనేయులు, రఫీ, వెంకట నాయుడు, రామకృష్ణ సహా మొత్తం 9 మందిని గుర్తించామని చెప్పారు. వీరు ఫైనాన్స్ కంపెనీల నుంచి వాహనాలు తీసుకుని, వాటిని ఇతరుల వద్ద తాకట్టు పెట్టడం, రెంటల్స్‌కు ఇవ్వడం వంటి అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఈ గ్యాంగ్ నుంచి సుమారు 20 వాహనాలను రికవరీ చేసామని, వాటి నెంబర్ ప్లేట్లు మార్చి మళ్లీ అదే వాహనాలను ఇతరులకు తాకట్టు పెట్టడం ద్వారా డబ్బులు వసూలు చేసినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. ఇంకాఈ వ్యవహారంలో హైదరాబాద్‌కు చెందిన ప్రకాష్ గౌడ్, మోహన్ అనే ఇద్దరు వ్యక్తులు కూడా పాత్రధారులుగా ఉన్నారన్నారు. ప్రస్తుతం ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని, వారిని కూడా త్వరలో అరెస్ట్ చేస్తామని ఎస్పి కృష్ణారావు తెలియజేశారు. విలేకరుల సమావేశంలో డిఎస్పి ఎం. హనుమంతరావు, రూరల్ పోలీస్ స్టేషన్ సిఐ సుబ్బారావు, రూరల్ ఎస్సై కిషోర్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ఇళ్లు లేని పేదల సొంతింటి కల నిజం చేస్తాం : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త: మానవాళి జీవితాల్లోని చీకట్లు తొలగించి, వెలుగులు నింపేందుకే ప్రభువు దేవుని దూతగా భూమిపైకి వచ్చాడని, ఆయన జననమే మనందరికీ గొప్ప పండుగని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లా రావు తెలిపారు. స్థానిక టిడ్కో గృహ సముదాయం.. 52 ఎకరాల విస్తీర్ణంలోని ఎన్టీఆర్ నగర్ లో, దైవజనులు నందమూరి క్రిస్టర్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఘనంగా నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్తిపాటి.. క్రైస్తవ సమాజాన్ని, స్థానికుల్ని ఉద్దేశించి ప్రసంగించారు.




జీసస్ మార్గంలో చంద్రబాబు పేదలజీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. కూటమిప్రభుత్వం క్రైస్తవుల సంక్షేమానికి విశేష కృషి చేస్తోందని, పాస్టర్లకు గౌరవ వేతనం అందిస్తోందని ప్రత్తిపాటి చెప్పారు. ఇళ్లు లేని పేదలకు మార్చినాటికి టిడ్కో గృహాలు కేటాయిస్తామని, అర్హులైన వారు తమ వివరాల దరఖాస్తుల్ని మున్సిపల్ ఛైర్మన్ కు అందించాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. చిలకలూరిపేటలో నేనుండగా పేదలెవరూ తమకు ఇల్లు లేదని బాధపడటానికి వీల్లేదని, వారి సొంతింటి కలను కూటమి ప్రభుత్వంలోనే నిజం చేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ జీసస్ చూపిన మార్గంలో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు శ్రమిస్తున్నాడని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ప్రతి క్రైస్తవ సోదరుడు..సోదరి తమ కుటుంబాలు, జీవితాలకోసం ప్రార్థించినట్టే, కూటమిప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలోఉండేలా కరుణామయుడిని ప్రార్థించాలన్నారు. విశ్వప్రభువు దూతగా క్రైస్తవుల సంతోషం కోసం పాస్టర్ క్రిస్టర్ నిత్యం ప్రార్థిస్తున్నారని, ఆయన అందిస్తున్న సేవల్ని అందరూ గుర్తించాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## దోమలపై సమరం ప్రారంభించి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలి: రాధాకృష్ణ



చిలకలూరిపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త: చిలకలూరిపేట పురపాలక సంఘ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య కాలువలలో స్తంభించి పోయిన మురుగు నీరు కారణంగా ప్రతి కాలువ దోమలకు నిలయంగా మారి ప్రజలను హింసిస్తూ తీవ్ర అనారోగ్యం పాలవడానికి కారణం అవుతున్నందున తక్షణమే పురపాలకులు స్పందించి దోమలపై సమరం కార్యక్రమాన్ని ప్రారంభించాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ డిమాండ్ చేశారు. కాలువల పరిశుభ్రత కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కాలువలలో మురుగునీరు ఎక్కడ నిలువ ఉండకుండా ప్రవహించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. .మురుగు నీటి పారుదల సౌకర్యానికి ఆటంకం కల్పించే వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలలు జ్వరాలు, జలుబు, దగ్గు వంటి అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారితో కిటకిటలాడుతున్నాయని పేదలు మధ్య తరగతి వారు అనారోగ్యం కారణంగా తట్టుకోలేని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదనతో అన్నారు. ఈ పరిస్థితుల్లో పేదవాడి ఆరోగ్యానికి భద్రత కల్పించవలసిన పాలకులు తక్షణమే స్పందించి దోమల నిర్మూలనకు చేపట్టవలసిన కార్యక్రమాన్ని అన్ని రాజకీయ పక్షాలు, వ్యాపార సంఘాలు, ప్రజా సంఘాల తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు, సలహాలు, సహకారం తీసుకోవాలని పురపాలకుల కు విజ్ఞప్తి చేశారు. దోమలపై సమరం కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా చిలకలూరిపేట పురపాలక సంఘం రాష్ట్ర పురపాలక సంఘాలకు ఆదర్శప్రాయంగా నిలిచే విధంగావ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

## పేట మున్సిపల్ బడ్జెట్ సమావేశం



చిలకలూరిపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త: చిలకలూరిపేట : స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ బడ్జెట్ సమావేశాన్ని ఘనంగానిర్వహించారు. అయితే, ఈ సమావేశం ప్రారంభానికి ముందు ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన శానిటరీ ఇన్స్పెక్టర్ సి హెచ్, రమణారావు మృతికి మున్సిపల్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు మరియు అధికారులు నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ అందరూ కలిసి సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు మాట్లాడుతూ రమణారావు సేవలను కొనియాడారు. రమణారావు అత్యంత నిబద్ధత గల అధికారి అని, మున్సిపాలిటీ అభివృద్ధిలో మరియు పారిశుధ్య నిర్వహణలో ఆయన పాత్ర మరవలేనిదని గుర్తు చేసుకున్నారు. ఆయన అకాల మరణం పురపాలక సంఘానికి తీరని లోటని పేర్కొన్నారు. అనంతరం కౌన్సిల్ సభ్యులు మరియు అధికారులు రమణారావు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సంతాప కార్యక్రమం ముగిసిన తర్వాత సభ బడ్జెట్ అంశాలపై చర్చను కొనసాగించింది.

## ఆర్టీసీ డిపోను సందర్శించిన నెల్లూరు ఆర్టీసీ జోనల్ చైర్మన్

చిలకలూరిపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త: నెల్లూరు ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి చిలకలూరిపేట ఆర్టీసీ డిపో ని సందర్శించడం, కార్మికులు మరియు బస్టాండ్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. వారితో పాటు చిలకలూరిపేట బిజెపి నాయకులు పాల్గొన్నారు . చైర్మన్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ విమానాశ్రయాలకు దీటుగా ఆర్టీసీ బస్టాండ్లు అభివృద్ధి చెందాలని , మరియు స్వచ్ఛభారత్ స్వచ్ఛ బస్టాండ్ స్ఫూర్తి తో , బస్టాండ్ ఆవరణను, డిపోను, ఎప్పటికప్పుడు పరిశుభ్రముగా ఉంచుకోవాలని పారిశుద్ధ్య నిర్వహణ కోసం అవసరమైన ఆధునిక పరికరాలను త్వరగా ఏర్పాటు చేస్తామని మరియు సంస్థ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్న ఆర్టీసీ కార్మికులకు , బస్సు డ్రైవర్లకు, కండక్టర్లకు, సన్మానం చేసి, సిబ్బందికి దుస్తులు పంపిణీ చేయడం జరిగినది . చిలకలూరిపేట ఆర్టీసీ బస్టాండ్ నుండి శ్రీశైలం పోవుటకు బస్సు సౌకర్యం కల్పించవలసినదిగా కోరుతూ, ఇటు ప్రజలకు ఎంతో సౌలభ్యకరముగా ఉంటూ, ఆర్టీసీకి ఎంతో ఆదాయం కలుగుతుందని, వెంటనే బస్సు ఏర్పాటు చేయాలని, బిజెపి నాయకులు మెమోరాండం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట అసెంబ్లీ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి , మాజీ జిల్లా అధ్యక్షులు పోట్రు పూర్ణ చంద్రరావు , జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి ు , పట్టణ మాజీ అధ్యక్షులు పొత్తూరి బ్రహ్మానందం , నాదెండ్ల మండల మాజీ అధ్యక్షులు ఆల శివకోటి రెడ్డి , ఆలనరేంద్ర , శివ, తదితర నాయకులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ఈశ్వర్ కళాశాల విద్యార్థిని

నకరికల్లు,డిసెంబర్ 22 ప్రభాతవార్త :: కేశానుపల్లిలోని ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యార్థిని ఎం. నాగలక్ష్మి రాష్ట్ర స్థాయి రన్నింగ్ పోటీలకు ఎంపికయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నాగమల్లేశ్వర రావు తెలిపారు. గుంటూరులోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ మహిళా కళాశాలలో జరిగిన ఇంటర్ పాలిటెక్నిక్ జిల్లా స్థాయి గేమ్స్ స్పోర్ట్స్ మీట్ 202526 పోటీలలో వివిధ డిప్లొమా కళాశాలల నుండి ఎంతోమంది విద్యార్థినిలు పోటీపడగా, తమ కళాశాల విద్యార్థిని నాగలక్ష్మి రన్నింగ్ విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైందని, త్వరలో



తిరుపతిలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో నాగలక్ష్మి ప్రాతినిధ్యం వహిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా నాగలక్ష్మిని కళాశాల చైర్మన్ షేక్. మీరావలి, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ షేక్. కరీం మోహిద్దీన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ షేక్. మస్తాన్ షరీఫ్, వ్యాయామ ఉపాధ్యాయుడు హెచ్. గంగాధర్ రావు, డిప్లొమా ఇంచార్జ్ డాక్టర్ వి. ప్రవీణ్ లు నాగలక్ష్మిని దుస్సాలువాతో సత్కరించి, అభినందించారు.

## ఎన్ఈసిలో ఘనంగా నేషనల్ మాథెమాటిక్స్ దినోత్సవం

నరసరావుపేట టౌన్ డిసెంబర్ 22 ప్రభాతవార్త ::స్థానిక నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 138వ జయంతిని పురస్కరించుకొని నేషనల్ మాథెమాటిక్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, వైస్ చైర్మన్ ఎం. చక్రవర్తి, సెక్రటరీ ఎం. రమేష్ బాబు, ప్రిన్సిపాల్




ప్రొఫెసర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. సునీల్, ఫస్ట్ ఇయర్ ఇంఛార్జ్ డాక్టర్. షేక్ మొహిద్దీన్ షా, ఏఓ, ఏఏఓ, వివిధ విభాగాధిపతులు, గణిత అధ్యాపకులు పాల్గొని రామానుజన్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. నేటి తరం విద్యార్థులు రామానుజన్ నుండి స్ఫూర్తి పొంది గణితంలో వారి ప్రావీణ్యాన్ని మెరుగుపర్చుకోవాలని సూచించారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు: కొమ్మాలపాటి



నరసరావుపేట,డిసెంబర్ 22 ప్రభాతవార్త ::పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా నాకు అవకాశం కల్పించి పల్నాడు ప్రజలకు 20 నెలలు పాటు సేవ చేసే అవకాశాన్నిచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడుకు హృదయ పూర్వక ధన్యవాదముల ని కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. నారా చంద్రబాబు గారి లక్ష ్య సాధనకు, నారా లోకేశ్ నాయకత్వంలో అనునిత్యం ప్రజా సేవే నాకు ప్రథమ ప్రాధాన్యం అన్నా రు. పల్నాడు జిల్లాలో 20 నెలలు పాటు సహకరించిన పార్టీ ఇంచార్జిలు, శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, పల్నాడు జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులకు, అనుబంధ విభాగాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులైన కార్యకర్తలకు, బడుగు బలహీన దళిత శ్రామిక కర్షక వర్గాల నాయకులకు, అధికారులకు, అభిమానులకు పేరు పేరున హృదయ పూర్వక ధన్యవాదములు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.గత సార్వత్రిక ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా పసుపు జెండా ఎగరవేసే మహా యాగంలో నాకు సహకరించిన మిత్రులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలన్నా రు. వారితోపాటు నన్ను ఆదరించిన పల్నాడు ప్రజలకు ధన్యవాదములు అని కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు.

## బంగారు వర్తక వ్యాపారులకు అవగాహన సదస్సు



నరసరావుపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త: : జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక సత్తెనపల్లి రోడ్డులోని విజయ్ కళ్యాణ మండపంలో పట్టణంలోని సోమవారం బంగారు వార్తక వ్యాపారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో తూనికలు కొలతలు శాఖ జాయింట్ కంట్రోలర్ ఎం.ఎన్.ఎస్ మాధురి, అసిస్టెంట్ కంట్రోలర్ జీఎస్ సునీల్ రాజు పాల్గొని పలు సూచనలు చేశారు. జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వారం రోజులపాటు వినియోగదారులకు వివిధ ట్రేడ్స్ పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అందులో భాగంగా నరసరావుపేట బులియన్ మర్చంట్ వారికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. బంగారం వస్తువులు అమ్మేటప్పుడు వర్తకులు పాటించాల్సిన నియమాలను, కస్టమర్ నష్టపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బిల్స్ ఏవిధంగా జెనరేట్ చేయాలనే తదితర విషయాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బులియన్ మర్చంట్ అధ్యక్షులు కపలవాయి విజయకుమార్, ది నరసరావుపేట బంగారం వెండి వర్తక సంఘం అధ్యక్షులు గొడవర్తి చంద్రశేఖరరావు, సెక్రటరీ కాపులపల్లి ఆదిరెడ్డి, ట్రెజరర్ దేసు రజిని కుమార్, నరసరావుపేటలోని బంగారు షాపుల యజమానులు పాల్గొన్నారు.

## కేరిడ్జ్ స్కూల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నరసరావుపేట టౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త : : స్థానిక కేరిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలను సోమవారం ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ జి. బర్నబాస్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో క్రిస్మస్ చెట్లు, నక్షత్రాలు, క్రిస్మస్ గంటలు, రంగురంగుల అలంకరణలతో సుందరంగా అలంకరించారు. క్రిస్మస్ ప్రాముఖ్యతను తెలియజేసేలా చిన్నారులు ప్రదర్శించిన నాటికలు, ప్రసంగాలు, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. సాంటా క్లాజ్ రాకతో చిన్నారులు ఎంతో ఆనందించారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఐక్యత, కరుణ, స్నేహభావం సమాజ పురోగతికి అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కోమటనేని నాసరయ్య, క్యాంపస్ ఇన్చార్జ్ కోట బాపూజీ, అకాడమిక్ ఆఫీసర్ టి. విజయరాజు, ఉపాధ్యాయులు, శుభమిత్ర, ఎం. అన్నపూర్ణ, జయరాజు, విద్యార్థులు వారి



తల్లిదండ్రులు పాల్గొన్నారు. రామానుజన్ జయంతి.. కేరిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్లో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రామానుజన్ జీవితంపై ప్రసంగాలు చేసి, గణిత ప్రదర్శనలు చేశారు. రామానుజన్ సూత్రాలు, సంఖ్యలపై ఆయన చేసిన విశేష కృషిని వివరించారు.ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ జి. బర్నబాస్, చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు, డైరెక్టర్ కోమటనేని నసరయ్య, క్యాంపస్ ఇన్చార్జ్ కోట బాపూజీ, మరియు అకాడమిక్ ఆఫీసర్ టి. విజయరాజులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## ముగిసిన ఏ.ఎం.రెడ్డి ఫార్మసీ కళాశాల క్రీడోత్సవాలు


రొంపిచర్ల,డిసెంబర్ 22 ప్రభాతవార్త : :నరసరావుపేట మండలం పెట్లూరివారిపాలెం గ్రామంలోని ఏ.ఎం. రెడ్డి స్మారక ఫార్మసీ కళాశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న క్రీడోత్సవాలు సోమవారం ముగిసాయి. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ క్రీడోత్సవాల ద్వారా విద్యార్థులలో నూతన ఉత్తేజాన్ని మరియు క్రీడాస్ఫూర్తిని నింపాయన్నారు. రానున్న రోజుల్లో ఇటువంటి క్రీడోత్సవాలను మరెన్నో ఏ.ఎం. రెడ్డి విద్యాసంస్థలు నిర్వహిస్తాయని తెలిపారు. కళాశాల



ప్రిన్సిపల్ డాక్టర్ పి. భార్గవ్ భూషణ్ రావు మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలల నుండి ఫార్మసీ కళాశాలల జట్లు ఏ.ఎం. రెడ్డి స్మారక ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన క్రీడోత్సవంలో పాల్గొన్న కళాశాలలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పోటీలలో పురుషుల విభాగంలో కబడ్డీలో ఏ.ఎం.రెడ్డి ఫార్మసీ కళాశాల, ఖోఖోలో ఏ.ఎం.రెడ్డి ఫార్మసీ కళాశాల, చెస్ పోటీలలో చేబ్రోలు హనుమయ్య కళాశాల, క్యారమ్స్ ఏ.ఎం. రెడ్డి కళాశాల జట్టు విజయం సాధించాయన్నారు. మహిళా క్రీడా పోటీలలో త్రోబాల్ విభాగంలో చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కళాశాల, ఖోఖోలో ఏ.ఎం.రెడ్డి ఫార్మసీ కళాశాల, చెస్ పోటీలలో ఏ.ఎం.రెడ్డి కళాశాల క్యారమ్స్ విభాగంలో చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కళాశాల జట్టు గెలుపొందాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీపీ ప్రసాద్‌ను సన్మానించిన జన సైనికులు

రొంపిచర్ల, డిసెంబర్ 22 ప్రభాతవార్త::పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు జిలానీ ఆధ్వర్యంలో ఏపీపీ ప్రసాద్ కు సన్మాన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. పల్నాడు జిల్లా 13 అదనపు స్పెషల్ జిల్లా కోర్టు ఏపీపీ గా నియామకం అయిన సందర్భంగా గుంటూరు జిల్లా జనసేన పార్టీ



కార్యదర్శి మల్లెపూల దుర్గా కుమారి, నరసరావుపేట జనసేన పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎస్.కె.అల్తాఫ్, ప్రధాన కార్యదర్శి ఆర్యే యాదవ్, వైస్ ప్రెసిడెంట్ చెన్నుపల్లి సాంబ, మండల యూత్ అధ్యక్షులు మిర్యాల సోమ సన్నాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఎస్ కే భాష, ఎస్.కె. కాజా, జాయింట్ సెక్రెటరీ నాగులు మీరా, తదితర జనసైనికులు, వీర మహిళలు వారిని కలిసి దుశ్శాలువా, పూల దండలతో సన్మానించారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఘనంగా ధనుర్మాస పూజలు

అచ్చంపేట డిసెంబర్ 22(ప్రభాత వార్త): సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో ధనుర్మాస పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా స్వామివారికి కూర్మ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు గుంటూరు సురేష్ కుమార్ స్వామివారికి ప్రత్యేక పూజా



కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ధనుర్మాస పూజా సంఘం అధ్యక్షులు పసుమర్తి నీలకంఠేశ్వరరావు, ట్రెజరర్ ఏలూరి పిచ్చయ్య ఆధ్వర్యంలో భక్తుల పూజా కార్యక్రమాల పర్యవేక్షణ జరిగింది. ఈ ధనుర్మాస పూజా కార్యక్రమాలు జనవరి 15 వరకు కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అవతారదారుడైన స్వామివారు ప్రతిరోజు గ్రామోత్సవం నిర్వహిస్తూ భక్తులను అనుగ్రహిస్తున్నారు. స్వామివారి దర్శనం చేసుకున్న భక్తులు స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## రామానుజన్ పుట్టిన రోజు వేడుక

ముప్పాళ్ళ, డిసెంబర్ 22 ప్రభాతవార్త: ముప్పాళ్ళ మండలం మెయిన్ రోడ్డు నందుగల మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల రెసిడెన్షియల్ పాఠశాల నందు ..హెల్ప్.. ..ఫౌండేషన్..(సత్తెనపల్లి) ఆధ్వర్యంలో మ్యాథ్స్ మాంత్రికుడు రామానుజన్



పుట్టినరోజు (జాతీయ గణిత దినోత్సవం)సందర్భంగా విద్యార్థులకు ప్రతిభా పరీక్ష నిర్వహించి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు, మరియు సర్టిఫికెట్లను.. అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముప్పాళ్ళ మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి ..అనిల్ కుమార్,, మండల విద్యాశాఖ అధికారి ..శ్రీనివాసరావు, ముప్పాళ్ళ మండల విద్యాశాఖ అధికారి ..రాఘవేంద్రరావు,., ప్రిన్సిపల్ ..లక్ష్మి ్య సునీత, హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్లబుల్లిబాబు.తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## పేదల వైద్యానికి భరోసా సీఎం సహాయ నిధి : చీఫ్ విప్ జీవీ , ఎంపీ లావు

వినుకొండ, డిసెంబర్ 22, ప్రభాతవార్త: పేద కుటుంబాల అత్యవసర వైద్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో భరోసాగా నిలుస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 48 మంది



లబ్ధిదారులకు, 28 లక్షలు 30 వేలు చెక్కులను సోమవారం తన కార్యాలయంలో చీఫ్ విప్ జీవీ , ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పంపిణీ చేశారు. వైద్య పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నియోజకవర్గంలో ఇప్పటికీ 1334 మందికి, 9.15 కోట్లు సీఎం సహాయని చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగిందని తెలిపారు. వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు నాయుడు అందించిన నిధులు, తమకు అందేలా కృషిచేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీకి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో,డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర యువతకు జగన్ క్షమాపణ చెప్పాలి

### ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వకుండా యువతను మోసం చేసిన జగన్
### 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.
### మెగా జాబ్ మేళా సభలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి, ఎంపీ లావు, మక్కెన


వినుకొండ, డిసెంబర్ 22, ప్రభాతవార్త: రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ బాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన మెగా జాబ్ మేళాకు నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ




సందర్భంగా జీవీ మాట్లాడుతూ రాష్ట్రానికి గొప్ప పరిశ్రమలను తీసుకువచ్చి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తున్నారని అన్నారు. ఇప్పటికీ 13 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారని, ఎనిమిది లక్షల కోట్లు ఇప్పటికీ గ్రౌండ్ జరిగిందన్నారు. తద్వారా రాష్ట్రంలో 16 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నట్లు తెలిపారు. ఐదేళ్ల వైసిపి పాలనలో యువతకు ఒక ఉద్యోగం కూడా ఇవ్వకుండా మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి యువతకు బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నాడు జగన్ రెడ్డి యువతను మభ్యపెట్టి ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వకుండా దగా చేశారు అన్నారు. ఐదేళ్ల పాలనలో జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. అందుకే వైసిపికి యువత తగిన విధంగా బుద్ధి చెప్పారని ఆయన ఎద్దేవ చేశారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వకపోగా గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాలను ప్రోత్సహించి యువత జీవితాలతో చలగాట మాడారన్నారు. కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న జాబ్ మేళా ను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగాలు రావడంలేదని నిరత్సాహపడకుండా యువకులు ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగాలు సంపాదించి జీవితాల్లో రాణించాలని కోరారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా మెగా జాబ్ మేళాలు నిర్వహించి వేలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోలన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకువచ్చి లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందన్నారు. ఎన్నికల ముందు యువతకిచ్చిన హామీ ప్రకారం మెగా డీఎస్సీ ని ఇచ్చి 16 వేలకు పైగా టీచర్ ఉద్యోగాలను కూటమి ప్రభుత్వం నియామకం చేయడం జరిగిందన్నారు. యువత పట్ల సీఎం చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, రాష్ట్రానికి లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చి పారిశ్రామికంగా అభివృద్ధి చేసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఆయన నిరంతర శ్రామికుడిలా పనిచేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కిన మల్లికార్జునరావు, నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కృషి పట్టుదల ఉంటే తప్పక రాణింపు

పెదకూరపాడు డిసెంబర్ 22 ప్రభాతవార్త.ఒక భారతీయుడు గణిత శాస్త్రజ్ఞుడు సంఖ్యా సిద్ధాంతంలో సుప్రసిద్ధుడు శ్రీనివాస రామానుజ అని శ్రీ వివేకానంద విద్యానికేతన్ ప్రిన్సిపాల్ శిరీష



అన్నారు. సోమవారం సుమారు 200 మంది విద్యార్థులతో గణిత శాస్త్ర ఎగ్జిబిషను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శిరీష మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరు శుద్ధ గణితంలో ఈయనకు శాస్త్రీయమైన శిక్షణ లేకపోయినా గణిత విశ్లేషణ, సంఖ్యా శాస్త్రం, అనంత శ్రేణులు, అవిరామ భిన్నాలు లాంటి గణిత విభాగాలలో విశేషమైన కృషి చేసిన వ్యక్తి రామానుజమని ఆమె అన్నారు. గణిత ఉపాధ్యాయులు తులసి కావ్య పద్మ నాగరాజు త్రివేణి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ నాగేశ్వరరావు జనార్ధనలు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళన కార్యక్రమం విజయవంతం


క్రోసూర్ధు డిసెంబర్ 22 ప్రభాతవార్త: పల్నాడు జిల్లా క్రోసూరు మండలం క్రోసూరు గ్రామంలో ఆదివారం సాయంత్రం శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయ ఆవరణలో హిందూ సమ్మేళన కార్యక్రమం అత్యంత శోభాయమానంగా నిర్వహించబడింది. క్రోసూరు హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి హిందూ బంధువులు భారీ సంఖ్యలో హాజరై ఘన విజయాన్ని చేకూర్చారు.ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా నెల్లూరు నుండి రాష్ట్రీయ స్వయం సేవక సంఘం (ఆర్ఎస్ఎస్) ఆంధ్రప్రదేశ్ ప్రాంత ప్రచార ప్రముఖ్ మాన్యశ్రీ బయ్యా వాసు పాల్గొన్నారు. సత్తెనపల్లి నుండి ప్రముఖ న్యాయవాది చలువాది చిన్న సత్యనారాయణ, క్రోసూరు గ్రామానికి చెందిన యోగా గురువు వెంకట నాగ గురుణధారావు , అందుకూరు నుండి వాసిరెడ్డి నాగమణి ముఖ్య అతిథులుగా




హాజరయ్యారు.కార్యక్రమంలో అధ్యాత్మిక గీతాలు, దేశభక్తి గీతాలాపనలు, కోలాటాలు, సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బయ్యా వాసు మాట్లాడుతూ హిందూ ధర్మం, సనాతన సంస్కృతి వైభవాన్ని విశదీకరించారు. అలాగేస్థాపన నుంచి 100 సంవత్సరాల కాలగమనంలో దేశానికి సంఘం అందించిన సేవలు, త్యాగాలు మరువలేనివని పేర్కొన్నారు.సంఘ్ ప్రతిపాదించిన పంచ పరివర్తన సూత్రాలను సమాజం ఆచరించడం వల్ల సామాజిక మనుగడ మరింత బలపడుతుందని, అవి రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని తెలిపారు.ఈ హిందూ సమ్మేళన కార్యక్రమంలో ఆధ్యాత్మిక వేత్తలు, గురుస్వాములు,కళాకారులు, హిందూ బంధువులు కలిపి సుమారు 750 మంది పాల్గొని కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో విజయవంతం చేశారు.

## "అంతా మా ఇష్టం" అంటున్న తాడువాయి-గింజపల్లి పడవ పాటదారులు!

అచ్చంపేట, డిసెంబర్ 21(ప్రభాతవార్త: అచ్చంపేట మండలంలో ఫిట్నెస్ సర్టిఫికెట్ లేకుండానే పడవలు నడుస్తున్న విషయం అధికారులకు తెలిసే ఉంది. అయినా తెలిసీ తెలియనట్లుగా వదిలేసిన తీరుపై తాడువాయి, గింజపల్లి ప్రాంతాల్లో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. డబ్బులు ఇస్తే ఏ



పనైనా సాఫీగా సాగుతుందన్న ధైర్యంతో, "అంతా మా ఇష్టమే" అంటూ పడవలు నడుపుతున్నామని పాటదారులు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఊరంతా మాట్లాడుకుని, అందరం కలిసే పడవలు నడుపుతున్నామని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నా ప్రజలే గుంపులు గుంపులుగా వచ్చి ఎక్కుతుంటే తమకు బాధ్యత లేదన్న నిరక్ష ్య ధోరణి ప్రదర్శిస్తున్నారు. ప్రతి పడవకు తప్పనిసరిగా ఉండాల్సిన ఫిట్నెస్ సర్టిఫికెట్ ఒక్క పడవకూ లేదన్న విషయం తెలిసినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది.

## పేదల వైద్యానికి 'కూటమి' ప్రభుత్వం పెద్దపీట: కన్నా

సత్తెనపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం వైద్యానికి పెద్దపీట వేస్తుందని, ఈ క్రమంలో క్షేత్రస్థాయి ప్రభుత్వంలో జరిగే జీవోల అమలు.పని తీరు ఎలా ఉందో తెలుసుకునేందుకు సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ సభ్యులు సత్తెనపల్లి శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ




సోమవారం విశాఖలో పర్యటించారు. విశాఖపట్నం సంబంధించి జిల్లా కలెక్టర్ గారు. మరియు వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని వారికి సూచించారు

## 'పరివర్తన'లో ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

సత్తెనపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త: పరివర్తనలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గుంటూరు నగర మాజీ మేయర్, టీడీపీ రాష్ట్రనాయకుడు కన్నా నాగరాజు, రాష్ట్ర భట్రాజు కార్పొరేషన్ చైర్మెన్ సరికొండ వెంకటేశ్వరరాజు రాష్ట్ర పార్టీ



కార్యనిర్వహణ కార్యదర్శి యెల్లినేడి రామస్వామి, దరువురి నాగేశ్వరావు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి చోట శ్రీను రాష్ట్ర రైతు కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ మస్తాన్ వలి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ మక్కపాటి రామచంద్ర రావు, ఆశీర్వాదం నియోజకవర్గ తెలుగుయుత అధ్యక్షుడు మక్కపాటి రవిచంద్ర జాన్ బాబు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు తోట అంబికా టౌన్ మహిళా అధ్యక్షురాలు కందిమళ్ల రజిని నియోజకవర్గ వివిధ హోదాలో ఉన్న నాయకులు అభిమానులు పాల్గొన్నారు

## భీమిలి ఎమ్మెల్యే 'గంటా'ను కలిసిన ఎమ్మెల్యే 'కన్నా'



సత్తెనపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త: విశాఖపట్నం నందు శ్రీ సింహాచల వరాహ లక్ష్మీనరసింహ సింహాద్రి అప్పన్న స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి. అనంతరం భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసిన.సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ.

## షారోను సెమీక్రిస్మస్

సత్తెనపల్లి డిసెంబర్ 22, ప్రభాతవార్త: స్థానిక షారోను చర్చిలో సెమీక్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వేడుకల్లో లోక్‌జనశక్తి పార్టీ (లామ్‌విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షుడు,న్యాయవాది జొన్నలగడ్డ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## సత్తెనపల్లి కళాకారులకు సత్కారం

సత్తెనపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త: సరిగమ పాడుతా హాయిగా రాష్ట్రస్థాయి పాటలు పోటీలను ఈనెల 21న ఆకివీడు లో ఘనంగా నిర్వహించారు. 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సత్తెనపల్లి చైతన్య కళా స్రవంతి ప్రధాన కార్యదర్శి గుండవరపు అమర్ నాథ్ సరిగమ పురస్కారానికి



ఎంపిక చేయటం జరిగింది. ఆ కార్యక్రమానికి హాజరు కాలేదు. ఆ అవార్డును 26 వార్షికోత్సవ సందర్భంగా ఆ సరిగమ పురస్కారాన్ని 22.12.2025 ఆదివారం అందజేయడం జరిగింది. వారితోపాటు చైతన్య కళా స్రవంతి వివిధ పదవులు నిర్వహిస్తున్న చైతన్య కళా స్రవంతి ఉపాధ్యక్షులు గంతా శ్రీనివాస్ కు చైతన్య కళా స్రవంతి సహాయ కార్యదర్శి కల్లూరి నాగ బ్రహ్మాచారి కి సత్కారం జరిగింది..బుద్దాల వెంకట రామారావు అధ్యక్షులు బి.వి.ఆర్ కళా కేంద్రం తాడేపల్లిగూడెం వారి సారాజ్యంలో సత్కరించటం జరిగింది... ఈ కార్యక్రమంలో సరిగమ కళాపరిషత్ ఆకివీడు వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్. కోటేశ్వరరావు కళా సంస్థ కార్యవర్గం పాల్గొన్నారు. ఒకేరోజు సత్తెనపల్లికి చెందిన ముగ్గురు కళాకారులకు ఒకరికి అవార్డు ఇద్దరు సత్కారం జరగటం సత్తెనపల్లి కళాకారులకు గర్వకారణం అని కళాకారులు కళా సంస్థల అధ్యక్షులు కార్యదర్శులు వారికి అభినందనలు తెలిపారు.

## రేషన్ దుకాణం విషయంలో ఘర్షణ

మాచర్ల, డిసెంబరు 22 ప్రభాతవార్త: దుర్గి మండలం పోలేపల్లి గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. అదే గ్రామానికి చెందిన ఎండూరి రాజేష్ టీడీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రేషన్



డీలర్‌గా పనిచేస్తున్నాడు. రాజేష్‌కు మరో నెల గడువు ఉండగానే అదే గ్రామానికి చెందిన బీసీ పెరిక కులస్థుడైన ఆ గ్రామంలో పెత్తనం చేసే బూసాని నాగరాజు అనే వ్యక్తి షాపును కైవసం చేసుకోవాలనే ఉద్దేశంతో ఆ షాపు ఎస్సీలది కనుక అతనికి సన్నిహితంగా ఉండే ఎస్సీ కులానికి చెందిన గంగవరపు జానయ్య అనే వ్యక్తిని అడ్డం పెట్టుకొని అతనితో జనవరి రేషన్‌కు డీడీ కట్టించాడు. ఈ విషయం రాజేష్‌కు తెలియగానే వారిని ప్రశ్నించాడు. దీంతో ఆదివారం రాత్రి గ్రామంలోని చర్చి వద్ద మాట్లాడుకుందాం రమ్మని చెప్పి పథకం ప్రకారం నాగరాజు తన కులానికి చెందిన సుమారు 30 మందితో వచ్చి కులం పేరుతో దూషిస్తూ, చంపుతామని కర్రలు, ఘూతాల బరిసెలు, కొడవళ్లతో దాడి చేశారు. ఈ దాడిలో ఎండూరి రాజేష్‌తోపాటు అతని సోదరుడైన సురేష్‌కు, అతని మేనల్లుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఆ సమయంలో అక్కడ ఉన్న ఎస్సీ మహిళలను సైతం పరుష పదజాలంతో అసభ్యకరంగా దూషిస్తూ మిమ్మల్ని చంపుతామని బెదిరించడంతో వారు కాళ్లవేళ్లా పడి బతిమిలాడుకున్నారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. దుర్గి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మాచర్ల మండల సర్వేయరుగా శ్రీనివాసరావు

మాచర్ల, డిసెంబరు 22 ప్రభాతవార్త: మాచర్ల మండల సర్వేయరుగా సీహెచ్ శ్రీనివాసరావు నియమితులైనట్లు తహశీల్దారు కిరణ్‌కుమార్ సోమవారం తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ సర్వే, సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డ్సు అధికారి ఉత్తర్వుల మేరకు అచ్చంపేట మండల సర్వేయరుగా పనిచేస్తున్న శ్రీనివాసరావును మాచర్ల మండల సర్వేయరుగా నయమిస్తూ ఉత్తర్వులు జారీ



చేశారు. ఈ మేరకు బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావును తహశీల్దారు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది అభినందించారు.

## అడిగొప్పలలో జంట హత్యల కలకలం





మాచర్ల, డిసెంబరు 22 ప్రభాతవార్త: దుర్గి మండలం అడిగొప్పల గ్రామంలో బొడ్రాయి దగ్గర ఒకరిని, అడిగొప్పల అమ్మవారి గుడి ప్రాంగణం వాటర్ ప్లాంటులో మరొకరిని వేట కొడవళ్లతో నరికి చంపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్త హనుమంతు (31) బొడ్రాయి దగ్గర హత్యకు గురయ్యాడు. అడిగొప్పల అమ్మవారి గుడి దగ్గర వాటర్ ప్లాంటులో కొత్త శ్రీరామమూర్తి (35) చనిపోయి ఉన్నట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని హత్యల గురించి వాకబు చేశారు. ఈ హత్యలో నియోజకవర్గంలో కలకలం సృష్టించాయి. ఇద్దరూ అన్నదమ్ములు కావడంతో ఈ హత్యలు వ్యక్తిగతమా, రాజకీయమా, ఆధిపత్య పోరు కోసమా అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు. క్లూస్‌టీమ్‌ను రప్పించి ఆధారాలు సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గత కొన్ని నెలలుగా గ్రామంలో నెలకొన్న పరిస్థితులను ఆరాతీసి, గ్రామంలో పికెట్ ఏర్పాటు చేశారు.

## లోకరక్షకుడు యేసుక్రీస్తు: సీఐ వెంకటరమణ



మాచర్ల, డిసెంబరు 22 ప్రభాతవార్త: లోకరక్షకుడు యేసుక్రీస్తు చూపిన ప్రేమ, కరుణ క్షమాగుణాలే మానవాళికి దిక్సూచీ అని సీఐ వెంకటరమణ అన్నారు. మాచర్ల మండలం కొత్తూరులోని లూథరన్ చర్చిలో ఆదివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా సీఐ వెంకటరమణ హాజరై కేకు కట్ చేసిన అనంతరం క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు సందేశాన్ని ప్రతిఒక్కరూ ఆచరించాలన్నారు.

## ఆనందోత్సాహాలతో సంబరాలు

గురజాల, డిసెంబరు 22 ప్రభాతవార్త: గురజాల నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం సోమవారం నగర పంచాయతీ కార్యాలయంలో జరుగగా గురజాల నగర పంచాయతీ నుంచి జంగమహేశ్వరపురం విడిపోవడానికి అనుకూలంగా ఓటింగ్ రావడంతో గురజాల పట్టణంలో టీడీపీ, జనసేన కార్యకర్తలు ఆనందోత్సాహాలతో బాణా సంచాలు కాల్చారు. జై తెలుగు దేశం జై యరపతినేని నాయకత్వం



వర్ధిల్లాలి అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. మా గ్రామం మేమే పరిపాలించుకుంటాం, మాకు ఎవరూ వద్దు అంటూ పంచాయతీ కార్యాలయం ముందు బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, పట్టణ కన్వీనర్ ఆకుల పిచ్చయ్య గుప్తా, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి కటకం అంకారావు, శరమాల హనుమంతురావు, నవులూరి శ్రీరామ్మూర్తి, నేలవెల్లి బొల్లయ్య, శివనాగు, పోటు నాగేశ్వరరావు, చీతిరాల సుబ్బారావు, చిన్ని శ్రీనివాసరావు, తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు సొలస కిషోర్, టీడీపీ ఎస్సీ సెల్ నేత రాంబాబు, దావీదు, చలంరాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా చెరుకుపల్లిలో వ్యాపారస్తులకు అవగాహన

చెరుకుపల్లి ,డిసెంబర్ 22, ప్రభాతవార్త : నగలు దుకాణాల్లో తూనికలు, కొలతలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా ఉండాలని అసిస్టెంట్ కంట్రోలర్ పి లిల్లీ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన చెరుకుపల్లి సంత బజారు ఆర్యవైశ్య కల్యాణ మండపంలో వ్యాపారుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా ఈనెల 18వ తేదీ నుండి 24వ తేదీ వరకు రోజుకు ఒక విభాగంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఇన్స్పెక్టర్ బి రామదాసు అన్నారు. షాపింగ్ మాల్స్, రైల్వే బస్టాండ్ క్యాంటీన్లు, కిరాణా



ఆయిల్ మిల్స్, సంతలు ,పెట్రోల్ బంకులు, తదితర విభాగాలపై అవగాహన కల్పిస్తున్నట్లు మరో అధికారి కే నాగేశ్వరావు తెలిపారు . గోల్డ్ విక్రయ షాపుల్లో తూనికలు కొలతలు ఎప్పటికప్పుడు ప్రభుత్వ అనుమతి ధ్రువీకరణ పత్రాలతో కలిగి ఉండాలని, వినియోగదారునికి నగదు చెల్లింపు రసీదు స్పష్టంగా ఉండాలని, కొనుగోలు అమ్మకాలు సంబంధించి వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసుకొని ఉండాలని తెలిపినట్లు ఆయా అధికారులు తెలిపారు. ఇదిలా ఉంటే వినియోగదారుల అవగాహన సదస్సులు అంటే ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఉండాలే కానీ కేవలం నగలు విక్రయ వ్యాపారస్తులకు మాత్రమే అవగాహన కల్పించడమేమిటి...? అంటే నగలు విక్రయించే వ్యాపారులు అవగాహన లేకుండా అంత పెద్ద వ్యాపారాలు నిర్వహిస్తున్నారా....? అని వినియోగదారులు వ్యక్తం చేస్తున్నారు. వినియోగదారుల అవగాహన కార్యక్రమం అంటేనే పదిమందికి తెలిసే విధంగా ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహించమని సూచించిన ప్పటికీ అధికారులు ప్రజానీకానికి ఏ విధమైన సమాచారం లేకుండా కేవలం వ్యాపారస్తుల వరకు మాత్రమే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల వినియోగదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అది కూడా సత్రంలో రెండవ అంతస్థులో నామమాత్రంగా కొద్దిసేపు మాత్రమే నిర్వహించి ముగించటం విశేషం. ఈ విధంగా చడీ చప్పుడు లేకుండా వ్యాపారస్తులకు మాత్రమే అవగాహన కార్యక్రమాలు పేరుతో ముగించేస్తే ఇక సామాన్య వినియోగదారులకి ప్రభుత్వ నియమ నిబంధనల పైన అవగాహన ఏమాత్రం కలుగుతుందని మహిళా వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. ఎందుకంటే ముఖ్యంగా బంగారం కొనుగోలు చేసేది నోటికి 90 శాతం మంది మహిళలే కావున. రోజురోజుకు బంగారం కొనుగోలు విక్రయాలు పెరుగుతున్న కొద్దీ వినియోగ దారులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారుల పైన ఎంతైనా ఉంది. ఇటువంటి కార్యక్రమాలను బహిరంగంగా నిర్వహిస్తే ఎంతోమంది వినియోగదారులకు మేలు చేకూరుతుందని, అవగాహన కలిగి నాణ్యమైన విక్రయాలను జరపటమే కాకుండా ప్రభుత్వానికి టాక్స్ రూపంలో ఆదాయం కూడా పెరుగు ఎందుకు దావతుపడుతుందని వినియోగ దారులు, విద్యావంతులు వ్యక్తం చేస్తున్నారు. ఇకముందైన జాతీయ స్థాయిలో జరిగే ఇటువంటి కార్యక్రమాలను ప్రజలందరికీ అవగాహన కలిగే విధంగా నిర్వహించాలని వినియోగదారులు కోరుతున్నారు. అంతేకాకుండా ఇంతటి విలువైన వ్యాపారాల్లో ఏమైనా అవకతవకలు జరిగితే ప్రభుత్వం దృష్టికి తక్షణమే తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకునే విధంగా టోల్ ఫ్రీ నెంబర్లను కూడా వినియోగదారులకు తెలియజేసినట్లు అవుతుందని ప్రజానీకం వ్యక్తం చేస్తుంది.

## హిందువులు ఐక్యత సాధించాలి

భట్టి ప్రోలు(రేపల్లె), డిసెంబరు 22, ప్రభాతవార్త:హిందువులలో ఐక్యతను సాధిస్తూ గడప లోపలే కులం గడప దాటితే హిందువులు అనే భావనతో వ్యవహరించాలని తాళ్ళాయపాలెం శైవ క్షేత్ర పీఠాధిపతి శివస్వామి అన్నారు.సోమవారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరాలు పూర్తయిన



సందర్భంగా భట్టిప్రోలు రథం సెంటరులో హిందూ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా శివస్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హిందూ ధర్మం విశిష్టతను తెలుసుకోవాలని కోరారు.గుంటూరు విభాగ్ ప్రచారక్ కార్యవాహక్ గోలి రామారావు మాట్లాడుతూ పంచ పరివర్తన ద్వారా కుటుంబ వ్యవస్థను రక్షించుకుంటూ పౌర హక్కులతో పాటు విధులు తెలుసుకుంటూ పర్యావరణ పరిరక్షణ చేసి భావితరాలకు మంచి సంస్కృతి సాంప్రదాయాలతో ముందుకు సాగాలన్నారు. పారాయణ,భజన సంకీర్తనలు, కోలాట ప్రదర్శనలు,కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, పొన్నపల్లిసత్యనారాయణ, వేల్పూరి శ్రీనివాస రావు,బండారు శ్రీనివాసరావు, బుర్లె అరుణకుమార్ ,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,తిరువీదుల బాలాజీ, వడమల వెంకటేశ్వరరావు,చింతల మురళీకృష్ణ, ఉదయభాస్కర్,మహిళా భక్తులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల నిర్వహణ ప్రశంసనీయం

**భట్టి ప్రోలు(రేపల్లె), డిసెంబరు 22, ప్రభాతవార్త:** క్రిస్మస్ సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని భట్టిప్రోలు ఎంపిడిఓ ఎస్.వెంకటరమణ అన్నారు.మండలంలోని పెదపులివర్రు పంచాయతీ శివారు అక్కివారిపాలెంలో సోమవారం పెంతుకొస్తు చర్చి ఫాస్టర్ గోలి అధ్యక్షతన సెమీ క్రిస్మస్ నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి భక్తి మార్గంలో పయనించాలన్నారు.30 మంది వితంతువులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఎంపిపి వెంకట లలితామల్లేశ్వరరావు,సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు మండలస్థాయి ఎస్‌పిఇఎల్ఎల్‌బి పరీక్ష పోటీలు

భట్టి ప్రోలు(రేపల్లె), డిసెంబరు 22, ప్రభాతవార్త:మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో భట్టి ప్రోలు మండలంలోని ఉన్నత పాఠశాలల



విద్యార్థులకు మండలస్థాయి ఎస్‌పిఇఎల్ఎల్‌బి పోటీలు నిర్వహించారు. తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలకు చెందిన షేక్ సమీరా(6వ తరగతి),కె.మమత(7వ తరగతి),కె.ఐశ్వర్య(8వ తరగతి),హర్షిణి(9వ తరగతి), డి.యామిని లత(10వ తరగతి)లు విజేతలుగా నిలిచారు. విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు.మండల విద్యాశాఖ అధికారి ఎన్.దేవరాజ్ విజేతలను అభినందించారు.ఈ కార్యక్రమంలో టిఎంరావు ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు వందలూరి రామకోటేశ్వరరావు,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.వి. సుబ్బారావు,పెదపులివర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది,మండల విద్యాశాఖ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాజేశ్వరి రామకృష్ణన్ ద్వితీయ వర్ధంతి

**నగరం,డిసెంబర్22,ప్రభాతవార్త:** విద్యతో సామాజాన్ని మర్గంలోకి శక్తి ఉందని శ్రీ వెలగపూడి రామకృష్ణ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి అన్నారు.సోమవారం స్థానిక శ్రీవెలగపూడి రామకృష్ణ కళాశాలలో రాజేశ్వరి రామకృష్ణన్ ద్వితీయ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాసేవామార్గ,మార్గదర్శకురాలైన రాజేశ్వరి రామకృష్ణన్ స్మరించుకునేందుకు ఇదిగొప్ప వేదికని తెలిపారు.1996లో శ్రీవెలగపూడి రామకృష్ణ కళాశాలను స్థాపించి ఎంతో మందికి విద్యను అందించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. విద్యపట్ల అంకితభావం ,సేవాభావం కలిగిన వ్యక్తి మనమధ్య లేకపోయిన వారి ఆశయాలు ,కలలు విద్యాసంస్థలో చదువుతున్న విద్యార్థుల ద్వారా శాశ్వతంగా నిలిచిపోతాయన్నరు. కళాశాల



ప్రిన్సిపల్ అనగానిహరికృష్ణ మాట్లాడుతూ నగరం చుట్టుప్రక్కల గ్రామాలు ప్రతిఒక్కరికి విద్యఅందిచాలనే ఉద్ధేశ్యంతో కళాశాలను స్థాపించి పేదల కుటుంబాలలో జ్యోతి వెలిగింపజేసిన వ్యక్తి రాజేశ్వరి రామకృష్ణన్ అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఆర్‌టిఈఐ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ నర్రా వెంకటకృష్ణ ప్రసాద్,కళాశాల ఆర్‌టిఈఐసొసైటీ ట్రెజరర్ గాజుల వెంకటేశ్వరరావు, పి.జయసిల్‌రావు,రిటైర్డ్ ప్రిన్సిపల్ పి.గోపిచంద్ స్వామి,రత్నరాజు,సురేష్‌బాబు, ప్రకాష్‌బాబు, కళాశాల సుపర్డెంట్ పి.అమరేష్,విద్యార్థులు పాల్గొన్నారు.

## సుమేధ లో ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం


**గుంటూరు విద్య డిసెంబరు 22 ప్రభాతవార్త :** స్థానిక ఎన్జీ జీవో ఎస్ కాలనీలోని సుమేధ హైస్కూల్లో సోమవారం జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా హై స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి గణితశాస్త్ర ఉపాధ్యాయులు బాబు, వేణుబాబు, దుర్గాదేవి, లావణ్య, ఎస్తేరు రాణిలను ఘనంగా సన్మానించి వారికి అభినందనలు తెలిపారు .కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు గణిత శాస్త్ర దినోత్సవాన్ని జరుపుకోవడానికి కారణాన్ని తెలియజేస్తూ శ్రీనివాస రామానుజన్ గొప్పతనం ఆయన గణిత శాస్త్ర అభివృద్ధికి చేసిన కృషి తదితర అంశాల గురించి చంద్రశేఖర్ రెడ్డి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల గణిత సూత్రాలు ప్రశ్నలతో సందడి చేశారు .గణిత శాస్త్ర అధ్యాపకులు ప్రసంగిస్తూ గణిత శాస్త్రము ప్రాముఖ్యతను గణిత శాస్త్రము యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాంబాబు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరిస్తాం : ఆర్డీఓ

రేపల్లె, డిసెంబరు 22, ప్రభాతవార్త:ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అందిన ఫిర్యాదులను



పరిశీలించి పరిష్కరిస్తామని రేపల్లె ఆర్డీఓ ఎన్.రామలక్ష్మి చెప్పారు.సోమవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజల నుంచి ఐదు అర్జీలు అందాయన్నారు.రేపల్లె పురపాలక సంఘానికి చెందిన కొలుసు నాగమ్మ డ్వాక్రా గూపులో తిరిగి చేర్చుకునేలా చర్యలు తీసుకోవాలని అర్జీ అందజేసినట్లు ఆర్డీఓ తెలిపారు.డ్వాక్రా గ్రూపు నుంచి తొలగించిన నేపథ్యంలో నాగమ్మ ఫిర్యాదు చేసినట్లు ఆర్డీఓ చెప్పారు.నగరం మండలం వెనిగళ్ళవారి పాలెంకు చెందిన చిలకా అనిల్‌బాబు ధూళిపూడి సౌత్ పంచాయతీ రహదారి ఆక్రమణలను తొలగించాలని ఫిర్యాదు సమర్పించారని ఆమె పేర్కొన్నారు.భట్టి ప్రోలు మండలంలోని పెదపులివర్రుకు చెందిన జొన్న శివలక్ష్మి తన భూమిని సర్వేచేసి హద్దులు ఏర్పాటు చేయించాలని అర్జీ అందజేసింది.అరవపల్లి గ్రామంలో తనకు ఉన్న భూమిని సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయించాలని రేపల్లె పురపాలక సంఘానికి చెందిన దామెర్ల శ్రీనివాసరావు ఫిర్యాదు సమర్పించారు.పిఎం కిసాన్ కార్డు ద్వారా బ్యాంకు రుణం ఇప్పించాలని రేపల్లె పురపాలక సంఘానికి చెందిన దాముల శ్రీనివాసరావు అర్జీ అందజేశారని రామలక్ష్మి వివరించారు.

## చేనేత కార్మికుల సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం విఫలం

**భట్టి ప్రోలు(రేపల్లె), డిసెంబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని చేనేత కార్మికులు, సహకార సంఘాల సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ విమర్శించారు.సోమవారం భట్టి ప్రోలులోని ఎఐటియుసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే చేనేత కార్మికుల,సహకార సంఘాల సమస్యలను పరిష్కరిస్తామని హామీనిచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. చేనేత సహకార సంఘాలకు అందాల్సిన రాయితీలకు సంబంధించి బకాయిలు పేరుకుపోతున్నాయని బాలాజీ గుర్తు చేశారు.చేనేత వృత్తి



రక్షణ కోసం కార్మికుల, సహకార సంఘాల సంక్షేమం కోసం జనవరి 4వ తేదీ రాష్ట్రవ్యాపిత రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవాడలో నిర్వహిస్తామని ఆయన చెప్పారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు కొడాలి రామకోటేశ్వరరావు, కె.వీరమోహన్‌రావు,ఎఐటియుసి నాయకుడు బండారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా"నేషనల్ అగ్రిటెక్ హ్యాకథాన్ 2025"

**గుంటూరు విద్య డిసెంబరు 22 ప్రభాతవార్త :** వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలతో విద్యార్థులు అన్నదాతకు అండగా నిలవాలని, ప్రతి ఇంటి నుండి ఒకరు వ్యవసాయ వృత్తిలో భాగస్వాములవ్వాలని కేంద్ర ప్రభుత్వ ।దితిళివితితిళిలీ ్ర।దీనితి అడిషనల్ సీ.ఈ.ఓ డా. తి.వి.తి. విజయ్ పేర్కొన్నారు. స్థానిక చౌదవరం లోని ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలోని ఎస్.టి.పి ఫౌండేషన్ఆధ్వర్యంలో, కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ ఆధారిత సంస్థల సహకారంతో, రెండు రోజుల పాటు జరగనున్న"నేషనల్ అగ్రిటెక్ హ్యాకథాన్-2025" సోమవారం నాడు ఘనంగా ప్రారంభమైంది. జాతీయస్థాయిలో జరుగుతున్న ఈ



కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 17 రాష్ట్రాల నుండి 66 జట్ల 200 మంది విద్యార్థులు పాల్గొని వ్యవసాయం, మత్స్య పరిశ్రమ, పశుపోషణ మరియు చిరుధాన్యాల రంగాల్లోని సవాళ్లకు సాంకేతిక పరిష్కార మార్గాలను సూచించారు. ఈ హ్యాకథాన్ లో విద్యార్థుల వ్యవసాయ రంగానికి సంబంధిబంచిన నూతన ఆవిష్కరణల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. తొలుత ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిధుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమ రెండవ రోజు రైతాంగ ప్రజానీకంతో భారీస్థాయిలో "కిసాన్ దివస్" వేడుకలు నిర్వహించనున్నట్లు కళాశాల సెక్రటరీ శ్రీ రాయపాటి గోపాలకృష్ణ మరియు ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్, అకడమిక్ ఆర్ డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి. శ్రీనివాస రావు, ఎన్. ।గితీ। ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డా. ఎమ్.వి.పి. చంద్రశేఖర్ రావు, సి ఈ ఓ డా. ఆర్. హఫీజ్ బాషా, ఇంక్యూబేషన్ మేనేజర్ డా. శోభా, భారత ప్రభుత్వ వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ,ప్రముఖ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆస్తిపన్ను మొండి బకాయిలను వెంటనే వసూలు చేయాలి : నగర కమిషనర్ పులి శ్రీనివాసులు


**గుంటూరు కార్పొరేషన్, డిసెంబర్ 22 ( ప్రభాతవార్త) :** నగరపాలక సంస్థకు ఆస్తి పన్ను మొండి బకాయిలు వెంటనే వసూలు చేయాలని, బకాయిలు చెల్లించని కమర్షియల్ భవనాలు, బహుళ అంతస్తుల, ఖాళీ స్థలాల పన్ను యజమానులకు నోటీసులు జారీ చేయాలని నగర కమిషనర్ ఫులి శ్రీనివాసులు ఆదేశించారు. కార్పొరేషన్ లోని కౌన్సిల్ సమావేశంలో ఆస్తి



పన్ను బకాయిల వసూళ్లకు సంబంధించి రెవిన్యూ విభాగం అధికారులతో వార్డు సచివాలయాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఆసుపన్ను వసూళ్లలో నిరక్ష్యంగా ఉన్న సంబంధిత డివిజన్లకు చెందిన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయాల వారిగా ఉన్న అసెస్మెంట్ల బకాయిల వివరాలు, రోజువారీ వసూళ్ల లక్ష్యాలను నిర్దేశించుకుని పెండింగ్ బకాయిలను వసూలు చేయాలని సూచించారు. అదేవిధంగా పన్ను బకాయిలకు సంబంధించి పురోగతి లేకుండా జీరో శాతం ఉన్న అడ్మిన్, కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అదనపు కమిషనర్ చల్ల ఓబులేసుకు సూచించారు. అలానే పన్ను బకాయిల వసూళ్లకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించేలా కార్పొరేషన్ లోని విభాగాల అధిపతులకు పర్యవేక్షణ విధులు కేటాయించాలని ఆదేశించారు. ఇప్పటికే రెండవ అర్ధ సంవత్సరం వచ్చినప్పటికీ ఆస్తి పన్ను, కుళాయిల పన్ను, వాటర్ మీటర్ చార్జీలు, ఖాళీ స్థలాల పన్నుల వసూళ్లలో అలసత్వం వహిస్తే ఎలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బకాయిదారులకు నోటీసు లు జారీ చేయడం, కుళాయిలు కట్ చేయడం, డ్రైనేజీ కనెక్షన్లు తొలగించడం, ఆఖరికి రెడ్ నోటీసులు ఇచ్చి ఆస్తులు సీజ్ చేయటం అంటివి చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా డిప్యూటీ కమిషనర్లు పన్ను వసూళ్లకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పర్యటించి మొండి బకాయిలు రాబట్టేందుకు దృష్టి సారించాలని ఆదేశించారు. రోజువారి పన్ను వసూళ్లకు సంబంధించి నివేదిక సమర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ సిహెచ్ శ్రీనివాస్, రెవిన్యూ అధికారులు రవి కిరణ్ రెడ్డి, మదన గోపాల్, రెహమాన్, సాధిక్ భాష, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## కళాబంధు రామరాజు లక్ష్మీశ్రీనివాస్ దంపతులకు కళాసంస్థలచే ఘన సన్మానం

**గుంటూరు కల్చరల్,డిసెంబరు 22,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని శ్రీవేంకటేశ్వం స్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై యువ కళావాహిని,కళావిపంచి,ఆరాధన ఆర్ట్స్ అకాడమీ,జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్,నటరత్న ఎన్టీఆర్ కళాపరిషత్ సంయుక్త నిర్వహణలో సినీనాటక కళాకారులు,రచయిత మీసాల లక్ష్మణ్‌చే మన తెలుగు పద్యాలు,అనంతరం డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు షష్ఠిపూర్తి,సన్మాన సభా కార్యక్రమం జరిగింది.ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్,గుమ్మడి గోపాలకృష్ణ,ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య,సభాధ్యక్షులుగా యువ కళావాహిని అధ్యక్షులు లంక లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్ రేరా సభ్యులు దామచర్ల శ్రీనివాసరావు అతిథులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యఅతిధి మాట్లాడుతూ డాక్టర్ రామరాజు లక్ష్మీశ్రీనివాస్ సమాజానికి సేవలు ఎనలేనివాన్నారు. కళారంగంలో కళాకారులను, కళాసంస్థలకు అండగా ఉంటూ స్నేహానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి అందరితో కలసి మెలసి జీవనాన్ని సాగిస్తూ తన 60వ షష్ఠిపూర్తి చేసుకుంటూ తన ఎదుగుదలకు అనుక్షణం కారణమైన లక్ష్మీశ్రీనివాస్ విశేష కృషి అన్నారు.అనంతరం డాక్టర్ రామరాజు



శ్రీనివాసరావు దంపతులను షష్ఠిపూర్తి సందర్భంగా అనేక సంస్థల వారు,ప్రముఖులు, ఆలయ పాలకమండలి వారు ఘనంగా సత్కరించారు. జి.మల్లికార్జున రావు, డి.తిరుమలేశ్వం రావు,నడింపల్లి వెంకటేశ్వరరావు,కార్యదర్శి వి.వి.రాఘవరెడ్డి పాల్గొన్నారు,.

## 2వ రోజు కొనసాగిన పల్స్‌పోలియో

వేమూరు డిసెంబర్ 22 (ప్రభాతవార్త) : వేమూరు మండల గ్రామాల్లో పోలియో చుక్కలు వేసే కార్యక్రమం రెండోరోజు వైద్య ఆరోగ్య సిబ్బంది కొనసాగించారు. చావలి గ్రామంలో సర్పంచ్ విష్ణుమొలకల శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ సోమరౌతు పద్దయ్యలు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలియో రహిత రాష్ట్రంగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందన్నారు. ఐదేళ్ళలోపు



## జాయింట్ కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ

**పొన్నూరు, డిసెంబర్ 22,ప్రభాతవార్త:** రాష్ట్రంలోకి కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, రైతు శ్రేయస్సే తమ ప్రభుత్వానికి ప్రాధాన్యమని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్



శ్రీవాస్తవను కలిసి విన్నవించారు. ధాన్యం కొనుగోళ్ళపై జాయింట్ కలెక్టర్‌తో మాట్లాడారు. దళారుల చేతికి ధాన్యం కొనుగోళ్ళు వెళ్లకుండా చూడాలని, రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలు తలెత్తినా, ఎటువంటి అవకతవకలకు పాల్పడినా నేరుగా తమ పార్టీ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని రైతులను ధూళిపాళ్ళ కోరారు. ఆ మేరకు సంబంధిత ప్రాంతాల వారీగా మొబైల్ నంబర్లను అధికారిక సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు.రైతులు ఏదైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే పరిష్కారం కోసం పెదకాకాని సెల్:9154243604, చేబ్రోలు-9154243605, పొన్నూరురూరల్ -9154243606, పొన్నూరు పట్టణం-9154243607కు తెలియజేయాలన్నారు. జాయింట్ కలెక్టర్‌ను కలిసినవారిలో నాయకులు బొర్రు రామారావు, అనంత లక్ష్మీ నారాయణ, మైలా వెంకటరామరాజు, వలివేటి మురళీకృష్ణ తదితరులున్నారు.

## కార్మికుల సమస్యలపై సిఐటియు పోరాటం

రేపల్లె, డిసెంబరు 22, ప్రభాతవార్త:కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించడంలో సిఐటియు ప్రణాళికాబద్ధంగా పోరాడుతున్నదని సిఐటియు బాపట్ల జిల్లా కోశాధికారి సిహెచ్.మణిలాల్ చెప్పారు.సోమవారం రేపల్లె మండలంలోని బేతపూడిలో సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ క్రిస్మస్ సందర్భంగా ఆటలు, నృత్యం, పాటలు, ముగ్గుల పోటీలను నిర్వహిం చారు.ఈ



సందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ డాక్టర్ రాహుల్ కుమార్ ఆర్థిక సహకారంతో సిఐటియు,ఎస్ఎఫ్ఐ,ఎఐడబ్ల్యుఎ,డివైఎఫ్ఐల ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించామన్నారు.నిత్యం పోరాటాలు నిర్వహించే సిఐటియు ఆధ్వర్యంలో జనవరి 4వ తేదీ విశాఖపట్నంలో బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.యువత చెడు మార్గాలకు వెళ్ళకుండా విద్యావంతులై జీవనోపాధికి సంబంధించి ఆసక్తిగల రంగాలలో ముందుకు సాగాలని మణిలాల్ తెలిపారు.వివిధ పోటీలలోని విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్య క్రమంలో డివైఎఫ్ఐ కార్యదర్శి కె.వి.లక్ష్మణరావు,డివైఎఫ్ఐ అధ్యక్షుడు సిహెచ్.ప్రకాష్,బి.నాగరాజు,జిల్లా అధ్యక్షురాలు కె.ఝాన్సీ,ఐద్వా నాయకులు సుదీప్తి,దానమ్మ, జె.ధర్మరాజు, కె.ఆశీర్వాదం,డి.అగస్టీన్,కె.రమేష్,సిహెచ్.దానియేలు,ఎస్ఎఫ్ఐ నాయకులు ఎం.సూర్య ప్రకాష్,వై.నవీన్,హేమనాగశ్రీ, భవాని తదితరులు పాల్గొన్నారు.

## అటల్‌జీ విగ్రహావిష్కరణను జయప్రదం చేయండి

**పెదనందిపాడు డిసెంబర్ 22 (ప్రభాతవార్త):** ఈ నెల 25 గురువారం రాజధాని అమరావతి, వెంకటపాలెం లో జరుగనుభ్నారతరత్న,మాజీ



ప్రధాని శ్రీఅటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జయప్రదం చేయాలనీ బీజేపీ రాష్ట్ర నాయకులు జంధ్యాల వేంకట రామలింగేశ్వరశాస్త్రీ పిలుపు నిచ్చారు .సోమవారం రాత్రి మండలం లోని వరగాని లో బీజేపీ మండల అధ్యక్షులు వెలగా గంగాధర రావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశం లో. రాష్ట్ర నాయకులు రామలింగేశ్వరశాస్త్రీ మాట్లాడుతూ "అటల్ జీ" శత జయంతి సందర్భంగారాష్ట్ర అధ్యక్షులు పి. వి. ఎన్.మాధవ్ అనంతపురం నుండి చేపట్టిన"అటల్ మోడీ" సుపరిపాలన బస్సు యాత్ర" డిసెంబర్ 25 తేదీన రాష్ట్ర రాజధాని అమరావతిలోని వెంకటపాలెం గ్రామమున రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన "స్మృతి వనం నందువారి విగ్రహావిష్కరణ తో ముగియనున్నది అని.ఈ సందర్భంగా జరుగు బహిరంగసభను విజయవంతం చేయాలి అని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బిజెపి అభిమానులు,పార్టీ కార్యకర్తలు,కూటమి నాయకులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు, సమావేశం లో మదమంచి మధుసూదన రావు, భీమినేని రవి, చెన్నుపాటి ఆనందరావు, సి.హెచ్. హరిబాబు, బొల్లేపల్లి బాజీ, వేజెండ్ల నరసింహారావు,పి.సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## అలుపెరగని ఉద్యమ నేత సాంబశివరావు

**గుంటూరు కల్చరల్,డిసెంబరు 22,ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుదీర్ఘకాలం పోస్టల్ అండ్ టెలిగ్రాఫ్స్ ,బిఎస్ఎన్ఎల్ కార్మిక ఉద్యోగ సంఘాల ఉద్యమాలకు నాయకత్వం వహించి రిటైరైన తర్వాత కూడా పెన్షనర్ల సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిన వి.సాంబశివరావు మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అవగాహన సంస్థ సంతాపం ప్రకటిస్తుంది.ఎక్కడ ఏ అభ్యుదయ,ప్రజా ఉద్యమం జరిగినా అందులో చివరి వరకు పాల్గొని, పాల్గొన్న వారందరికీ ఉత్తేజం, ఉత్సాహం కలిగించేలా మాట్లాడే సాంబశివరావును ఉద్యోగులు, పెన్షనర్స్, కార్మికులు ఎవరూ మర్చిపోలేరని అవగాహన సంస్థ జేజేలర్పిస్తుంది. సర్వీసులో ఉండగా



ఉద్యోగుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన సాంబశివరావు రిటైరైన తర్వాత ఆలిండియా బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ శాఖకు అధ్యక్షుడిగా పెన్షనర్ల సమస్యలపై విశేషంగా కృషిచేసి వామపక్ష యోధుడిగా గుర్తింపు పొందారని అవగాహన సంస్థ జేజేలు పలుకుతుంది.నగరంలో ఏ కార్యక్రమానికైనా సైకిల్ పై వచ్చే సాంబశివరావు గుంటూరు వాసులు గుండెల్లో నిలిచిపోతారని అవగాహన సంస్థ నివాళులర్పిస్తుంది.సాంబశివరావు స్వగృహానికి వెళ్ళి వారి మృతదేహానికి సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి,సంస్థ సీనియర్ సభ్యులు ఎన్.సదాశివమ్ తదితరులు నివాళులర్పించారు.

## శ్వాసకోశ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**గుంటూరు కల్చరల్,డిసెంబరు 22,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్యసభలో ప్రముఖ చెస్ట్ ఫిజిషియన్ డాక్టర్ పి.కాశీరామ్ ప్రదానవక్తగా పాల్గొని ప్రసంగించారు.ఊపిరితిత్తులు మన శరీరంలోని అన్ని అవయవాలకు ఆక్సిజన్ అందించే ముఖ్యమైన అవయవం అని,దీనికి సమస్య ఉత్పన్నమైతే శరీరంలోని మిగిలిన అవయవాలకు ఆక్సిజన్ సరిపడా అందక ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు.వాతావరణ కాలుష్య నివారణలో ప్రజలందరూ భాగస్వాములై పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ మొక్కలు పెంచుతూ వాతావరణ కాలుష్యాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాలన్నారు.యోగ,ప్రాణాయామం లాంటి వ్యాయామాలు చేస్తూ శ్వాసకోశ సమస్యలు తలెత్తకుండా ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చన్నారు.ఆరోగ్యసభకు హాజరైన వారు లేవనెత్తిన సందేహాలను డాక్టర్ కాశీరామ్ నివృత్తి చేశారు.ఆరోగ్యసభానంతరం డాక్టర్ కాశీరామ్‌ను అవగాహన సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు.సభకు టి.వి.సాయిరామ్ కోఆర్డినేటర్‌గా వ్యవహరించగా,విశ్రాంత ఎంపిడివో డి.వెంగళరావు,జన విజ్ఞానవేదిక నాయకులు సి.హెచ్.చలమారెడ్డి,ఆదిత్య హాస్పటల్ విఆర్వోలు షేక్ కరీముల్లా,నూరుల్ అహ్మద్‌లు పాల్గొని ప్రసంగించారు.



# శబరిమల ఆలయం చోరీ కేసు

## మరో ఇద్దరి అరెస్టు - రిమాండ్ రిపోర్ట్‌లో కీలక విషయాలు

**కొచ్చిన్, డిసెంబరు 22:** శబరిమల ఆలయం బంగారం చోరీ కేసులో సిట్ దర్యాప్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టిని అరెస్టు చేసిన సిట్ పోలీసులు, తాజాగా చెన్నైకి చెందిన స్మార్ట్ క్రియేషన్స్ సిఇఓ పంకజ్ భండారి, బళ్లారికి చెందిన ఆభరణాల వ్యాపారి గోవర్ధన్‌లను అరెస్ట్ చేసింది. కోలాం విజిలెన్స్ కోర్టులో నిందితులను హాజరుపరచగా, రిమాండ్‌కు తరలించారు. సిట్ పోలీసుల రిమాండ్ రిపోర్టులో శబరిమల ఆలయానికి చెందిన బంగారు దొంగతనం కేసులో నిందితుల ప్రమేయం, వారి ముఠా నెట్‌వర్క్‌కు సంబంధించిన కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నివేదిక ప్రకారం చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న స్మార్ట్ క్రియేషన్స్ సంస్థ సిఇఓ పంకజ్ భండారి, బళ్లారికి చెందిన ఆభరణాల వ్యాపారి గోవర్ధన్ ఈ దొంగతనంలో కీలక పాత్ర పోషించినట్లు తేలింది. కోలాం విజిలెన్స్ కోర్టులో సిట్ దాఖలు చేసిన రిమాండ్ రిపోర్టులో ఈ ఇద్దరూ ప్రధాన నిందితులకు సహకరించి నేరాన్ని దాచిపెట్టేందుకు తప్పుడు సాక్ష్యాలు ఇచ్చినట్లు పేర్కొంది. విచారణలో సేకరించిన ఆధారాల ఆధారంగా వీరిద్దరినీ అరెస్టు చేసినట్లు సిట్ వెల్లడించింది. ఈ కేసుకు అంతర్‌రాష్ట్ర సంబంధాలు ఉన్నాయని కూడా దర్యాప్తులో తేలింది. శబరిమల ఆలయ ద్వారపు ఫ్రేమ్, ద్వార పాలకుల విగ్రహాలపై ఉన్న బంగారు పూత పలకలను మరమ్మతుల పేరిట చెన్నైలోని స్మార్ట్ క్రియేషన్స్‌కు తరలించినట్లు సిట్ గుర్తించింది. అక్కడి నుంచి బంగారాన్ని వేరు చేసి, దాని ఒక భాగాన్ని బళ్లారి ఆభరణాల వ్యాపారికి విక్రయించినట్లు ఆధారాలు లభించాయి. ఇప్పటికే సిట్ బళ్లారి ఆభరణాల దుకాణం నుంచి సుమారు 400 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకుంది. ఇది దొంగతనంలో భాగమేనని అధికారులు చెబుతున్నారు. మిగిలిన బంగారాన్ని దాని ఆధ్యాత్మిక విలువ కారణంగా అధిక ధరకు విక్రయించి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. దర్యాప్తు సమయంలో గోవర్ధన్, ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి, పంకజ్ భండారి మధ్యవర్తిగా వ్యవహరించినట్లు సిట్ గుర్తించింది. ఆలయానికి చెందిన బంగారు పూత పలకల నుంచి సేకరించిన బంగారంలో సుమారు 100 గ్రాములను మరమ్మతుల పారితోషికం పేరిట స్మార్ట్ క్రియేషన్స్‌కు ఇచ్చినట్లు సమాచారం. ఆ బంగారం శబరిమలదేనని భండారికి తెలుసునని సిట్ తేల్చింది.

## దేశం వీడింది భయపడి కాదు..

# మారణహోమం ఆపడానికే

## : బంగ్లా మాజీ పిఎం హసీనా



ఢాకా, డిసెంబరు 22: బంగ్లాదేశ్‌లో కొనసాగుతోన్న ఉద్రిక్తతలపై ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా స్పందించారు. గత యేడాది దేశంలో జరిగిన మారణహోమాన్ని ఆపడానికే తాను దేశం వీడి భారత్‌కు వచ్చానని.. భయపడి కాదన్నారు. అయినప్పటికీ ఆ దేశంలో ఉద్రిక్తతలు చల్లారట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు. యూనస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బంగ్లాలో హింస పెరిగిపోయిందని.. ప్రభుత్వం బలహీనంగా మారిపోయిందని విమర్శించారు. అక్కడ చట్టాలు ఏమీ అమల్లో లేవని.. దేశంలో పాలన సరిగ్గా లేకపోతే అంతర్జాతీయంగా బంగ్లాదేశ్ పేరు దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు.అల్లర్లలో 25 యేళ్ల దీపూచంద్రదాస్ అనే మైనారిటీ యువకుడిని ఆందోళనకారులు దారుణంగా కొట్టి చంపి, నిప్పంటించడంపై హసీనా ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో మైనారిటీల భద్రతను కాపాడడంలో తాత్కాలిక ప్రభుత్వం విఫలమైందని ఈ ఘటనతో స్పష్టమైందని అన్నారు. యూనస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే భారత్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటోందని.. కానీ పైకి మాత్రం భారత్‌తో స్నేహం కోరుకుంటున్నట్లు బూటకపు మాటలు చెబుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి ఎన్ని తాత్కాలిక ప్రభుత్వాలు వచ్చినా భారత్–బంగ్లా మధ్య ఉన్న బంధాన్ని బలహీనపరచలేవన్నారు. యూనస్‌కు అండగా ఉన్న తీవ్రవాదులు దేశ ప్రజల మధ్య వైరాన్ని సృష్టిస్తున్నారని.. వారే తన కుటుంబాన్ని, తనను ప్రాణాల కోసం పారిపోయేలా చేశారని హసీనా ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతమైన ప్రభుత్వం దౌత్య కార్యకలాపాలను రక్షిస్తుందని.. వాటిని దెబ్బతీసే వారిపై చర్యలు తీసుకుంటుందన్నారు. కానీ అందుకు భిన్నంగా యూనస్ ప్రభుత్వం గూండాలకు మద్దతిస్తూ.. వారిని దేశ భక్తులుగా అభివర్ణిస్తోందని మండిపడ్డారు. తమ ప్రభుత్వ పాలనలో తీవ్రవాదులుగా గుర్తించి జైలులో పెట్టిన వారిని యూనస్ ప్రభుత్వం విడుదల చేసి, ప్రజా జీవితంలోకి అనుమతించిందని.. అందువల్లే బంగ్లాలో అల్లర్లు తీవ్రమవుతున్నాయన్నారు

# 27న సిడబ్ల్యూసి భేటీ

## - ఉపాధి హామీ, పార్టీ బలోపేతం, తాజా రాజకీయ పరిస్థితులే ప్రధాన అజెండా



**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** కాంగ్రెస్ పార్టీ అత్యున్నత నిర్ణయాత్మక విభాగం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యూసి) సమావేశం ఈ నెల 27న ఢిల్లీలోని ఎఐసిసి కార్యాలయంలో నిర్వహించనుంది. ఈ మేరకు సిడబ్ల్యూసి సభ్యులకు ఎఐసిసి సమాచారం అందించింది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎ) రద్దు చేసి, ఆ స్థానంలో విబి జి రామ్‌జి పథకాన్ని తీసుకువస్తున్న ప్రభుత్వ నిర్ణయంపై, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించడమే అజెండాగా ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. బీహార్ ఎన్నికల్లో ఓటమి తర్వాత జరుగుతున్న మొదటి సిడబ్ల్యూసి సమావేశం కావడం వల్ల దీనికి ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. అంతేకాదు, 2026లో జరగనున్న అసోం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, బంగాల్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ అనుసరించే వ్యూహంపై సిడబ్ల్యూసి సమావేశంలో చర్చించే అవకాశం ఉందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. సిడబ్ల్యూసి సమావేశంలో ఎంజిఎన్ఆర్ఇజిఎ రద్దు అంశంతో పాటు, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై కూడా సమాలోచనలు చేయనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి మోడీ ప్రభుత్వ తీరును నిరసిస్తూ దేశవ్యాప్త ఆందోళన చేపట్టే అంశాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ పరిశీలిస్తోందని సీనియర్ నాయకుడొకరు తెలిపారు.

# బిజెపికే అత్యధిక విరాళాలు

## 2024-25లో రూ.6654కోట్ల డొనేషన్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** భారతీయ జనతా పార్టీకి గత ఆర్థిక సంవత్సరంలో భారీ మొత్తంలో విరాళాలు సమకూరాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.6,654 కోట్లు ఆ పార్టీకి విరాళంగా అందినట్లు తెలుస్తోంది. సభ్యత్వం రికార్డుల ఆధారంగా ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ నిలిచింది. లోక్‌సభ ఎన్నికలు జరిగిన సంవత్సరంలో ఆ పార్టీకి గత ఏడాదితో పోలిస్తే 68 శాతం విరాళాలు పెరిగినట్లు ఎన్నికల సంఘం రిపోర్టులో తెలిసింది. ఈనెల 8వ తేదీన ఆ నివేదికను సమర్పించారు. ప్రస్తుతం ఈసీ వెబ్‌సైట్‌లో ఆ రిపోర్టు ఉన్నది. 20 వేల కన్నా ఎక్కువ విరాళం అందుకున్న పార్టీ వివరాలు మాత్రమే ఆ వెబ్‌సైట్‌లో వెల్లడించారు. ఆ నివేదిక ప్రకారం ఏప్రిల్ 1, 2024 నుంచి మార్చి 30, 2025 వరకు విరాళాలు ముట్టినట్లు తెలుస్తోంది. ఈ సమయంలోనే దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలతో పాటు అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఏపీ, ఒడిశా, జమ్మూకశ్మీర్, హర్యానా, జార్ఖండ్,మహారాష్ట్ర, ఢిల్లీ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించారు. 2023-2024 ఆర్థిక సంవత్సరంలో బీజేపీకి 3,967 కోట్లు విరాళంగా అందాయి. అయితే ఈసారి మాత్రం ఆ విరాళాలు 68 శాతం పెరిగినట్లు రిపోర్టులో తెలిపారు. బీజేపీకి వచ్చిన డోనేషన్లలో సుమారు 40 శాతం విరాళాలు ఎలక్టోరల్ ట్రస్టుల నుంచి వచ్చినట్లు తేల్చారు. ప్రూడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ రూ.2180 కోట్ల విరాళం అందజేయగా, ప్రోగ్రెసివ్ ఎలక్టోరల్ ట్రస్ట్ రూ.757 కోట్లు, న్యూ డెమోక్రాటిక్ ఎలక్టోరల్ ట్రస్టు 150 కోట్లు డోనేట్ చేశాయి. ఇక ఇతర ట్రస్టుల నుంచి సుమారు రూ.3112.5 కోట్లు బీజేపీకి విరాళంగా వచ్చినట్లు తెలిసింది. సీరం ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ ఇండియా సుమారు వంద కోట్లు విరాళం ఇచ్చింది. రుంగ్తా సన్స్ ప్రైవేటు సంస్థ 95 కోట్లు, వేదాంత 67 కోట్లు, మాక్రోటెక్ డెవలపర్స్ 65 కోట్ల, బజాజ్ గ్రూపు కంపెనీలు 65 కోట్ల, డిరైవ్ ఇన్వెస్టిమెంట్స్ సుమారు 50 కోట్లు విరాళం ఇచ్చాయి. మలాబార్ గోల్డ్ 10 కోట్లు, కళ్యాణ్ జ్వలర్స్ 15 కోట్లు, హీరో గ్రూపు 23 కోట్లు, దిలీప్ బిల్డ్‌ఐకాన్ గ్రూపు 29 కోట్లు, ఐటీసీ లిమిటెడ్ 35 కోట్లు, వేవ్ ఇండస్ట్రీస్ 6 కోట్లు, జిరోదా ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ 1.5 కోట్లు విరాళం అందజేశాయి. బీజేపీ నేతలు కూడా ఆ పార్టీకి భారీగా విరాళాలు అందజేశారు.

అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ 3 లక్షలు, మంత్రి పీయూష్ హజారికా 2.75 లక్షలు, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ లక్ష, ఒడిశా సీఎం మోహన్ చరన్ మాజీ 5 లక్షలు, ఇండోర్ మేయర్ భార్గవ లక్ష, ఆకాశ్ విజయవర్గియా లక్ష రూపాయలు విరాళం ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీకి మాత్రం భారీగా విరాళాలు తగ్గాయి. ఆ పార్టీకి 522.13 కోట్లు మాత్రమే విరాళాల రూపంలో వచ్చాయి. 2023-24 సీజన్‌లో 1129 కోట్లు అందుకున్న కాంగ్రెస్ పార్టీకి గత ఏడాది 43 శాతం తక్కువగా విరాళాలు అందాయి.

## భారత్ ముమ్మాటికీ హిందూ దేశమే..

## రాజ్యాంగ సవరణ అవసరంలేదు..

### ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్‌భగవత్



**కోల్‌కత్తా, డిసెంబరు 22:** సూర్యుడు తూర్పున ఉదయిస్తాడనేదానికి రాజ్యాంగం నుంచి ప్రత్యేకంగా ఆమోదం అవసరమాలాగే భారత్ హిందూ రాష్ట్రం అన్నది కూడా అంతే సత్యమని ఆరెస్సెస్ (రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్) చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. కోల్‌కతాలో జరిగిన ఒక సదస్సులో ఆయన మాట్లాడుతూ హిందూ రాష్ట్రం అనే భావనపై తన అభిప్రాయాలను ఆయన స్పష్టంగా వివరించారు. భారత్‌ను హిందూ రాష్ట్రంగా ప్రకటించేందుకు పార్లమెంటు రాజ్యాంగాన్ని సవరించాల్సిన అవసరం లేదని భగవత్ పేర్కొన్నారు. ఎవరు ఈ దేశాన్ని మాతృభూమిగా భావిస్తారో, ఎవరు ఇక్కడి సంస్కృతిని గౌరవిస్తారో అప్పటి వరకు భారత్ హిందూ రాష్ట్రమే. రాజ్యాంగంలో ఆ పదాన్ని చేర్చినా, చేర్చకపోయినా మాకు అది ముఖ్యం కాదు. ఎందుకంటే ఇది ఒక సత్యమని ఆయన పేర్కొన్నారు. అలాగే, పుట్టుకతో వచ్చే కుల వ్యవస్థ హిందుత్వ లక్షణం కాదని ఆయన గుర్తుచేశారు. సంఘ్ ముస్లిం వ్యతిరేక సంస్థ అనే ప్రచారాన్ని భగవత్ కొట్టిపారేశారు. ఆర్ఎస్ఎస్ పారదర్శకమైన సంస్థ. మాపై మీకు అనుమానం ఉంటే ఎప్పుడైనా వచ్చి చూడవచ్చు. మేము కేవలం హిందువులను సంఘటితం చేస్తాం, అంతమాత్రాన మేము ముస్లింలకు వ్యతిరేకం కాదని వివరించారు. హిందుత్వం అనేది ఒక సంకుచిత మతపరమైన గుర్తింపు కాదని, అది ఒక జీవన విధానమని ఆయన పునరుద్ఘాటించారు. బంగ్లాదేశ్‌లో మైనారిటీలైన హిందువులపై జరుగుతున్న దాడుల పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. హిందువులకు ఉన్న ఏకైక దేశం భారత్ మాత్రమే. బంగ్లాదేశ్‌లోని హిందువులు తమ రక్షణ కోసం ఐక్యంగా ఉండాలి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులంతా వారికి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. సహజీవన వ్యవస్థపై స్పందిస్తూ అది బాధ్యత నుంచి తప్పించుకోవడమేనని విమర్శించారు. వివాహ వ్యవస్థ అనేది కేవలం శారీరక తృప్తి కోసం మాత్రమే కాదని, అది సమాజానికి మూలమని చెప్పారు. దేశ జనాభాను సరిగ్గా నిర్వహించలేకపోయామని, 50 ఏళ్ల ప్రొజెక్టన్‌తో ప్రభుత్వం ఒక విధానాన్ని తీసుకురావాలని సూచించారు. డాక్టర్లు, నిపుణుల సలహా మేరకు ముగ్గురు పిల్లలు ఉంటే కుటుంబంలో అహం తగ్గుతుందని, ఆరోగ్యం బాగుంటుందని తనకు తెలిసిందని భగవత్ పేర్కొన్నారు.

## శబరిమల ఎయిర్‌పోర్టు నిర్మాణానికి బ్రేక్

### - భూసేకరణ నోటిఫికేషన్ రద్దు - కేరళ ప్రభుత్వంపై హైకోర్టు ఫైర్

**తిరువనంతపురం, డిసెంబరు 22:** శబరిమల గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణానికి తాత్కాలికంగా బ్రేక్ పడింది. భూసేకరణ కోసం కేరళ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను హైకోర్టు రద్దు చేసింది. అలాగే, సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ (ఎస్ఐఎ), నిపుణుల కమిటీ నివేదికల్లోనూ స్పష్టత లేదని పేర్కొంది. చట్టంలోని నిబంధనలను అతిక్రమించి అవసరానికి మించి భూసేకరణ చేస్తున్నట్లు గుర్తించిన హైకోర్టు, ఆ ప్రక్రియను రద్దు చేసింది. ఈ మేరకు జస్టిస్ జయచంద్రన్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలిచ్చింది. తిరువల్లకు చెందిన అయానా చారిటబుల్ సొసైటీ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ఈ మేరకు తీర్పును వెలువరించింది. ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అంత భూమి ఎందుకని.. విచారణ సందర్భంగా కోర్టు ప్రశ్నించింది.

భూసేకరణ చట్టం 2013 ప్రకారం ప్రాజెక్టుకు అవసరమైన కనిష్ట భూమిని మాత్రమే సేకరించాలని కోర్టు తెలిపింది. ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం కేరళ ప్రభుత్వం.. 2,570 ఎకరాలు సేకరించాలని భావించగా.. అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం భారీ విమానాలైన బోయింగ్ 777 వంటి వాటి కోసం 1,200 ఎకరాలు సరిపోతాయని పేర్కొంది. ప్రస్తుత నోటిఫికేషన్ రద్దు కావడంతో.. కేరళ ప్రభుత్వం భూసేకరణ ప్రక్రియను మళ్లీ ప్రారంభించాల్సిన పరిస్థితి నెలకొంది. విమానాశ్రయ ప్రాజెక్టు మరింత జాప్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి.

## హెచ్1బి వీసాదారులకు మరిన్ని చిక్కులు

# అపాయింట్‌మెంట్లు రీషెడ్యూల్

### వెట్టింగ్ పాలసీ, క్రిస్మస్ సెలవులతోనే వాయిదా

### అమెరికా కాన్సులేట్ అధికార ప్రతినిధి స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** హెచ్1బి వీసాదారులకు మరిన్ని చిక్కులు వచ్చాయి. సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీ, క్రిస్మస్ సెలవుల కారణంగా డిసెంబర్ 15 నుంచి 26 మధ్య అపాయింట్‌మెంట్లను వాయిదా పడ్డాయి. ఈ మేరకు అమెరికా కాన్సులర్ రీషెడ్యూల్ చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. దీంతో అమెరికా వర్క్ పర్మిట్ల రెన్యూవల్ కోసం ఇండియాకు వచ్చిన హెచ్1బీ వీసాదారులకు ఊహించని షాక్ తగిలింది. అపాయింట్‌మెంట్ తేదీ ముందే ఖరారు కావడంతో భారత్‌కు వచ్చిన రెండు మూడు రోజుల్లోనే పనైపోతే వెళ్లి పోదామని అనుకున్నారు. కానీ, వారి అపాయింట్‌మెంట్లు మార్చికి వాయిదా పడ్డాయి. వందలాది మంది భారత్‌లో చిక్కుకుపోవడంతో ఇమ్మిగ్రేషన్ లాయర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అపాయింట్‌మెంట్స్ రీషెడ్యూల్‌పై అమెరికా రాయబార కార్యాలయం అధికార ప్రతినిధి స్పందిస్తూ.. ఇప్పటికే స్టూడెంట్, ఎక్స్ఛేంజ్ వీసాదారులకు సంబంధించి ఎఫ్,ఎం, జే వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా అకౌంట్లను విదేశాంగశాఖ పరిశీలిస్తోందని చెప్పారు. తాజాగా, హెచ్1బి, హెచ్4 దరఖాస్తుదారులను కూడా ఇందులో చేర్చారని ఆయన పేర్కొన్నారు.



## ఆపరేషన్ సిందూర్‌లో మనకు దైవిక సాయమే అందింది!

### పాక్ సిడిఎస్ ఆసిమ్ మునీర్

**ఇస్లామాబాద్, డిసెంబరు 22:** ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌తో జరిగిన సైనిక ఘర్షణ గురించి పాకిస్థాన్ త్రివిధ దళాల అధిపతి, ఫీల్డ్ మార్షల్ అసీమ్ మునీర్ మాట్లాడుతూ భారత్‌తో జరిగిన సైనిక ఘర్షణలో తమకు దేవుడు నుంచి మంచి సహాయం అందిందని వ్యాఖ్యానించారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా మే 7న భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాకిస్థాన్ , పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడి అనంతరం ఇరు దేశాల మధ్య ఘర్షణ జరిగింది. నాలుగు రోజుల పాటు కొనసాగిన ఉద్రిక్తతలు చివరకు కాల్పుల విరమణ ఒప్పందంతో తగ్గుముఖం పట్టిన సంగతి తెలిసిందే. ఇస్లామాబాద్‌లో నాలుగు రోజుల పాటు జరిగే నేషనల్ ఉలేమా కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న జనరల్ అసీమ్ మునీర్ అఫ్గనిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వాన్ని ఉద్దేశించికూడా వివాదాస్పద వ్యాఖ్యలుచేసారు. పాకిస్థాన్ లేదా తెహ్రీక్ఇతాలిబన్ పాకిస్థాన్‌లలో ఎవరినో ఒకరిని ఎంచుకోవాలని తాలిబన్లను హెచ్చరించారు. దేశంలోకి చొరబడుతోన్న ఉగ్రవాదులలో ఎక్కువ మంది అఫ్గన్ జాతీయులేనని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో మునీర్ ఖురాన్‌లోని కొన్ని వాక్యాలను పఠిస్తూ భారత్‌తో జరిగిన సైనిక సంఘర్షణ గురించి ప్రస్తావించారు. పాకిస్థాన్ సైన్యం భారత్‌తో పోరాడుతున్నప్పుడు దేవుడి సాయం పొందిందని పాక్ డిఫెన్స్ స్టాఫ్ చీఫ్ మునీర్ అన్నారు. మేము దానిని అనుభవించాం అని మునీర్ అన్నారు.

పాకిస్థాన్ ఏర్పాటును 1,400 సంవత్సరాల కిందట అరబ్ ప్రాంతంలో (నేటి సౌదీ అరేబియా) ప్రవక్త స్థాపించిన రాజ్యంతో మునీర్ పోల్చారు. ప్రపంచంలో 57 ఇస్లామిక్ దేశాలు ఉన్నాయని, వాటిలో హరమైన్ షరీఫైన్(మక్కా, మదీనా) సంరక్షకులుగా ఉండటం దేవుడు మాకు ఇచ్చిన గౌరవమని పాక్ త్రివిధ దళాధిపతి పేర్కొన్నారు. టీటీపీ లోకి వస్తున్న వారిలో 70 శాతం మంది అఫ్గన్ జాతీయులేనని ఆయన ఆరోపించారు.

అఫ్గనిస్థాన్ మన పాకిస్థానీ పిల్లల రక్తాన్ని చిందించడం లేదా అని అతడు ప్రశ్నించారు. ఈ క్రమంలో పాకిస్థాన్ లేదా టీటీపీలో ఎవరో ఒకరిని తాలిబన్లు ఎంచుకోవాలని ఆయన పునరుద్ఘాటించారు.

## సంక్షిప్తంగా..

### బంగ్లాదేశ్‌లో మరో విద్యార్థి నాయకుడిపై హత్యాయత్నం



**ఢాకా, డిసెంబర్ 22:** భారత వ్యతిరేకి, ఇంకిలాబ్ మోంచో నేత షరీఫ్ ఉస్మాన్ హాదీ హత్యతో బంగ్లాదేశ్‌లో హింసాత్మక ఆందోళనలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ పరిణామాల వేళ మరో విద్యార్థి నాయకుడిపై హత్యాయత్నం జరగడం కలకలం రేపుతోంది. బంగ్లాదేశ్ నేషనల్ సిటిజన్ పార్టీ సీనియర్ నేత మోతాలెబ్ సికదార్‌పై గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు. సోమవారం ఉదయం ఖులానా పట్టణంలోని సికదార్ నివాసం వద్దే ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో సికదార్ తల్లోకి తూటా దూసుకెళ్లడంతో ఎడమవైపు తీవ్ర గాయమైంది. అతడి మద్దతుదారులు వెంటనే ఆసుపత్రికి తరలించారు.

### కారుబాంబు దాడిలో రష్యా సైనిక జనరల్ మృతి

**మాస్కో, డిసెంబరు 22:** మాస్కోలో జరిగిన కారు బాంబు దాడిలో కీలక రష్యా సైనిక జనరల్ ఒకరు మృతి చెందారు. ఈ విషయాన్ని రష్యా దర్యాప్తు సంస్థ వెల్లడించింది. రష్యా సాయుధ దళాల జనరల్ స్టాఫ్‌కు చెందిన ఆపరేషనల్ ట్రైనింగ్ డైరెక్టర్ అధిపతి లెఫ్టినెంట్ జనరల్ ఫనిల్ సర్వరోవ్, బాంబు దాడి ఘటనలో తీవ్ర గాయాలు కావడంతో మరణించినట్లు ఆ సంస్థ తెలిపింది. ఆయన కారు కింద అమర్చిన పరికరం పేలడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. అపార్టుమెంట్ దగ్గర కారు పార్కింగ్ ప్రాంతంలో జరిగిన ఈ దాడి వెనుక ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ హస్తం ఉన్నట్లు రష్యా అధికారులు అనుమానిస్తున్నారు. ఆ దిశగా అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. గత మూడేళ్లుగా రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఈ యుద్ధాన్ని ఆపేందుకు వివిధ దేశాలు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఉద్రిక్తతలు మాత్రం తగ్గడం లేదు.

### సాంకేతిక లోపం: తిరిగి వచ్చిన ఎయిరిండియా విమానం




**న్యూఢిల్లీ, డిసెంబర్ 22:** గగనతలంలో ఎయిరిండియా విమానానికి అత్యవసర పరిస్థితి ఎదురైంది. సాంకేతికలోపం కారణంగా ఇంజిన్ ఆయిల్ ప్రెజర్ జీరోకి పడిపోయింది. ఢిల్లీ నుంచి ముంబయికి బయల్దేరిన విమానం టేకాఫ్ అయిన వెంటనే పైల్ ఈ లోపాన్ని గుర్తించారు. ఢిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి సోమవారం ఉదయం 3.20 గంటల సమయంలో ఎయిరిండియా బోయింగ్ విమానం టేకాఫ్ అయింది. ఆ వెంటనే కుడిపైవే ఇంజిన్ ఆయిల్ ప్రెజర్ అసాధారణంగా తగ్గిపోవడాన్ని పైలట్ గుర్తించారు. తర్వాత అది జీరోకు పడిపోయింది. దాంతో అప్రమత్తమైన పైలట్ విమానాన్ని వెనక్కి మళ్లించారు. టేకాఫ్ అయినచోటే సురక్షితంగా ల్యాండ్ చేశారు.

### విజయోత్సవ ర్యాలీలో మంటలు - పలువురికి తీవ్ర గాయాలు



**పూణె, డిసెంబరు 22:** మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల విజయోత్సవ ఊరేగింపులో మంటలు చెలరేగాయి. దీంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. గెలిచిన అభ్యర్థులతో సహా పలువురికి కాలిన గాయాలయ్యాయి. వారిని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మహారాష్ట్రలోని పూణే జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జెజురి మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల్లో గెలిచిన ఎన్సీపీ కౌన్సిలర్లు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులతో కలిసి ఆశీర్వాదం కోసం ఖండోబా ఆలయానికి వెళ్లారు. కాగా, ఆలయం ఉన్న కోట ముందు కొందరు మహిళలు సాంప్రదాయ జ్యోతులు వెలిగించారు. కోటపై ఉన్న కొందరు యువకులు స్ప్రేలతో రంగులు చల్లారు. అయితే వెలుగుతున్న జ్యోతులపై ఆ రంగులు పడటంతో మంటలు చెలరేగాయి.

### మహారాష్ట్ర మాజీ మంత్రి మాణిక్‌రావ్‌కు శిక్ష నిలిపివేత

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** మహారాష్ట్ర మాజీ మంత్రి, ఎన్‌సిపి ఎమ్మెల్యే మాణిక్‌రావ్ కోకటేకు సుప్రీంకోర్టులో పాక్షిక ఊరట లభించింది. మోసం, అవినీతి కేసులో కోకటేకు విధించిన శిక్షను నిలిపివేసింది. తర్వాత ఆయన మహారాష్ట్ర అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యేగా అనర్హత వేటు నుంచి కూడా ఊరట లభించినట్టయింది. ఈ యేడాది ఫిబ్రవరిలో ట్రయల్ కోర్టు తనను దోషిగా నిర్ధారిస్తూ ఇచ్చిన తీర్పును కోకటే సుప్రీకోర్టులో సవాల్ చేశారు. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన వెకేషన్ బెంచ్ మాజీ మంత్రి మాణిక్‌రావ్ కోకటే శిక్షను నిలిపివేస్తూ పాక్షిక ఊరట కల్పించింది.

## స్టార్‌లింక్‌కు 'మిల్లీమీటర్' గండం - రష్యా అన్నంత పని చేస్తుందా?

**మాస్కో, డిసెంబరు 22:** అంతరిక్ష రంగంలో పశ్చిమ దేశాల ఆధిపత్యాన్ని అడ్డుకోవాలని చూస్తోన్న రష్యా.. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన 'స్టార్‌లింక్' ఉపగ్రహాలను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. కక్ష్యలోనే ఈ ఉపగ్రహాలను పేల్చే విధంగా సరికొత్త యాంటీ–శాటిలైట్ ఆయుధాన్ని అభివృద్ధి చేస్తోందని పశ్చిమ దేశాల నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ సందేహాలు నిజమైతే మాత్రం అంతరిక్ష రంగానికి పెను ముప్పు పొంచి ఉందని హెచ్చరిస్తున్నాయి. ఈ వ్యవహారంపై నాటో, పశ్చిమ దేశాల ఇంటెలిజెన్స్ వర్గాల అధ్యయనాలను ఆధారంగా చేసుకుని అసోసియేటెడ్ ప్రెస్ కథనం రాసింది. దీంతో రష్యా యాంటీ–శాటిలైట్ ఆయుధాన్ని సంబంధించి కీలక విషయాలు బయటికొచ్చాయి. రష్యా అభివృద్ధి చేస్తోన్న ఈ ఆయుధాన్ని 'జోన్–ఎఫెక్ట్'గా పేర్కొంటున్నారు. అంటే ఒక ఉపగ్రహాన్ని మాత్రమే కాకుండా.. కక్ష్యలో ఎక్కువ భాగాన్ని లక్ష్యంగా చేసుకోవడమే దీని ఉద్దేశం. ఒకేసారి వేల సంఖ్యలో పెల్లెట్లను కక్ష్యలోకి పంపించి అనేక స్టార్‌లింక్ ఉపగ్రహాలను కూల్చేసే విధంగా దీన్ని రూపొందిస్తున్నట్లు సమాచారం.

**'మిల్లీమీటర్'తో భారీ ముప్పు:** ఈ పెల్లెట్లు చాలా చిన్నగా, మిల్లీమీటర్ పరిమాణంలో మాత్రమే ఉంటాయని నిఘా వర్గాలు తమ అధ్యయనంలో పేర్కొన్నాయి. వీటిని భూమ్మీద గానీ.. అంతరిక్షంలో గానీ గుర్తించడం కష్టతరమని తెలిపాయి. వీటిని ట్రాక్ చేసే అవకాశం లేకపోవడంతో ముప్పును ముందే పసిగట్టలేమని అంచనా వేశాయి. అయితే, వీటితో ప్రమాదం మాత్రం తీవ్రంగానే ఉంటుందని హెచ్చరించాయి. ఇలాంటి చిన్న పరిమాణంలో ఉండే శకలం కారణంగా ఇటీవల చైనా చెందిన ఓ వ్యోమనౌక దెబ్బతింది.




దీంతో భూమ్మీదకు రావాల్సిన ముగ్గురు వ్యోమగాములు అంతరిక్షంలోనే చిక్కుకుపోయారు. అంతేకాదు.. ఒకవేళ రష్యా ఈ దాడికి పాల్పడితే కక్ష్యలోని ఇతర వ్యవస్థలకూ ప్రమాదం వాటల్లే అవకాశం ఉంది. దాడి తర్వాత పెల్లెట్లు, ఉపగ్రహ శకలాలు భూమి దిశగా కిందకు జారుతాయి. ప్రస్తుతం ఈ స్టార్‌లింక్ ఉపగ్రహాలు భూమికి 550 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న కక్ష్యలో ప్రయాణిస్తున్నాయి. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం, చైనా అంతరిక్ష కేంద్రం దీని కంటే తక్కువ ఎత్తులో ఉండే కక్ష్యలో తిరుగుతున్నాయి. ఒకవేళ శకలాలు కిందకు పడే సమయంలో వీటిని ఢీకొనే ప్రమాదం ఉందని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. **స్టార్‌లింకే ఎందుకు..?:** స్టార్‌లింక్ ఉపగ్రహాలను రష్యా తమ దేశానికి తీవ్ర ముప్పుగా పరిగణిస్తోంది. యుద్ధంలో ఉక్రెయిన్ నిలదొక్కుకునేందుకు అవి సహకరిస్తున్నట్లు అనుమానిస్తోంది.



కుప్పంలో పరిశ్రమల ఏర్పాటు స్థలాలు పరిశీలిస్తున్న ఎపిఐఐసి ఎండి

# కుప్పంలో పరిశ్రమల నిర్మాణాలు వేగవంతం చేయాలి

**- ఎపిఐఐసి ఎండి అభిషిక్త్ కిషోర్**

**- క్షేత్రస్థాయిలో పర్యటన.. ఎంఎస్ఎంఇ పార్కు పరిశీలన**

కుప్పం, డిసెంబరు 22 ప్రభాతవార్త: కుప్పం నియోజకవర్గంలో జరుగుతున్న పరిశ్రమల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎపిఐఐసి మేనేజింగ్ డైరెక్టర్ అభిషిక్త్ కిషోర్ సూచించారు. సిఎ ం చంద్రబాబునాయుడు ఆదేశాలతో సోమవారం ఆయన కుప్పంలో పర్యటించారు. ఈసందర్భంగా పొగురుపల్లి వద్దసుమారు 35 ఎకరాల్లో ఏర్పాటైన ఎంఎస్ఎంఇ పార్కును ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్, కడ పి.డి. వికాస్ మర్మత్, ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, ఆర్డీఓ శ్రీనివాసులురాజుతో కలసి పరిశీలించారు. ఎంఎస్ఎంఇ పార్కులో ఏర్పాటవుతున్న పరిశ్రమల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం శాంతిపురం మండలంలో శ్రీజ డెయిరీ, మదర్‌డెయిరీల ఏర్పాటు ప్రాంతాలను పరిశీలించారు. కుప్పం ఎయిర్‌పోర్ట్ వద్ద నిర్మాణంలో ఉన్న ఇ-రాయిస్ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ పరిశ్రమను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సిఎం చంద్రబాబునాయుడు రూ.2203 కోట్లతో శంకుస్థాపన చేసిన ఏడు పరిశ్రమలు నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. కుప్పంలో ఎంఎస్ఎంఇ పార్కును మరింత విస్తరించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎపిఐఐసి అధికారులను ఆదేశించారు. అంతకుముందు కడ కార్యాలయంలో పరిశ్రమలకు సంబంధించి కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు, ఎపిఐఐసి చీఫ్ ఇంజనీర్, జోనల్ మేనేజర్, కడ సభ్యులు సుగుణమ్మ, సతీష్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# ఫైళ్లూ కదలవు... పనులూ జరగవు

**● నిస్తేజంలో కూటమి పార్టీల కార్యకర్తలు ● హామీలతో సరిపెడుతున్న నాయకులు**



ధర్మవరం, డిసెంబరు 22 ప్రభాతవార్త: ఆంధ్ర ప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తల్లో నూతన ఉత్సాహం, సంతోషం పొంగుకొచ్చింది. నూతన ప్రభుత్వ ఏర్పాటుతో వారి కష్టాలు తొలగిపోతాయి అనుకున్న తరుణంలో ముఖ్యంగా కూటమిలోని మూడు పార్టీల నాయకులు తమ కార్యకర్తలకు ఇచ్చే గుర్తింపు గాని, వారు అడిగిన పనులు ఇటు రెవెన్యూ శాఖలోను, అటు మున్సిపాలిటీల్లోనూ పనులు చేసిపెట్టడంలో చొరవ, చలనం గాని లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కూటమి కార్యకర్తలు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో కూటమి ఏర్పాటులో భాగంగా బిజెపి అభ్యర్థులు పోటీ చేసి గెలిచిన నియోజకవర్గాల్లో కూటమి కార్యకర్తల పరిస్థితి మరీ దయనీయంగా మారిందని చెప్పవచ్చు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆది నుండి టిడిపికి మంచిపట్టున్న నియోజకవర్గాలలో ధర్మవరం ఒకటి. కూటమి పొత్తులో భాగంగా ఈ ధర్మవరం నియోజకవర్గం బిజెపికి కేటాయించగా అత్యధిక మెజార్టీతో బిజెపి పార్టీ అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ గెలుపొంది మంత్రి పదవి సైతం చేపట్టాడు. దీంతో ఈ మూడు పార్టీల కూటమి కార్యకర్తలు ధర్మవరం నియోజకవర్గ శాసన సభ్యులు, మంత్రి దృష్టికి తమ సమస్యలు చెప్పుకోవాలా... లేక నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి తమ సమస్యలు పరిష్కారం చూపుతారా అన్నది అర్థం కాక పరిటాల శ్రీరామ్ వద్దకు ఒకసారి, బిజెపి నాయకుల వద్దకు ఒకసారి వెళ్లి తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. అయితే ఎవరికి చెప్పుకున్నా తమ సమస్యలు పరిష్కారం కాకుండా వున్నాయని పరిస్థితి అర్థం కాక నిస్తేజంలో నిలిచిపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అయోమయంతో ఆవేదన చెందుతున్నారు. కూటమి గెలుపు కోసం మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసినా గెలుపు తరువాత తమ సమస్యలు గానీ పనులు గాని పరిష్కరించుకునేందుకు ఎవరి వద్దకు వెలితే సక్రమంగా పనులు జరుగుతాయో అర్థం కాని పరిస్థితి నెలకొందని ఆవేదన చెందుతున్నారు. నియోజకవర్గ స్థాయిలో మూడు పార్టీల నాయకులకు సమన్వయం మెండుగా ఉన్నప్పటికీ ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తల సమస్యల వద్దకు వచ్చేటప్పటికి క్షేత్రస్థాయిలో సమన్వయంగా పనులు జరగడం లేదని అర్థమవుతోంది. పై స్థాయిలో నాయకులు వారి పనులు చక్కబెట్టుకుంటుండగా క్షేత్రస్థాయిలో కూటమి పార్టీల కార్యకర్తలకు ఎటువంటి పనులు జరగడం లేదని అధికారుల వద్దకు ప్రదక్షిణలు చేయాల్సిందే తప్ప పనులు మాత్రం జరగడంలేదని తమ నాయకుల పై నిష్టూరం వెళ్లగక్కుతున్నారు. తమ పనులు చేసుకోవాలంటే ఎట్లాగైనా బిజెపి నాయకుల వద్దకి వెళ్లాల్సిందే కాబట్టి పార్టీని మారితే సరిపోతుందని పార్టీ కండువాని సైతం మార్చి బిజెపిలోకి చేరిపోయారు కొంతమంది టీడీపీ కార్యకర్తలు. ఇక ప్రతిపక్ష పార్టీలో ఉన్న వైసిపి నాయకులు మరి కొంతమంది ఉన్న ఆస్తులు కాపాడుకునేందు కోసమో, లేక పనులు చేసుకోవచ్చన్న ఆశతోనో వైసిపి పార్టీని వీడి బిజెపి తీర్థం పుచ్చుకొని హడావిడిగా నాయకుల వద్దకు, వారు చేసే పార్టీ కార్యక్రమాలకు పరుగులు పెడుతున్నారు. అయితే అధికారం కూటమిలో ఓ పార్టీ నాయకుడిది కావడం, మరో పార్టీ నాయకుడికి తమ పార్టీ అధికారం ఉన్నప్పటికీ తన చేతిలో అధికారం లేక కార్యకర్తలు, నాయకులు అడిగిన పనులు చేసి పెట్టలేక తమ అనుకున్న వారి పనులు మాత్రమే జరుపుకుంటూ ధర్మవరం నియోజకవర్గానికి చుట్టపు చూపుగా వచ్చి వెళ్తున్నారు కూటమి పార్టీ నాయకులు. కూటమి ఏర్పాటుతో తమ సమస్యలు తీరుతాయని ఎదురుచూసిన కూటమి కార్యకర్తలకు ఎక్కడి పనులు అక్కడ నిలిచిపోయి నిచ్చేస్టులై నిస్తేజంలో మునిగిపోయారని చెప్పవచ్చు. రెవెన్యూ పనులు కోసం అధికారులకు కూటమి కార్యకర్తలు ఇచ్చిన దస్త్రాలను టేబుల్ పై ఉంచుకుంటున్నారే గాని పనులు మాత్రం చేయడం లేదని, కాల్లరిగేలా కార్యాలయం చుట్టూ తిరగడమే తప్ప రెవెన్యూ పనులు జరగక ఎవరికి చెప్పుకోవాలో తెలియక, ఏ నాయకుడు ఎప్పుడు అందుబాటులోకి వస్తాడో అర్థం గాక అయోమయంలో మునిగిపోతున్నారు కూటమి కార్యకర్తలు. ఇక ధర్మవరం మున్సిపాలిటీలో అధికారుల పరిస్థితి చూస్తే కూటమి పార్టీ నాయకుల కంటే వీరి రాజకీయ క్రీడలే అధికంగా ఉన్నాయని అనిపిస్తోంది. కూటమిలో ఓ పార్టీ నాయకులు పనుల నిమిత్తం మున్సిపల్ అధికారుల వద్దకు వెళితే మిగిలిన రెండు పార్టీల నాయకులపై చెప్పి ఆ పనులను చేయకుండా కుంటి సాకులు చెప్పి తప్పించుకు తిరుగుతున్నారని కూటమి నాయకులు, కార్యకర్తలు బహిరంగంగానే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కూటమి పార్టీలోని మూడు పార్టీల పెద్ద నాయకులకు నిజంగానే సమన్వయం ఉందా లేక తమ పనులు చక్క పెట్టాల్సి వస్తుందని కార్యకర్తలకు సాకులు చెబుతున్నారా అని కూటమి కార్యకర్తలు అర్థం కాక జుట్టు పీక్కునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి పార్టీ నాయకుల మధ్య సమన్వయం ఉంటే మున్సిపల్ సిబ్బందితో వీధుల్లో చెత్తకుప్పలు ఎత్తించడానికి, మురుగు కాలువలు శుభ్రం చేయించడానికి వెళ్లి నియోజకవర్గ స్థాయి నాయకులు ఫోటోలకు ఫోజులు ఇవ్వాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని కూటమి కార్యకర్తలు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా కూటమి పార్టీ నాయకులలో మార్పు వచ్చి కూటమి కార్యకర్తలకు పనులు చేసి పెట్టి న్యాయం జరిగేలా చూడాలని కార్యకర్తలు కోరుకుంటున్నారు.



# మరిది చేతిలో వదిన హత్య

ఆస్పరి, డిసెంబరు 22 ప్రభాతవార్త: కర్నూలు జిల్లా అస్పరి మండలం తొగలగల్లు గ్రామంలో గొల్ల గంగావతి (26) అను మహిళను రోకలి కట్టెతో కొట్టి హత్య చేసిన ఘటన సోమవారం సంచలనం రేపింది. వివరాల మేరకు కల్లపర్రి గ్రామానికి చెందిన గొల్ల చిన్న ఉరుకుంద వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతు. ఆయన కూతురు గంగావతిని ఎనిమిదేళ్ళ క్రితం తొగలగల్లు గ్రామానికి చెందిన గొల్ల అహోబిలంకు ఇచ్చి వివాహం చేశారు. వారికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. కాగా సెప్టెంబరు 4న భర్త హత్య కేసులో గంగావతి జైలుకు వెళ్ళి బెయిల్‌పై అక్టోబరు 28న విడుదలైంది. అన్నను చంపిన వదిన కళ్ళ ఎదుటే ఉంటే మాకు పరువు పోయిందని గొల్ల పెద్దయ్య గొడవ పడుతుండేవాడని, అదే క్రమంలో అన్నను చంపిన వదినపై ప్రతీకారం తీర్చుకోవాలని ఆదివారం రాత్రి రేకుల కొట్టంలో నిద్రిస్తున్న ఆమెను గొల్ల పెద్దయ్య రోకలికట్టెతో కొట్టి ప్రాణాలు తీశాడు. ఘటన అనంతరం నిందితుడు మోటారు సైకిల్‌పై పరారు అయినట్లు సమాచారం. భాధితురాలి తండ్రి గొల్ల చిన్న ఉరుకుంద ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



నిందితుడు కత్తి దాడిలో గాయపడ్డ సిఐ శ్రీకాంత్



సిఐ కాల్పులలో గాయపడ్డ అజయ్

# అనంతలో కాల్పుల కలకలం

అనంతపురం రూరల్, డిసెంబరు 22 ప్రభాతవార్త: అనంతనగరంలోని విద్యుత్ సర్కిల్‌లో ఆదివారం రాత్రి మద్యం తాగి దేవరకొండ అజయ్ ఒకరిపై కత్తితో దాడిచేయడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. టూ టౌన్ సిఐ శ్రీకాంత్ యాదవ్ కేసు నమోదు చేసి నిందితుడు దేవరకొండ అజయ్ కోసం గాలిస్తుండగా, రూరల్ మండలం ఆకుతోటపల్లి వద్ద ఉన్నారన్న సమాచారంతో అక్కడకు తన సిబ్బందితో వెళ్లిన సిఐ శ్రీకాంత్ యాదవ్‌పై దుండగుడు దేవరకొండ అజయ్ కత్తితో దాడి చేశాడు. సిఐ చేయికి తీవ్ర గాయమైంది. వెంటనే తేరుకుని నిందితుడు దేవరకొండ అజయ్‌పై రెండు రౌండ్లు కాల్పులు జరిపి నిందితుడుని అదుపులోకి తీసుకున్నాడు. అనంతరం నిందితుడితో పాటు సిఐ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేసుకున్నారు.

# సచివాలయంలో పేలిన ఇన్నోవా కారు టైరు

సచివాలయం, డిసెంబరు 22 ప్రభాతవార్త: వెలగపూడి సచివాలయంలో కారు ప్రమాదం ఉద్యోగులు, సందర్శకులను ఉలికిపాటుకు గురిచేసింది. సచివాలయం అవుట్ గేటు నుంచి వేగంగా లోనికి దూసుకు వచ్చిన ఇన్నోవా కారు ప్రమాదానికి గురైంది. సచివాలయం గేటు లోపలికి రాగానే శబ్దంతోపాటు ముందు చక్రం ఒక్కసారిగా పేలింది. దీంతో భద్రతా సిబ్బంది ఆందోళనకు గురయ్యారు. అదుపు తప్పిన కారు.. వేగంగా ముందుకు కదలి సమీపంలోని కియా ఎలక్ట్రిక్ చార్జింగ్ స్టేషన్‌ను బలంగా ఢీ కొట్టింది. దీంతో చార్జింగ్ స్టేషన్ గోడ ధ్వంసమైంది. ఆ సమయంలో కియా ఎలక్ట్రిక్ చార్జింగ్ స్టేషన్‌లో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. సిఆర్డీఏలో డైరెక్టర్‌గా ఉన్న ఆర్.గోపాలరెడ్డికి చెందని కారుగా పోలీసులు గుర్తించారు. ప్రమాదం జరిగినప్పుడు ఆయన కారులోనే ఉన్నారు. అద్దె డ్రైవర్ యార్లగడ్డ కళ్యాణ్ చక్రవర్తి కారును నడుపుతున్నట్లు గుర్తించారు. మార్గంలో సెక్యూరిటీ సిబ్బంది, సందర్శకులు ఎవరూ లేకపోవడం, ప్రాణ నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని భద్రతా సిబ్బంది విచారిస్తున్నారు.



# అందని ద్రాక్ష పిఎం సూర్యఘర్ యోజన

**గ్రామీణ ప్రజలపై నిబంధనల కొరడా**

**పిఎం, సిఎం ప్రకటనలు ఉపన్యాసాలకే పరిమితమా?**

చంద్రగిరి, డిసెంబరు 22 ప్రభాతవార్త: భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం నిరుపేదలకు అందని ద్రాక్షగా మిగిలిపోతున్నది. దేశ ప్రదాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోలార్ విద్యుత్‌పై అత్యంత చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నారు. దేశ వ్యాప్తంగా సామాన్యులకు చెందిన కోటి గృహాలపై రూఫ్ టాప్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ ఉత్పత్తిని చేసుకోవడంలో స్వయం సమృద్ధి సాధించే దిశగా ఈ పథకం వీలుకల్పించింది. అదేరీతిన ముఖ్యమంత్రి తన స్వగ్రామం తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, నారావారిపల్లిని యూనిట్‌గా తీసుకుని స్వర్ణ నారావారిపల్లి కార్యక్రమం (ఆరేపల్లి రంగంపేట నుండి భీమవరం వరకు) ద్వారా ఇంటింటికీ ఉచితంగా సోలార్ ప్యానెల్స్ అమర్చేందుకు చర్యలు చేపట్టారు. ఆ మేరకు జిల్లా అధికారులు సైతం రేయింబవళ్ళు శ్రమించి దాదాపుగా లక్ష్య సాధనకు కృషి చేశారు.

సూర్యఘర్ పథకంపై ప్రభుత్వ ఆలోచనను పరిశీలిస్తే పేదలకు కనీసం నెలకు 300 యూనిట్లు ఉచిత విద్యుత్‌ను అందించేందుకు ఈ పథకం దోహదపడుతుంది. ఈ పథకం ద్వారా విద్యు త్ భారాన్ని గణనీయంగా తగ్గించుకుని సౌరశక్తి వినియోగాన్ని పెంచుకోవచ్చును. ఇటువంటి బృహత్తరమైన పథకం కొరకు దరఖాస్తు చేసుకునేందుకు ఆసక్తి కలిగిన నిరు పేదలను నిబంధనల కొరఢా వేధిస్తున్నది. సాధారణంగా గ్రామీణ ప్రాంతాలలో గ్రామ కంఠం, డికెటికి చెందిన స్థలాలోనే ఇల్లు కట్టుకుని నివశిస్తుంటారు. ఇటువంటి వారు సోలార్ అమర్చుకోవాలంటే రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ తప్పనిసరి అంటున్నారు. అదే విధంగా గృహ యజమాని మరణించి నట్లయితే కుటుంబ సభ్యులు విద్యుత్ సర్వీస్‌ను మార్చుకునేందుకు సైతం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ తప్పనిసరి అడుగుతున్నారు. వాస్తవానికి గ్రామకంఠం స్థలానికి రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం వున్నప్పటికీ ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని లబ్దిదారులు మిన్నకుండిపోతున్నారు. దీంతో ప్రదాన మంత్రి, ముఖ్యమంత్రి సోలార్ అమర్చుకోవడంపై చేస్తున్న ప్రకటనలు క్షేత్ర స్థాయికి చేరక ఉపన్యాసాలకే పరిమితమవుతున్నట్లు నిరుపేదలు వాపోతున్నారు. ఈ విషయమై తిరుపతి జిల్లా, చంద్రగిరి విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ (ఏఏఓ) శివకుమార్‌ను వివరణగా గ్రామాలలో గ్రామకంఠం, డికెటి నివాసాలకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ లేనందున చేయడం లేదని స్పష్టం చేశారు. వాస్తవానికి ఆర్థికంగా స్థితి కలిగిన వారు ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూసే పరిస్థితి లేదు. పేదలు మాత్రమే ప్రభుత్వం అందించే సబ్సిడీ కొరకు ఎదురుచూస్తారు. ఆ మేరకు ఎంతో కొంత ఆసక్తితో ముందుకు వస్తున్న నిరుపేదలకు ఎదురవుతున్న ఇటువంటి సాంకేతిక సమస్యలపై ప్రభుత్వమే తగిన నిర్ణయం తీసుకోవాల్సి వున్నది. అప్పుడే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆకాంక్షలు నెరవేరగలవు.

# ఏడు సెకండరీ ఆసుపత్రుల్లో టిఫా స్కానింగ్ సౌకర్యం

**- గర్భస్థ శిశువుల్లోని లోపాల గుర్తింపునకు వీలు**

**- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి**




విజయవాడ, డిసెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి: గర్భిణిలు, శిశు సంరక్షణ చర్యల్లో భాగంగా కూటమి ప్రభుత్వం తొలిసారిగా రాష్ట్రంలోని 7 సెకండరీ ఆసుపత్రుల్లో టిఫా స్కానింగ్ సౌకర్యాన్ని అందుబాటు లోకి తెచ్చింది. నర్సీ పట్నం, తుని, నందిగామ ఏరియా ఆసుపత్రుల్లో, ఒంగోలులోని ఎంసీహెచ్, పార్వతీపురం, తెనాలి, అనకాపల్లి జిల్లా ఆసుపత్రుల్లో టిఫా స్కానింగులను సిద్ధం చేసినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. ప్రస్తుతం వాటి పనితీరును పరిశీలిస్తున్నా మని తెలిపారు. జనవరి 1నుంచి పూర్తిస్థాయిలో అందుబాటులో వస్తాయని చెప్పారు. ఒక్కొక్క టిఫా స్కానింగ్ ఖరీదు రూ.30.48 లక్షల చొప్పున ఏడింటికి కలిపి రూ.2.13 కోట్ల వరకు వ్యయం చేసినట్లు మంత్రి తెలిపారు. గర్భిణిల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఎంపికచేసిన ఈ 7 ఆసుపత్రుల్లో 3 ఉత్తరాంధ్రలోనే ఉన్నాయి. దీనివల్ల గిరిజనలకు ఆధునిక వైద్య సేవలు మరింత అందుబాటులోనికి వచ్చినట్లయింది.

**గర్భిణిలకు తప్పిన అవస్థలు శిశువులకు పెరిగిన భరోసా**

గర్భం దాల్చిన 1822 వారాల మధ్య శిశువు మెదడు, వెన్నెముక, గుండె, కాళ్లు, కడుపు, మావి, బొడ్డుతాడు వంటి వాటిని నిశితంగా పరిశీలించేందుకు, లోపాలు ఉంటే కనుగొనేందుకు ఈ టిఫా స్కానింగ్ మిషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని మంత్రి సత్యకుమార్ చెప్పారు. ఈ 7 టిఫా స్కాన్లవల్ల ప్రతినెలా 1,000 మంది గర్భిణిలు ప్రయోజనం పొందుతారని అంచనా. ప్రస్తుతం ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో మాత్రమే ఈ టిఫా సౌకర్యం ఉంది. దీనివల్ల దూర ప్రాంతాల గర్భిణిలు టిఫా స్కానింగ్ కోసం వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారు. ఈ సేవలను ప్రైవేట్ ఆసుపత్రుల్లో పొందాలంటే సదరు ప్రాంతాల డిమాండ్ అనుసరించి, రూ.3,000 నుంచి రూ.4,000 వరకు వ్యయమవుతుంది. ఈ పరిస్థితుల్లో గర్భిణిల సమస్యలు దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం సెకండరీ ఆసుపత్రుల్లోనే ఈ సౌకర్యాన్ని కల్పించాలని నిర్ణయించింది. తద్వారా ఆయా ప్రాంతాల గర్భిణిలకు వ్యయప్రయాసలు తగ్గుతాయని, ఆర్థిక భారం కూడా తగ్గుతుందని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధరబాబు తెలిపారు.

**ప్రతి వంద మంది శిశువుల్లో ఒకరికి ఏదో ఒక లోపం**

శిశువు గర్భంలో ఏ స్థితిలో ఉంది? ఉమ్మనీరు స్థితి వంటి వాటిని టిఫాతో గుర్తిస్తారు. అంతర్జాతీయ నివేదికలు, వైద్య నిపుణుల గణాంకాల ప్రకారం పుట్టిన శిశువుల్లో 7 శాతం లోపాలు ఉంటున్నాయి. ప్రతి వంద మందిలో ఏడుగురికి ఏదో ఒక లోపం ఉంటుందని అంచనా. లోపాలను టిఫా స్కాన్ల ద్వారా ముందుగానే గుర్తించేందుకు, అవసరమైన ఉన్నత వైద్యాన్ని తక్షణమే పొందేందుకు వెసులుబాటు ఏర్పడుతుందని చక్రధరబాబు వివరించారు.



# నరేగా పథకంలో కేంద్రం వాటా తగ్గింపు సమంజసం కాదు

**సిఎం చంద్రబాబుకు సిపిఐ రామకృష్ణ వినతిపత్రం**

విజయవాడ, డిసెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడం సమంజసం కాదని, దీనిపై కేంద్రంతో మాట్లాడి మహాత్మాగాంధీ పేరును కొనసాగించేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబును సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ కోరారు. సోమవారం సచివాలయంలో సిఎం చంద్రబాబును సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావుతో పాటు రామకృష్ణ కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటి వరకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకానికి ఇచ్చే 90 శాతం నిధులను 60శాతానికి కేంద్రం కుదించిందని, 40శాతం నిధులను రాష్ట్రం భరించాలంటే ఎపి సహా పలు రాష్ట్రాలపై ఆర్థిక భారం పడుతుందని అన్నారు. అదేవిధంగా 100 నుంచి 125 రోజులకు పని దినాలు పెంచుతామని కేంద్రం చెబుతున్నప్పటికీ ఇప్పటివరకు కుటుంబానికి సగటున 50 పని దినాలు కూడా కల్పించలేదని తెలిపారు. ఇప్పటి వరకూ హక్కుగా ఉన్న ఈ చట్టంలో సవరణల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కష్టంగా మారుతుందని, వెంటనే సవరణలను వెనక్కి తీసుకునేలా కేంద్రంతో మాట్లాడాలని రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

# దుబాయ్‌లో క్రిస్మస్ వేడుకలు

విజయవాడ, డిసెంబరు 22 ప్రభాతవార్త: దుబాయ్‌లో తెలుగుదేశం పార్టీ అభిమానులు సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రత్యేక అతిథులుగా మంత్రి నిమ్మల రామానాయుడు; తెలుగుదేశం పార్టీ పొలిట్బ్యూరో సభ్యులు, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టి.డి. జనార్దన్ పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో తెలుగు కుటుంబాల వారు పాల్గొన్న ఈ వేడుకలో ముందుగా క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. ఆ తర్వాత వక్తలు మాట్లాడారు. ప్రపంచ మానవాళికి క్రీస్తు అందించిన గొప్ప వరాలు ప్రేమ, కరుణ, క్షమ, శాంతి, సామరస్యం వంటి మహోన్నతమైన మానవీయ గుణాలని పేర్కొన్నారు.




జగన్ బర్త్‌డే వేడుకల్లో వివాదాస్పద వ్యాఖ్యలు

# వైసిపి నేతల అరెస్ట్

బ్రహ్మసముద్రం, డిసెంబర్ 22 ప్రభాతవార్త: వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆదివారం బ్రహ్మసముద్రం మండలం బొమ్మగానిపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ ఆదినారాయణ రెడ్డి కార్యకర్తలతో కలిసి జన్మదిన వేడుకలలో భాగంగా జగన్‌మోహన్ రెడ్డి ఫ్లెక్సీ ముందు పొట్టేలు కొట్టి జగన్ ఫ్లెక్సీకి రక్తాభిషేకం చేసి రప్పా రప్పా నరుకుతాం ఫోటోలు వీడియోలను సామాజిక మాధ్యమాలలో పంపడంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వీడియోలో పోస్టులు పంపిన వ్యక్తులను బ్రహ్మసముద్రం ఎస్ఐ నరేంద్ర కుమార్ ఆదివారం అర్థరాత్రి బొమ్మగానిపల్లి సర్పంచ్ ఆదినారాయణ రెడ్డి పలువురు కార్యకర్తలను అరెస్ట్ చేసిన పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న మండల వైసీపీ నాయకులు సోమవారం పోలీస్ స్టేషన్‌కు చేరుకొన్నారు. అటు పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక బలగాలను మోహరించారు. పరిస్థితి చేయిదాటి పోకుండా ఉండేలా అరెస్టు చేసిన నేతలను కళ్యాణదుర్గం డిఎస్పీ ఆఫీస్‌కు తరలించారు. స్టేషన్ బెయిల్ ఇప్పిస్తామని చెప్పిన పోలీసులపై కుటుంబ సభ్యులు కార్యకర్తలు మండిపడ్డారు.



# కేజీ మామిడికి రూ.8 ఇవ్వాల్సిందే

**కలెక్టరేట్ ఎదుట మామిడి రైతుల ధర్నా**

చిత్తూరు, డిసెంబరు 22 ప్రభాతవార్త: ఈ సీజన్‌లో పల్ప్ ఫ్యాక్టరీలకు మామిడి సరఫరా చేసిన రైతులకు పల్ప్ ఫ్యాక్టరీలు కేజీకి రూ.8 చెల్లించాల్సిందేనని మామిడి రైతులు డిమాండ్ చేశారు. మామిడి రైతులకు ఫ్యాక్టరీల ఈ సీజన్‌లో సరఫరా చేసిన మామిడి కాయలకు రైతులకు కేజీకి ఇవ్వాల్సిన రూ.8 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట మామిడి రైతులు సోమవారం మామిడి రైతుల సంఘం అధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి జిల్లా మామిడి రైతులు సంఘ అధ్యక్ష, కార్యదర్శులు మునీశ్వర్‌రెడ్డి, బంగారు మురళీలు మాట్లాడుతూ ఫ్యాక్టరీలు మామిడి రైతులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీలకు రైతులు మామిడి సరఫరా చేసి ఏడు నెలలు పూర్తవుతున్నప్పటికీ ఇప్పటికీ రైతులకు ఫ్యాక్టరీలు చెల్లింపులు చేయకపోవడం దారుణమన్నారు. మామిడి రైతులు మళ్ళీ సీజన్‌కు పెట్టుబడులు పెట్టాల్సిన సమయంలో వారి వద్ద డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారని, సత్వరం రైతులకు ఫ్యాక్టరీలు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్న 40 ఫ్యాక్టరీల వైపా లేక జిల్లాలోని 40 వేల మామిడి రైతుల వైపా! తేల్చుకోవాలని అల్టిమేటం జారీ చేశారు. కొన్ని ఫ్యాక్టరీలు ఇప్పటి వరకు కేజీపై రూ.2, రూ.3, రూ.4, రూ.5, రూ.6 రైతులకు చెల్లించాయని, మిగిలిన మొత్తంను సైతం సత్వరం చెల్లించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రానున్న సంవత్సరంలో మే నెలలోనే పల్ప్ ఫ్యాక్టరీలు ప్రారంభించాలని, టేబుల్ రకాల కాయలు రైతులు నేరుగా విక్రయించుకోవడానికి ప్రభుత్వం పట్టణాల్లో ఏర్పాట్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం గుజ్జు పరిశ్రమల వద్ద నిల్వ వున్న మామిడి పల్ప్‌ను టిటిడి దేవస్థానం, పాఠశాలల మధ్యాహ్న భోజన పథకం, అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తే పల్ప్ ఫ్యాక్టరీ యాజమాన్యాల వద్ద వున్న పల్ప్ అమ్ముడు పోతుందని దీనికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో పలుమార్లు మామిడి రైతుల సమస్యలపై కలెక్టర్‌తో చర్చలు జరిపినా సమస్యలు పరిష్కరించుకోకపోవడం దారుణహన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రామానాయుడు, జిల్లా ఉపాధ్యక్షురాలు హేమలత, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు ఓబుల్ రాజు, జానపద వృత్తి కళాకారుల సంఘ అధ్యక్షులు కెఎస్ రామచంద్రన్, సంజీవరెడ్డి, ఉమాపతినాయుడు, మోహన్‌రెడ్డి, త్యాగరాజులు, పెద్ద ఎత్తున మామిడి రైతులు పాల్గొన్నారు. అనంతరం మామిడి రైతు సంఘ నాయకులు కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

**మామిడి రైతులకు రూ.146.84 కోట్ల సబ్సిడీ జమ: కలెక్టర్ సుమిత్‌కుమార్**

మామిడి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 31,929 మంది మామిడి రైతుల బ్యాంకు ఖాతాలకు రూ.146.84 కోట్ల రూపాయలను ప్రభుత్వం సబ్సిడీని జమ చేసిందని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్ ఎదుట ధర్నా అనంతరం మామిడి రైతులు కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను కలిసి తమకు పల్ప్ ఫ్యాక్టరీలు కేజీపై చెల్లించాల్సిన రూ.8 చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మామిడి రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ మామిడి రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, జిల్లాలో మామిడి బోర్డు ఏర్పాటుకు సిఎం నారా చంద్రబాబునాయుడు, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావులు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు. జిల్లాలో తోతాపురి మామిడి రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించిన రైతు నాయకుల్లో మురళీ, విశ్వేశ్వర్‌రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు వున్నారు.

# జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ముట్లూరు జడ్పీ విద్యార్థులు ఎంపిక

వట్టిచెరుకూరు రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త : జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ముట్లూరు పీఎం శ్రీ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఏడుగురు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు తెనాలి జోష్ మేరీ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ఈనెల



21వ తేదీ కృష్ణాజిల్లా జగ్గయ్యపేటలో అసోసియేషన్ పవర్ లిఫ్టింగ్ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలబాలికల పోటీలు జరిగినట్లు చెప్పారు. ఈ పోటీలకు రాష్ట్రస్థాయిలో ఎన్నో పాఠశాలల నుండి విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారని వివరించారు. జిల్లా నుండి ముట్లూరు పీఎం శ్రీ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న సబ్‌జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలకు చెందిన బాలబాలికలు పాల్గొన్నారు. సబ్ జూనియర్ మహిళా 84 కిలోల విభాగంలో వి. రాధిక కె.దేవప్రియ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలవగా, సీనియర్ 84 కిలోల మహిళా విభాగం, డెడ్ ఉమెన్ 84 కిలోల విభాగంలో వి.రాధిక మొదటి స్థానంలో నిలిచారని చెప్పారు. సబ్ జూనియర్ 57 కిలోల మహిళా విభాగంలో వి.ఖ్యాతి మొదటి స్థానం, జూనియర్ 63 కిలోల విభాగంలో టి. నాగలక్ష్మి మొదటి స్థానంలో నిలిచారు. సీనియర్ మహిళ 63 కిలోల విభాగంలో ఎస్.రేవతి మొదటి స్థానం, సబ్‌జూనియర్ పురుషుల 84 కిలోల విభాగంలో సిహెచ్.గోవర్ధన్ మొదటి స్థానం, డెడ్ సబ్‌జూనియర్ పురుషుల 74 కిలోల విభాగంలో సిహెచ్.సాయి చరణ్ మొదటి స్థానం, సబ్ జూనియర్ పురుషుల 84 కిలోల విభాగంలో వి.చైతన్య మొదటి స్థానంలో నిలిచారని తెలిపారు. రాష్ట్రస్థాయిలో జరిగిన పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటి జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన ఏడుగురు విద్యార్థులను పాఠశాలల్లోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తోటి విద్యార్థినీ విద్యార్థులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# రైతులకు ఊతమిచ్చేందుకు సంగం డెయిరీ కృషి

-నాణ్యమైన విత్తనాలు తయారుచేసి అందిస్తాం
-పాడిపరిశ్రమాభివృద్ధిలో సంగం దూసుకుపోతుంది
-సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

పొన్నూరు, డిసెంబర్ 22,ప్రభాతవార్త: చేబ్రోలు మండల పరిధి, వడ్లమూడిలోని సంగం డెయిరీలో సోమవారం పాలకమండలి సర్వసభ్య సమావేశం ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ రంగానికి



ఊతమిచ్చే విధంగా నాణ్యమైన విత్తనాలను ఉత్పత్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావడానికి సంగం డెయిరీ కృషి చేస్తుందని ఛైర్మన్ నరేంద్రకుమార్ తెలిపారు. అధిక దిగుబడులు, నాణ్యమైన పంటను అందించే దిశగా మేలు రకమైన వరి, టమాట, మినుము పంటల నూతన వంగడాలను సంగం డెయిరీ ఉత్పత్తి చేసిందన్నారు. ఈ ఏడాది ప్రయోగాత్మకంగా కొన్ని ప్రాంతాల్లో సాగుచేసిన వరి విత్తనాలలో నాణ్యమైన పంట, అధిక దిగుబడులను సాధించడం జరిగిందన్నారు. రూ.5కోట్లను కేటాయించి వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి రైతులకు విత్తనాలను అందుబాటులోకి ఉందడానికి పాలక మండలి ఆమోదించింది నట్లు చెప్పారు. రైతులకు అవసరమైన సేవలను అందించేందుకు ప్రత్యేకమైన యాప్‌ను అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు తెలిపారు. పశు సంపదకు ప్రాధాన్యత ఇస్తూ నాణ్యమైన సెక్సెడ్ సెమన్ రూ.50కే రైతులకు ఇస్తున్నామని, ట్రయల్ బేసిస్‌లో మలబార్ మిల్క్ యూనియన్ సహకారంతో ఆయుర్వేద మందులను అందుబాటులోకి తీసుకురావడానికి నిర్ణయించా ఎన్నారు. పాల ఉత్పత్తి పెంచటం కొరకు ఓరల్ కాల్షియంతో పాటు ప్రతి బిఎంసిలో ఆయుర్వేద మందులను, మొక్కల డెమో ప్లాట్‌లను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. నాణ్యమైన పాల ఉత్పత్తులకు ప్రాధాన్యమిస్తుందని, నాణ్యత అధిక కాలం మన్నికతో ఉత్పత్తులు ఉండటానికి అవసరమైన యంత్రాలను సమకూర్చుకోవడానికి పాలకమండలి ఆమోదం తెలిపినట్లు ధూళిపాళ్ల తెలియజేశారు. పాడి రైతుకి నాణ్యత గల పశుగ్రాసం అందించడానికి సిఎస్‌హెచ్ 24ఎంఎఫ్, 43వంటి కొత్త ఫొడర్ విత్తనాలు అందించాలని భావిస్తున్నామని, ఫోడర్‌ప్లాట్ల కోసం, మేలుజాతి పశువుల అభివృద్ధికి చేసే హీఫర్ ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని నకిరేకల్‌లోని గవర్నమెంట్ భూమిని కేటాయించమని అభ్యర్థించినట్లు చెప్పారు. సమావేశంలో డిపిసి అభయంలో అంతర్గాన్ని పాల ఉత్పత్తిదారుల సంక్షేమ పథకము నుండి మరణించిన ఐదు మంది పాల ఉత్పత్తిదారుల కుటుంబ సభ్యులకు రూ. 2.60లక్షలు, మరణ సహాయనిధి పథకము ద్వారా మరణించిన ముగ్గురు సిబ్బందికి రూ.4.08,533, మొత్తం రూ.6,68,533 చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. సమావేశంలో సంగం మేనేజింగ్ డైరెక్టర్ పి.గోపాలకృష్ణన్, చీఫ్ ఆపరేషనల్ ఆఫీసర్ పి.అనీల్, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

# పి.ఎ.ఎస్ కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల మీద అవగాహన

పెదనందిపాడు డిసెంబర్ 22 (ప్రభాత వార్త) పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ గా నూతనంగా భాద్యతలు చేసిపెట్టిన సి.హెచ్ సత్యనారాయణ గవర్నమెంట్ అఫ్ ఆంధ్రప్రదేశ్ వారు ప్రవేశ పెట్టిన "సంకల్పం" ప్రోగ్రాం లో భాగంగా సోమవారం కళాశాల



విద్యార్థిని విద్యార్థులకు మాదకద్రవ్యాల మీద అవగాహనా కార్యక్రమము నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలని.మారకద్రవ్యాల రవాణాకు కానీ మారకద్రవ్యాలు ఉపయోగించే వారికి కానీ సహాయ సహకారాలు అందించిన విద్యార్థుల మీద కూడా కేసులు ఫైల్ అవుతాయని అన్నారు. ఏ విద్యార్థి మీదనైనా ఒకసారి కేసు నమోదు అయినచో వారు తమ అమూల్యమైన విద్యా జీవితాన్ని కోల్పోతారు అని, వారికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పాస్పోర్టును కూడా నిలిపివేస్తుందని తద్వారా వారు విదేశాలలో విద్యను అభ్యసించే అవకాశాన్ని కోల్పోతారని సూచించారు, కనుక విద్యార్థులందరూ డ్రగ్స్ కి, టొబాకో మరియు గంజాయి లాంటి వాటికి దూరంగా ఉండటమే కాకుండా, తమ ప్రక్క వారికి కూడా వాటి మీద అవగాహన కల్పించాలని తెలియజేసి నారు. డ్రగ్స్ కి అలవాటు అయినా వారు తమ న్యూరాన్స్ మరియు బ్రెయిన్ మీద డ్రగ్స్ ప్రభావంతో విచక్షణ కోల్పోయి ప్రవర్తించడమే కాకుండా వారు వివిధ నేరాలలో పాల్గొని తమ తల్లి తండ్రులకు అపకీర్తి తెస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థుల చేత డ్రగ్స్ మరియు టొబాకో వంటి మత్తుపదార్థాలకు దూరం గా ఉంటామని ప్రతిజ్ఞ చేపించిన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వీరరాఘవయ్య. వైస్ ప్రిన్సిపాల్ కె ప్రతాప్ కుమార్. ఎన్.సి.సి ఆఫీసర్ డాక్టర్ పాతూరి శ్రీనివాస్ లు విద్యార్థుల గురించి మాట్లాడారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈగల్ క్లబ్ మెంబర్ పెదనందిపాడు ఎస్ ఐ సి.హెచ్ సత్యనారాయణ ను కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు కళాశాల పాలకవర్గం తరుపున ఘనంగా సత్కరించారు.

# అగ్నిప్రమాదబాధితులకు నిత్యావసరాలు పంపిణీ

తెనాలి మున్సిపాలిటీ డిసెంబర్22(ప్రభాతవార్త): రూరల్ మండల గ్రామమైన కటెవరం కాలువకట్ట పై గత శనివారం రాత్రి,ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి, జన్ను రాములమ్మ,జన్ను తిరుపతమ్మ, షేక్ బాషా లకు చెందిన పురిల్లు పూర్తిగా కాలిపోయిన



విషయం తెలిసిన తహసీల్దార్ కెవి. గోపాలకృష్ణ, మానవత్వంతో దాతల నుండి సేకరించిన ఆర్థికసహాయాన్ని సోమవారం వారికి అందించి, తన మంచి మనస్సును చాటుకున్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు నిత్యావసరాలు, ఆర్థిక సహాయాన్ని అందించిన మొవ్వ సత్యన్నారాయణని మరియు స్థానికులని, తహసీల్దార్ కెవి. గోపాలకృష్ణ, పలువురు అభినందించారు.

# ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

పెదనందిపాడు డిసెంబర్ 22 (ప్రభాతవార్త): పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లోను నంది పాఠశాలలోనూ సోమవారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ



గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత విద్యార్థులు అనేక రకాల గణితానికి సంబంధించిన ప్రాజెక్టులు తయారు చేశారు. వాటిని అందంగా ప్రదర్శిస్తూ వాటిలో ఉన్నటు వంటి భావాన్ని అర్థమయ్యేలాగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు, విచ్చేసిన ప్రముఖులకు వివరించారు. విద్యార్థు లకు గణితం యొక్క గొప్పతనం అనే అంశంపై వకృత్వము పోటీలు, చిత్రలేఖన మరియు విద్యార్థులు వేసిన రంగురంగుల రంగవల్లి గణితంలో ఉన్నటు వంటి అంశాలను నిత్యజీవితంలో ఉపయోగ పడేలాగా పోటీలు నిర్వహించారు. తొమ్మిదో తరగతి బాలికలు వేసిన శ్రీనివాస రామానుజన్ చిత్రము అందరినీ ఆకట్టుకున్నది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీర రాఘవయ్య. నంది పాఠశాల ప్రధానోపాధ్యా యులునల్లూరి సత్యనారాయణ. పెదనంది పాడు ఎస్ఐ సత్యనారాయణ లు శ్రీనివాస రామానుజన్ యొక్క జీవితం గురించి వివరించారు. గణిత ఉపాధ్యాయులు పోపూరి రామాంజనేయులు మాట్లాడుతూ నిత్య జీవితంలో గణిత యొక్క ప్రాముఖ్యత, అలాగే విద్యార్థులందరూ గణితం అంటే భయపడ కూడదని ఆ భయాన్ని పోగొట్టుకొని ఉన్నత స్థితికి చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె ప్రతాప్ కుమార్ .కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పాతూరి శ్రీనివాస్. ఉపాధ్యాయులు నాగరాజు కుమారి, ధనలక్ష్మి. సీతారాం. ఫణీంద్ర. కళాశాల పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులను నైట్‌డ్యూటీలోనే కొనసాగించాలి

తాడేపల్లి,డిసెంబరు 22,ప్రభాతవార్త : తాడేపల్లి మున్సిపల్ కార్మికులను నైట్‌డ్యూటీలోనే కొనసాగించాలని గుంటూరు జిల్లా మంగళగిరి,తాడేపల్లి కార్పొరేషన్ కార్యాలయం వద్ద గత 20రోజులుగా ధర్నా చేస్తూ మాకు నైట్ డ్యూటీలే కావాలి పగలు డ్యూటీలు చేయడం వలన ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. గతంలో నైట్‌డ్యూటీలో ఉన్నాయని తీసుకొని మీకు యాక్సిడెంట్ అయితే మాకు ఎటువంటి




సంబంధం లేదంటూ సంతకాలు తీసుకొని,ఈరోజు అధికారులు నైట్ డ్యూటీల్లేవు పగలు డ్యూటీలు మాత్రమే ఉన్నాయని నచ్చితే ఉండండి లేదంటే మానేయండి అంటూ ఇష్టం వచ్చినట్లు అధికారులు మాట్లాడుతున్నారు.గతంలో ఇదే సమస్యని స్థానిక ఎమ్మెల్యే నారా లోకేష్ దగ్గరకు తీసుకెళ్తే వెంటనే అధికారులు స్పందించారు.గత 20రోజులుగా మేము కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా చేస్తు, మా ఉద్యోగాలు మాకు ఇప్పించాలని మహిళా కార్మికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

# మ్యాథమెటిక్స్ విద్యార్థులు అన్నిట్లో రాణిస్తారు

గుంటూరు విద్య, డిసెంబర్ 22 ప్రభాతవార్త: విద్యార్థి దశలో గణిత శాస్త్రం పై పట్టు సాధించే విద్యార్థులు మిగతా అన్ని సబ్జెక్టులపై చురుగ్గా ఉంటారని గణిత శాస్త్ర పరిశోధకుడు మరియు రిసోర్స్ పర్సన్ ఎం



చందు పేర్కొన్నారు. స్థానిక నగరంపాలెం ప్రజు హై స్కూల్ లో గణిత శాస్త్ర దురంధరుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా విద్యార్థులకు స్పీడ్ మాథెమాటిక్స్ పై రెండు రోజుల వర్క్ షాపు ప్రారంభించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ చందు మాట్లాడుతూ గణిత శాస్త్రంలో అర్థమెటిక్ ఆల్జీబ్రా మ్యాథమెటిక్స్ వేదిక్ మ్యాథమెటిక్స్ అబాకస్ వంటివి అనేక విభాగాలు ఉంటాయని అర్థం చేసుకొని మైండ్ ట్యూన్ చేసుకోగలిగితే చురుకైన విద్యార్థులుగా మార్తారన్నారు. స్పీడ్ మాథెమాటిక్స్ ద్వారా విద్యార్థులకు సులువైన రీతిలో మ్యాథమెటిక్స్ చేయగలిగే నేర్పరతరం అలవడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నాయుడు చక్ర నాగ్ మాట్లాడుతూ విద్యా బోధనలో ఈ సంవత్సరం విప్ల వాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. తెలుగు, ఇంగ్లీషు, హిందీ, మ్యాథమెటిక్స్ లలో వర్క్ షాపులు నిర్వహిస్తూ విద్యార్థుల సమగ్ర వికాసానికి కృషి చేస్తున్నట్లు వ్యవహరించారు. కార్యక్రమంలో ఎకడమిక్ డైరెక్టర్ నాయుడు కోటేశ్వరరావు, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు

# కన్నా పాఠశాలల్లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

గుంటూరు విద్య డిసెంబర్ 22 ప్రభాతవార్త: స్థానిక రైలుపేట ఆర్టీసీ కాలనీ వల్లూరి వారి తోట పాత గుంటూరు కన్నా విద్యా సంస్థలలో శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని జాతీయ గణిత




దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ కాలనీ లోని కన్నా పాఠశాలలో మ్యాథమెటిక్స్ ఎగ్జిబిషన్ లో వివిధ రకాల గణిత పజిల్స్, ఆల్జీబ్రా, వేదిక్ మ్యాథమెటిక్స్, అబాకస్ స్ తదితర అంశాలపై విద్యార్థిలే రూపొందించుకొని ప్రదర్శించిన మోడల్స్ తల్లిదండ్రులను విద్యార్థులను ఆకర్షించాయి. ఈ సందర్భంగా కన్నా విద్యాసంస్థల అధినేత డాక్టర్ కన్నా మాస్టర్ మాట్లాడుతూ మ్యాథమెటిక్స్ ద్వారా విద్యార్థి అద్భుతమైన మేధస్సుతో రాణిస్తూ ఫిజిక్స్ కెమిస్ట్రీ ఎకనామిక్స్ వంటి సబ్జెక్టులలో పట్టు సాధిస్తాడని చెప్పారు. ఆధునిక వైజ్ఞానిక శాస్త్రంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నేరవడంలో మ్యాథమెటిక్స్ ప్రధాన అంశంగా విద్యార్థులు నేర్వవలసి ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్స్ మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తనుజ, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# కాసు సాయమ్మ మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

గుంటూరు విద్య డిసెంబరు 22 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ గణిత ఫోరం వారు జిల్లా విద్యాశాఖ గుంటూరు నిర్వహించిన గణిత క్విజ్ పోటీలలో కాసు శాయమ్మ నగరపాలక ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించారు ఈ సందర్భంగా డీఈవో పాఠశాల విద్యార్థులను



మరియు గణిత ఉపాధ్యాయుడు శ్రీ ఎస్ వెంకటేశ్వర్లు ని అభినందించారు జిల్లా కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ జిలాని భాషా హాజరై విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు

# విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ ను ఆదర్శంగా తీసుకోవాలి

గుంటూరు విద్య డిసెంబర్ 22 ప్రభాతవార్త : నల్లపాడు బాసర కాన్సెప్ట్ స్కూల్ వారు డిసెంబర్ 22న శ్రీ శ్రీనివాస రామానుజన్ 138వ జన్మదినోత్సవం సందర్భంగా బాసర స్కూల్లో మ్యాథ్స్ క్విజ్ పోటీలు, టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పోటీలలో స్కూలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబరిచారు. వారిలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ చైర్మన్ మురళి మోహన రావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మురళీమోహన్రావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు శ్రీ శ్రీనివాసా రామానుజమును ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో మంచి మ్యాథమెటిషియల్ గా ఎదగాలని ఆశించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులను గణిత అధ్యాపకులను స్కూల్ డైరెక్టర్ సాదినేని రాధా అభినందించారు.

# రైతులు గిట్టుబాటుకు ధరకు ధాన్యం విక్రయించుకోండి

చేబ్రోలు(పొన్నూరు), డిసెంబర్ 22,ప్రభాతవార్త: రైతులు గిట్టుబాటు ధరకు ధాన్యం విక్రయించుకోవాలని చేబ్రోలు మండల



వ్యవసాయధికారి ప్రియదర్శిని కోరారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం వి క్రయించుకొని లబ్ది పొందాలని సూచించారు. దళారులకు విక్రయించి నష్టపోవద్దని సూచించారు. అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె సోమవారం తనిఖీ చేశారు. ధాన్యం ఎండబెట్టి 17శాతం లోపు తేమ ఉండేటట్లుగా చూసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కనీస మద్దతు ధర క్వింటాకు రూ.2389లకు కొనుగోలు చేస్తుందన్నారు. 75కిలోల బస్తాకు రూ.1792 అందజేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ముక్కోటికి ఏర్పాట్లు పూర్తి

-ముక్కోటి రోజున బంగారు శంఖుతో తీర్థం

-ధర్మకర్తల మండలి కార్యదర్శి పోతన శ్రీనివాసరావు

పొన్నూరు, డిసెంబర్ 22,ప్రభాతవార్త: పట్టణంలోని నేతాజీనగర్‌లో వేంచేసియున్న శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ కోదండ రామాలయంలో ముక్కోటి పర్వదినానికి సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ధర్మకర్తల మండలి కార్యదర్శి పోతన శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల 30వ తేదీ వేకువజామున 4గంటలకు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శన ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ముక్కోటిని పురస్కరించుకొని భక్తులకు బంగారు శంఖుతో తీర్థం ఇవ్వనున్నట్లు చెప్పారు. భక్తులు క్యూపద్ధతిని పాటించి ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకొని ఆశీస్సులు అందుకోవాలని పోతన శ్రీనివాసరావు కోరారు.

# మున్సిపల్ కార్యాలయంలో గ్రీవెన్స్

తెనాలి మున్సిపాలిటీ డిసెంబర్22(ప్రభాతవార్త): ప్రతి సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే, ప్రజా



ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (గ్రీవెన్స్) కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె.రామఅప్పలనాయుడు పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.స్వీకరించిన అర్జీలను సంబంధిత విభాగాధిపతులకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా పంపించారు.టౌన్ ప్లానింగ్ విభాగము అర్జీదారునికి సంబంధించిన అస్థిని మార్గ్ అపార్ట్ మెంటు వెనుక వైపు (దక్షిణ) కాంపౌండ్ వాల్ 15 అడుగుల ఎత్తుగా నిర్మించారని,అలాగే ఇంజనీరింగ్ విభాగము మున్సిపల్ ఓపెన్ ఆడిటోరియమ్ వైపు వంగుతున్న భారీ చెట్టు తొలగింపుకు వచ్చిన అర్జీ. వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరిస్తామని కమీషనర్ తెలిపారు

# పిజిఆర్ఎస్‌కు తొమ్మిది అర్జీలు

పొన్నూరు, డిసెంబర్ 22,ప్రభాతవార్త: పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్)కు వివిధ సమస్యలకు సంబంధించి తొమ్మిది అర్జీలు అందినట్లు తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ తెలిపారు. వీటిలో రెవెన్యూకు-6, పంచాయితీరాజ్‌కు-1, విద్యుత్‌శాఖకు-1, సర్వేకి-1 అర్జీ అందినట్లు చెప్పారు. పరిష్కారం కోసం ఆయా



శాఖలకు అర్జీలను పంపినట్లు తెలిపారు. ప్రతి సోమవారం జరిగే ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని అర్జీలు సమర్పించి సమస్యలు పరిష్కరించుకోవాలని తహశీల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ ఆలేటి మాధవి, మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామారావు, ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు, డిప్యూటీ ఎంపిడిఓ వేములు శ్రీనివాసరావు, మండల విద్యాశాఖాధికారి దూపం రాజు, మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు, వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పచ్చలతాడిపర్రు విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

పొన్నూరు, డిసెంబర్ 22,ప్రభాతవార్త: మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పవర్‌లిఫ్టంగ్‌లో జాతీయస్థాయికి ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు జిబిఎస్ బవసయ్య తెలిపారు. ఈ నెల 21వ తేదీన జగ్గయ్యపేటలో జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఎంపికలో నెగ్గారని చెప్పారు. విభిన్న కేటగిరీలలో షేక్ నఫీసా, కె.లాస్య, టి.అలేఖ్య, డి.శ్రావణి, ఎం.అజయ్‌బాబు బంగారు పతకాలు సాధించారన్నారు. 2026 జనవరి 18వ తేదీన హరిద్వార్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని చెప్పారు. జి.నవీన్, నగేష్, కె.జాషువా, బి.మాధవ రజిత పతకాలు సాధించారన్నారు. ఫిజికల్ డైరెక్టర్ డి.సరళాదేవిని, జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు, ఇతర ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

# క్రీస్తు బోధనలు ఆచరణీయం : తహశీల్ధార్ సిద్ధార్ధ

కొల్లిపర,డిసెంబరు 22 ప్రభాతవార్త: ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయమని తహశీల్ధార్ గుమ్మడి సిద్ధార్ధ అన్నారు. సోమవారం మండల కేంద్రం కొల్లిపర




తహశీల్ధార్ కార్యాలయంలో సెమీక్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురు డీలర్లు..అధికారులు ప్రార్ధనలు నిర్వహించి ఏసు క్రీస్తు గురించి పలు సందేశాలను తెలిపారు.ఈ సందర్భంగా సిద్ధార్ధ మాట్లాడుతూ ఉన్నదానిలో తోటి వారికి సాయం చేయటమే క్రీస్తు బోధనల పరమార్ధం అన్నారు.అన్ని మతాలు సమానమని ఒకరిని ఒకరు గౌరవించుకోవటం సంప్రదా యమన్నారు.అనంతరం తహశీల్ధార్ సిద్ధార్ధతో




పాటు ఎస్ఓ మనోహర్‌రెడ్డి,పాస్టర్ ధమ్‌సన్‌లు కేక్ కట్ చేసి అందరికీ కిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమంలో ఆర్ఐ వంశీకృష్ణ ,సర్వేయర్ హరికృష్ణ,వివిధ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలను అరికట్టేందుకు "సంకల్పం"

తెనాలి టౌన్ డిసెంబర్22(ప్రభాతవార్త): మాదక ద్రవ్యాలపై పోరాటానికి గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్ ప్రత్యేక అస్త్రం. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఉత్తర్వుల మేరకు తెనాలి




రూరల్ మండలం పరిధిలో మాదక ద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు "సంకల్పం" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెనాలి డీఎస్పీ జనార్ధన రావు, తెనాలి రూరల్ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్ మరియు తాలూకా సబ్ ఇన్స్పెక్టర్ కే.ఆనంద్ వెల్లడించారు.సోమవారం తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బుర్రిపాలెం రోడ్డులో గల గుప్తా పీజీ కాలేజ్ లో తెనాలి రూరల్ పోలీసు వారి ఆధ్వర్యంలో "సంకల్పం" కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని అన్ని కాలేజీల విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే ప్రమాదాలు, దుష్ప్రభావాలపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.ఇటీవలి కాలంలో కొంతమంది కాలేజీ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు ఆకర్షితులవుతూ, వాటికి బానిసలై తమ భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతున్నారని, కొన్నిసార్లు నేర కేసుల్లో కూడా ఇరుక్కొంటున్నారని పోలీసు వారు ఆందోళన వ్యక్తం చేశారు.అలాంటి విద్యార్థుల్లో మార్పు తీసుకురావడం, మాదక ద్రవ్యాల అన్నివిధమైన అనర్థాలు వారికి తెలియజేయడం, సరైన దిశలో నడిపించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. మాదక ద్రవ్యాలకు బానిసలైనవారిని గుర్తించి, వారిని డ్రగ్ డీ-అడిక్షన్ సెంటర్లకు పంపించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే చర్యలు తీసుకుంటామని చెప్పారు. సంకల్పం" కార్యక్రమం రెండు దశల్లో నిర్వహించబడనుందని,మొదటి దశలో మండలం లోని అన్ని కళాశాలల్లో విద్యార్థులకు మాదక ద్రవ్యాల ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు.రెండవ దశలో విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వారి పిల్లల్లో కనిపించే ప్రవర్తనా మార్పులు, అనుమానాస్పద లక్షణాలు, మాదక ద్రవ్యాల నుంచి దూరం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలను గురించి తెనాలి రూరల్ పోలీసులు వివరించారు. తెనాలి పోలీసు వారు ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా యస్పి వకుల్ జిందాల్ ఉత్తర్వుల మేరకు అన్ని కాలేజీల్లో విద్యార్థులతో కలిపి ఈగల్ టీమ్స్ నీ ఏర్పాటు చేసి, పలు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, ఈ "సంకల్పం" కార్యక్రమంతో అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థులచేత డ్రగ్స్ లేని సమాజానికి దారి చూపుతామని సంకల్పం ప్రోగ్రామ్ యొక్క ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి జనార్దన్ రావు రూరల్ ఇన్స్పెక్టర్ నాయిబ్ రసూల్, రూరల్ యస్.ఐ కే.ఆనంద్ మరియు పోలీస్ సిబ్బంది, కాలేజీ యాజమాన్యం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అనాథ శవానికి అంత్యక్రియలు



తెనాలి టౌన్ డిసెంబర్22(ప్రభాతవార్త): సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలోని మార్కెట్ వంతెనపై గల ఫుట్ పాత్ వద్ద గుర్తుతెలియని అనాథ మహిళాశవానికి అంత్యక్రియలు నిర్వహించిన శ్రీ శివలింగేశ్వరస్వామి భక్త బృందం సేవా సమితి సభ్యులు.త్రీ టౌన్ పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు, సోమవారం ఉదయం మార్కెట్ వంతెన ఫుట్ పాత్ పై, సుమారు 55సంవత్సరాల గుర్తుతెలియని మహిళ మృతి చెందిన సమాచారంతో, పోలీసులు విచారించగా, ఆమెకు ఎవ్వరు లేరని తెలిసి, శ్రీ శివలింగేశ్వరస్వామి భక్త బృందం సభ్యులకు తెలుపగా,సేవాసమితి అధ్యక్షులు కుర్రా శ్రీను తమబృందం సహకారంతో తమవాహనంలో బుర్రిపాలెం రోడ్డులోని మహాప్రస్థానంలో, అనాథశవాన్ని ఖననం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లెల వాసు,రాంబాబు,పోతురాజు మరియు సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

23-12pg10exHV 12 GNT_23-12pg10exHV.qxd 22/Dec/25 9:46 PM Page 1



# టీమిండియా 'వైస్'కు బ్రేక్




## గిల్ కెరీర్‌కు పెద్ద సవాల్

### పేలవ ఫామ్, స్ట్రైక్ రేట్ సమస్య

**న్యూఢిల్లీ:** టి20 వరల్డ్ కప్ 2026 కోసం ప్రకటించిన భారత జట్టులో టీమిండియా వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ పేరు లేకపోవడం సంచలనమైంది. భవిష్యత్తు సూపర్ స్టార్‌గా, టీమిండియా కాబోయే కెప్టెన్‌గా భావించిన గిల్‌ను కనీసం రిజర్వ్ ఆటగాడిగా కూడా పరిగణించక పోవడం వెనుక ఉన్న పరిణామాలను విశ్లేషిస్తే పలు ఆసక్తికర విషయాలు కనిపిస్తున్నాయి. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ జోడీ టీమ్ కాంబినేషన్ విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. పక్కా వ్యూహంతోనే గిల్‌ను పక్కన పెట్టారనేది స్పష్టమవుతోంది. గిల్‌ను వైస్ కెప్టెన్సీ నుంచి తొలగించి, ఆ బాధ్యతలను అక్షర్ పటేల్‌కు అప్పగించడం ద్వారా బిసిసిఐ ఒక స్పష్టమైన సంకేతాన్ని ఇచ్చింది. జట్టులో ఆల్ రౌండ్ సామర్థ్యంఉన్న ఆటగాళ్లకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఈ నిర్ణయం చెబుతోంది. అక్షర్ బ్యాటింగ్, బౌలింగ్‌తోపాటు ఫీల్డింగ్‌లోనూ అదనపు బలాన్ని ఇస్తాడు. ఒక స్పెషలిస్ట్ బ్యాటర్ కంటే మ్యాచ్ విన్నర్‌గానిలిచే ఆల్‌రౌండర్లే టి20 ఫార్మాట్‌కు అవసరమని సెలెక్టర్లు గట్టిగా నమ్మడమే గిల్ పక్కన పెట్టబడటానికి అసలు కారణం. గత 15 అంతర్జాతీయ టీ20ల్లో గిల్ ప్రదర్శన ఆశించిన స్థాయిలో లేదు. కేవలం 291 పరుగులు మాత్రమే చేయడం, అందులోనూ ఒక్క ఫిఫ్టీ కూడా లేకపోవడం సెలెక్టర్ల నమ్మకాన్ని దెబ్బతీసింది. ముఖ్యంగా సౌతాఫ్రికా వంటి కీలక సిరీస్‌లో విఫలం కావడం అతని అవకాశాలను దెబ్బతీసింది. ఆధునిక టి20 క్రికెట్‌లో ఓపెనర్లు పవర్‌ప్లేను గరిష్టంగా ఉపయోగించుకోవాల్సి ఉండగా, గిల్ ఇన్నింగ్స్ ఆరంభంలో నెమ్మదిగా ఆడుతున్నాడనే విమర్శలు ఉన్నాయి. ఇక టీమిండియాకు అటాకింగ్ బ్యాటర్ల అవసరం అనేది వెల్లడైంది. 2026 ప్రపంచకప్ వేదికలైన భారత్, శ్రీలంకలోని పిచ్‌లు టోర్నమెంట్ సాగుతున్న కొద్దీ నెమ్మదించే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఇన్నింగ్స్ ఆరంభం నుంచే బౌలర్లపై విరుచుకుపడే బ్యాటర్లు కావాలని భావిస్తోంది. గిల్ క్లాసిక్ ఆటతీరుకంటే, అభిషేక్ శర్మ వంటి విధ్వంసక ఓపెనర్లు లేదా స్పిన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనే సంజూ శామ్సన్ వంటి ఆటగాళ్లు జట్టుకు ఎక్కువ ప్రయోజనకరమని సెలక్షన్ కమిటీ భావించింది. టాప్ ఆర్డర్‌లోనే వికెట్ కీపింగ్ చేయగలిగే సంజూ, ఇషాన్ కిషన్‌ఉంటే, లోయర్ ఆర్డర్‌లో రింకూసింగ్ వంటి స్పెషలిస్ట్ ఫినిషర్‌కు చోటు కల్పించడం ఈజీ అవుతుంది. రింకూ సింగ్ రాకతో బ్యాటింగ్ డెప్త్ పెరగడం కోసం ఒక టాప్ ఆర్డర్ బ్యాటర్‌ను తగ్గించాల్సి రావడం గిల్‌కు ప్రతికూలంగా మారింది. ఈ నిర్ణయం శుభ్‌మన్ గిల్ కెరీర్‌కు ఒక పెద్ద సవాల్ వంటిది. మళ్లీ తన ఫామ్‌ను నిరూపించు కుని జట్టులోకి రావాలంటే దేశవాళీ, ఐపిఎల్ ప్రదర్శనలపై ఆధారపడాల్సి ఉంటుంది.

ఆట




## ఆసియా టూర్ ఫైనల్‌లో..

# గోల్ఫ్ రన్నరప్‌గా శౌర్య

**న్యూఢిల్లీ:** ఆసియా టూర్ క్వాలిఫైయింగ్ ఫైనల్ స్టేజ్‌లో భారత్‌కు చెందిన 22 ఏళ్ల రైజింగ్ స్టార్ శౌర్య భట్టాచార్య రన్నరప్‌గా నిలిచి 2026 ఆసియా టూర్ సీజన్‌కు ఆడే హక్కులను పొందాడు. చివరి రౌండ్‌ను ఒక షాట్ ఆధిక్యంతో ప్రారంభించిన శౌర్య ఆఖరి 7 హోల్స్‌లో మూడింటిలో బోగీలను పడగొట్టే ముందు అగ్రస్థానం కోసం గట్టి పోటీ పడ్డాడు. గోల్ఫ్ క్లబ్‌లో సోమవారం జరిగిన ఐదు రౌండ్ల మొత్తం 16-అండర్-పార్‌తో విజయాన్ని సాధించిన చైనాకు చెందిన లిన్ యుక్సిన్ కంటే ముగింపు రౌండ్ 72 అతనికి ఒక స్ట్రోక్ దూరంలో ఉంది. రెండుసార్లు ఆసియాపసిఫిక్ అమెచ్యూర్ ఛాంపియన్ అయిన లిన్, 67తో భట్టాచార్యను ఓడించి, 15-అండర్ వద్ద ముగించాడు. అగ్రస్థానంలో టై కావడానికి పార్‌ఫోర్ 18వ స్థానంలో పార్ అవసరం కావడంతో శౌర్య హోల్‌ను బోగ్ చేసి రెండవ స్థానానికి సరిపెట్టుకున్నాడు. మరో ముగ్గురు భారత్ ఆటగాళ్లు టాప్ 35లో నిలిచి ఆసియా టూర్ కార్డులను కైవసం చేసుకున్నారు. రషీద్ ఖాన్ 68 స్కోరుతో 7అండర్‌లో టై 15వ స్థానంలో నిలవగా, అజితేష్ సంధు చివరి రౌండ్ 67తో దూసుకెళ్లి 6అండర్‌లో టై 19వ స్థానంలో ముగించాడు. 5అండర్‌లో టై అయిన 12 మంది ఆటగాళ్లతో జరిగిన ఐదుహోల్ ప్లేఆఫ్ తర్వాత శుభం జగ్లాన్ తుది కార్డును పొందాడు. ఖలీన్ జోషి తృటిలో ఈ రేసును కోల్పోయారు. ఫైనల్ హోల్‌ను బోగీ చేసిన తర్వాత 4అండర్ వద్ద ముగించారు. కార్తీక్ సింగ్ (74), హనీ బైసోయా (78) టై57వ, ఎస్ చిక్కరంగప్ప (73) టై64వ స్థానంలో నిలిచారు, ముగ్గురూ పరిమిత హోదాను పొందారు.

## గ్లోబల్ చెస్ లీగ్ మూడో ఫైనల్‌కు త్రివేణి కింగ్స్




### భారత్ గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి ఓటమి

**న్యూఢిల్లీ:** గ్లోబల్ చెస్ లీగ్ 2025లో హౌ యిఫాన్ పునరాగమనంతో త్రివేణి కాంటినెంటల్ కింగ్స్ వరుసగా మూడో ఫైనల్‌కు చేరుకుంది. ఈ గ్లోబల్ చెస్ లీగ్‌లో హౌ యిఫాన్ తన పాత ప్రత్యర్థి కోనేరు హంపీని ఓడించింది. ఈ లీగ్ మొదటి అర్ధభాగంలో హౌ యిఫాన్ అద్భుతంగా రాణించింది. ఆమె ఆరు ఆటల్లో ఒకదాన్ని మాత్రమే గెలుచుకోగా, మరో రెండింటిని డ్రా చేసుకుని ఇంకో మూడింటిని కోల్పోయింది. అయితే, తరువాత యిఫాన్ వరుసగా మూడు ఆటలను గెలుచుకుంది. రెండు ఆటల్లోనూ నల్లటి పావులతో ఆమె అద్భుతమైన ప్రదర్శన చేసింది. అప్‌గ్రాడ్ ముంబా మాస్టర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హౌ తన పాత ప్రత్యర్థి కోనేరు హంపీతో తలపడింది. మాజీ ప్రపంచ రాపిడ్ మరియు బ్లిట్జ్ ఛాంపియన్ అయిన హంపి ఒక్క గేమ్ కూడా ఓడిపోలేదు. కానీ హౌ ఎండ్ గేమ్ ఆమెను ఓడించింది. ఈ రెండు మ్యాచ్‌ల విజయాలతో ఎస్‌జి పైపర్స్ పాయింట్ల పట్టికలో రెండవ స్థానానికి చేరుకుంది. ప్రస్తుతం ఆ జట్టు 15 మ్యాచ్ పాయింట్లు, 78 గేమ్ పాయింట్లతో ఉంది. కానీ త్రివేణి కాంటినెంటల్ కింగ్స్ కంటే చాలా వెనుకబడి ఉంది. వాస్తవానికి, డిఫెండింగ్ ఛాంపియన్, గంగాస్ గ్రాండ్‌మాస్టర్స్‌పై 14-5 తేడాతో విజయం సాధించిన తర్వాత, ఇంకా ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే మళ్లీ ఫైనల్‌కు చేరుకుంది.

## 3వ టెస్ట్‌లో.. న్యూజిలాండ్ ఘన విజయం




### వెస్టిండీస్‌ను ఓడించి సిరీస్ కైవసం

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ ఘన విజయం సాధించి సిరీస్‌ను కైవసం చేసుకుంది. మూడో టెస్టులో కివీస్ 323 పరుగుల తేడాతో వెస్టిండీస్‌ను ఓడించి, 2-0 సిరీస్ విజయాన్ని సాధించింది. 462 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన వెస్టిండీస్ సెకండ్ ఇన్నింగ్స్‌లో 138 పరుగులకే కుప్పకూలింది. 43/0 ఓవర్ నైట్ స్కోర్‌తో ఐదో రోజు మౌంట్ మోంగనుయ్‌లో సోమవారం ఆటను ప్రారంభించిన కరేబియన్ జట్టు 95 పరుగుల వ్యవధిలోనే మొత్తం 10 వికెట్లు కోల్పోయింది. కివీస్ బౌలర్ల ధాటికి వెస్టిండీస్ బ్యాటర్లు విలవిల్లాడారు. ఓపెనర్ బ్రాండెన్ కింగ్ (67) మినహా మిగిలిన ప్లేయర్లంతా దారుణంగా విఫలమయ్యారు. న్యూజిలాండ్ బౌలర్లలో జాకబ్ డఫీ మరోసారి 5 వికెట్లతో సత్తా చాటగా, అజాజ్ పటేల్ 3 వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్లు నష్టానికి 575 పరుగులు చేసింది. ఓపెనర్ దెవాన్ కాన్వే (227) డబుల్ సెంచరీతో చెలరేగగా టామ్ లాథమ్ (137) కదం తొక్కాడు. అనంతరం విండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 420 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్లు బ్రాండన్ కింగ్ (63), జాన్ కాంప్‌బెల్ (45) మంచి ఆరంభం ఇవ్వగా, కవెమ్ హాడ్జ్ (123) అజేయ సెంచరీతో ఆకట్టుకున్నాడు. తర్వాత రెండో ఇన్నింగ్స్‌లోనూ కివీస్ ఓపెనర్లు దంచికొట్టారు. కాన్వే (101), లాథమ్స్ (101) సెంచరీలతో మెరిశారు. దీంతో కివీస్ రెండో ఇన్నింగ్స్‌ను 306/2 వద్ద డిక్లేర్ చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో లభించిన ఆధిక్యాన్ని జోడించి విండీస్ ముందు 452 లక్ష్యాన్ని బ్లాక్ క్యాప్స్ ఉంచింది. ఈ భారీ లక్ష్యాన్ని ఛేదించలేక కరేబియన్ జట్టు చతికిలపడింది.

## విజయ్ హజారే ట్రోఫీ జట్టులో..

# గిల్, అర్ష్‌దీప్, అభిషేక్‌కు చోటు




**న్యూఢిల్లీ:** భారత ఓపెనర్లు శుభ్‌మన్ గిల్ మరియు అభిషేక్ శర్మ, పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌తో పాటు, పంజాబ్ 18 మందితో కూడిన విజయ్ హజారే ట్రోఫీ జట్టులో చోటు దక్కించుకున్నారు. ఈ ముగ్గురితో పాటు, జట్టులో ప్రభ్‌సిమ్రాన్ సింగ్, నమన్ ధీర్, అన్మోల్‌ప్రీత్ సింగ్, రమణ్‌దీప్ సింగ్, సన్వీర్ సింగ్, హర్‌ప్రీత్ బ్రార్, గుర్నూర్ బ్రార్ మరియు క్రిష్ భగత్ కూడా ఉన్నారు. గత సీజన్‌లో క్వార్టర్ ఫైనలిస్టులుగా నిలిచిన పంజాబ్, ఎలైట్ గ్రూప్ సిలో ఉంది. ఈ నెల 24న మహారాష్ట్రతో తమ ప్రచారాన్ని ప్రారంభిస్తుంది. జైపూర్‌లో ఏడు లీగ్ మ్యాచ్‌లను ఆడుతుంది. లీగ్‌దశ మ్యాచ్‌లు జనవరి 8న ముగుస్తాయి. అయితే, గిల్, అభిషేక్ మరియు అర్ష్‌దీప్‌ల లభ్యత అస్పష్టంగానే ఉంది, ఎందుకంటే జనవరి 11 నుండి న్యూజిలాండ్‌తో భారత్ మూడు వన్డేలు, ఆ తర్వాత జనవరి 21 నుండి ఐదు టీ20లు ఆడనుంది. టీ20 ప్రపంచ కప్, న్యూజిలాండ్ టీ20 ల కోసం జట్టు నుండి తొలగించబడిన శుభమాన్ గిల్ ఒడిఐ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు, అభిషేక్ మరియు అర్ష్‌దీప్ టీ20 జట్టులో భాగంగా ఉంటారు. కాగా అంతకుముందు, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్ ఇప్పటికే ఢిల్లీ జట్టు ప్రాబబుల్స్ జాబితాలో ఉన్నారు. ఈ జంట జనవరి 11 నుండి 17, 2026 వరకు న్యూజిలాండ్‌తో జరిగే భారత వన్డే సిరీస్ వరకు ఢిల్లీకి అందుబాటులో ఉంటారు. ఇంతలో, మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ కూడా విజయ్ హజారే ట్రోఫీ మొదటి రెండు ఆటలకు ముంబై జట్టులో చోటు దక్కించుకున్నాడు.

# ఐటి, మెటల్ రంగాల్లో భారీ కొనుగోళ్లు

### లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

వాణిజ్యం



**ముంబయి, డిసెంబరు 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు వారం ప్రారంభంలో భారీ లాభాలతో ముగిశాయి. గ్లోబల్ మార్కెట్లలో మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ, గత సెషన్‌లో కనిపించిన సానుకూలతను కొనసాగించాయి. ముఖ్యంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), మెటల్ రంగాల షేర్లలో పెద్ద ఎత్తున కొనుగోళ్లు జరగడం సూచీల పెరుగుదలకు దోహదపడింది. భారత్‌న్యూజిలాండ్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై నెలకొన్న సానుకూల అంచనాలు కూడా ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలపరిచాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, బీఎస్ఈ సెన్సెక్స్ 638.12 పాయింట్లు లాభపడి 85,567.48 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 195.20 పాయింట్లు పెరిగి 26,161.60 వద్ద ముగిసింది. మార్కెట్లలోని ఈ ర్యాలీలో బ్రాడర్ మార్కెట్లు కూడా పాలుపంచుకున్నాయి. నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 1.17 శాతం, నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.84 శాతం చొప్పున లాభపడ్డాయి. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 2.06 శాతం వృద్ధితో టాప్ పెర్ఫార్మర్‌గా నిలిచింది. నిఫ్టీ మెటల్ ఇండెక్స్ కూడా 1.41 శాతం లాభపడింది. అయితే, నిఫ్టీ వినియోగరం ఉత్పత్తుల సెక్టార్ మాత్రం 0.16 శాతం స్వల్ప నష్టంతో ముగిసింది. బీఎస్ఈలో ట్రెంట్, ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు టాప్ గెయినర్స్‌గా నిలవగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కోటక్ మహీంద్రా బ్యాంక్, లార్సెన్ అండ్ టుబ్రో (ఎల్అండ్‌టీ) నష్టాలు చవి చూశాయి. ఎన్ఎస్ఈలో ట్రెంట్, శ్రీరామ్ ఫైనాన్స్, విప్రో అత్యధికంగా లాభపడగా, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, ఎస్‌బీఐ షేర్లు నష్టపోయాయి. మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, నిఫ్టీ 26,050-26,100స్థాయిని దాటి బ్రేక్ అవుట్‌ను ధ్రువీకరించింది. సూచీ 25,950- 26,000 మద్దతు స్థాయి పైన ఉన్నంతవరకు మార్కెట్ బుల్లిష్‌గానే ఉంటుంది. 26,200 పైన స్థిరంగా ముగిస్తే 26,300-26,500 స్థాయి లకు చేరే అవకాశం ఉందని విశ్లేషించారు. అయితే, అంతర్జాతీయ వాణిజ్య చర్చలు, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, ముడి చమురుధరల అస్థిరత వంటి అంశాల పట్ల ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. బిఎస్ ఇలో మొత్తం 2794 కంపెనీల షేర్లు లాభాల్లో ముగిస్తే 1515 షేర్లు క్షీణించాయి. 204కంపెనీల షేర్లు స్థిరంగా కొనసాగాయి. డాలరుతో రూపాయి మారకం విలువలు 89.67ఉంచి మరికొంతక్షీణించి 89.75 చేరింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్స్ ఫిబ్రవరి ఐదోతేదీ సెటిల్మెంట్లు 1.39 శాతం పెరిగి 1,36,059 రూపాయలుగా నిలిచింది. కమోడిటీపరంగా బ్రెంట్‌ముడిచమురు ఫిబ్రవరి సెటిల్మెంట్ 68సెంట్లు బలపడి 61.15డాలర్లకు చేరింది. ఇక బిఎస్‌ఇలో మిడ్‌క్యాప్ సూచీ 0.86శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 1.12 శాతం చొప్పున పెరిగాయి.

# పసిడి ధరలకు మళ్లీ రెక్కలు..



**ముంబయి, డిసెంబరు 22:** బంగారం ధరలు మరోసారి ఆకాశాన్నంటాయి. సోమవారం దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో పసిడి ధరలు సరికొత్త జీవనకాల గరిష్ఠాలను తాకాయి. సురక్షితమైన పెట్టుబడిగా బంగారానికి డిమాండ్ పెరగడంతో ధరలు పరుగులు పెట్టాయి. ఎంసీఎక్స్ మార్కెట్‌లో 10 గ్రాముల బంగారం ఫ్యూచర్స్ ధర 1.21 శాతం పెరిగి రూ.1,35,824 వద్ద ఆల్ టైమ్ రికార్డును నమోదు చేసింది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 4,383.73 డాలర్లకు చేరి సరికొత్త రికార్డు సృష్టించింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించవచ్చన్న అంచనాలు, డాలర్ బలహీనపడటం, ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక, వాణిజ్య ఉద్రిక్తతలు బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని నిపుణుల అంచనా. ఈ ఏడాదిలో ఇప్పటివరకు బంగారం ధర ఏకంగా 67 శాతం పెరిగింది.1979 తర్వాత ఒకే సంవత్సరంలో పసిడి ధర ఈ స్థాయిలో పెరగడం ఇదే మొదటిసారి.ప్రపంచ వ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు పెద్ద ఎత్తున బంగారాన్ని కొనుగోలు చేస్తుండటం కూడా ధరల పెరుగుదలకు దోహదప డుతోంది. బంగారం బాటలోనే వెండి కూడా పరుగులు పెడుతోంది. ఎంసీఎక్స్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.2,13,999కి చేరి రికార్డు సృష్టించింది. అయితే, ఢిల్లీ స్పాట్ మార్కెట్‌లో మాత్రం లాభాల స్వీకరణ కారణంగా వెండి ధర స్వల్పంగా తగ్గింది. నిపుణుల అంచనాల ప్రకారం, స్వల్పకాలంలో బంగారం ధరల్లో ఒడుదొడుకులు కొనసాగవచ్చు.

**ఔన్స్ బంగారం 4383.73 డాలర్లు**

అయితే, 2026 ప్రారంభం నాటికి 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,000 నుంచి రూ.1,45,000 స్థాయికి చేరే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రస్తుతం ముంబై, ఢిల్లీ, చెన్నై వంటి ప్రధాన నగరాల్లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర సుమారుగా రూ. 1,34,270గా ఉంది.

# భారత్-న్యూజిలాండ్‌ల స్వేచ్ఛా వాణిజ్యఒప్పందం ఖరారు..

### ఆరేడునెలల్లో భారత్ ఉత్పత్తులకు ఇక కివీస్‌లో సుంకాలు నిల్..



**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** భారత్ న్యూజిలాండ్‌ల మధ్య స్వేఛ్ఛా వాణిజ్య ఒప్పందం ఖరారుకావడంతో ఇపుడు ఎగుమతులపరంగా భారత్ అన్ని రంగాల ఉత్పత్తులకు న్యూజిలాండ్ మార్కెట్‌లో ఎలాంటి సుంకాలు లేకుండా వ్యాపారంచేసుకునే వీలు కలుగుతోంది. న్యూజిలాండ్ భారత్ ద్వైపాక్షిక వాణిజ్యంలో 95శాతం ఉత్పత్తులపై సుంకాలను 70శాతం నుంచి మరింత సులభతరం చేసింది. అలాగే ఒప్పందం ప్రకారం న్యూజిలాండ్ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు భారత్ 15 ఏళ్లపాటు 20 బిలియన్ డాలర్లవరకూ ఇన్వెస్ట్‌చేయాలి. న్యూజిలాండ్ సమిష్టి ఎఫ్‌డిఐ భారత్‌లోకి 9 మిలియన్ డాలర్లు మాత్రమే ఉంది. ప్రధాని నరేంద్రమోడీ న్యూజిలాండ్‌ప్రధానమంత్రి క్రిస్టఫర్ లక్సన్‌తో మాట్లాడిన తర్వాత డీల్ ఖరారయింది. ఇదొక చరిత్రాత్మక ఒప్పందం అని ఇరువురునేతలు పేర్కొన్నారు. మరో రెండు మూడునెలల్లో ఒప్పందంపై సంతకాలు జరుగుతాయి. న్యూజిలాండ్‌కు పార్లమెంటరీ ఆమోదం కావాల్సి ఉంటుంది. వచ్చే ఆరేడునెలల్లో ఎఫ్‌టిఎ అమలులోకి వస్తుందన్న అంచనాలున్నాయి. దీనితో భారత్‌నుంచి వెళ్లే అన్ని రకాల ఎగుమతులు అంటే టెక్స్‌టైల్స్, దుస్తులు, తోళ్లు, పాదరక్షలు,మెరైన్ ఉత్పత్తులు అన్నింటిపైనా జీరో సుంకాలే ఉంటాయి. న్యూజిలాండ్‌లో మూడేళ్లపాటు నివసించేందుకు వీలుగా ఐదువేలవరకూ తాత్కాలిక వీసాలను కూడా వృత్తినిపుణులకు మంజూరుచేస్తుంది. డెయిరీ ఇతర వ్యవసాయ సంబంధిత ఉత్పత్తులను మాత్రం ఈ డీల్‌నుంచి మినహాయించారు. ఇక వైన్, వులెన్ వంటి ఉత్పత్తులపరంగా ఆస్ట్రేలియాతోజరిగిన ఒప్పందం తరహాలోనే ముందుకువెళ్లాలనినిర్ణయించారు. తేనె, కివి, యాపిల్స్, అల్బుమిన్స్, పాల ఉత్పత్తులు అన్నీ కూడా ఈ ఒప్పందంపరిధిలోకి వస్తాయి. రెండుదేశాలమధ్య వాణిజ్యం 2025లో 1.3 బిలియన్ డాలర్లకు చేరింది. వస్తుసేవలపరంగా గత ఏడాది 2.4 బిలియన్ డాలర్లవరకూ ఉంటే సేవలరంగంలో 1.24 బిలియన్ డాలర్లుగా ఉంది. న్యూజిలాండ్‌లో ఇపుడు సిబ్బందికొరత అధికంగా ఉంది. 2045నాటికి ఆ దేశంలో 2.50 లక్షలమంది ఉద్యోగుల కొరత ఉంటుందని అంచనా. వృత్తినిపుణులు అవసరం మరింతగా ఉంటున్నందున భారత్‌ణుంచి వీరికి డిమాండ్ మరింతపెరుగుతుంది.

## ఫాక్స్‌కాన్‌లో 30 వేలమంది నియామకాలు

### 80 శాతం మంది మహిళలే కావడం విశేషం




**బెంగళూరు, డిసెంబరు 22:** ఐఫోన్ తయారీదారు ఫాక్స్‌కాన్ తన బెంగళూరు యూనిట్‌లో అత్యధికంగా 30వేలమంది కార్మికులను నియమించుకుంది. అందులోనూ బెంగళూరు సమీపంలోని దేవనహళ్లి యూనిట్‌లో ఐఫోన్ తయారీ యూనిట్‌లో పనిచేస్తున్న మొత్తం సిబ్బందిలో 80శాతం మంది మహిళలే వీరంతా కూడా 19 నుంచి 24 ఏళ్లలోపువారే ఉన్నారు. అందరికీ ఇదే మొదటిసారి ఉద్యోగం సాధించినవారే కావడం గమనార్హం. 300 ఎకరాల్లో అతిపెద్దయూనిట్‌గా ఉన్న ఈ ఫాక్స్‌కాన్ యూనిట్ దేశంలోనే అత్యధిక సంఖ్యలో మహిళలను నియమించుకున్న సంస్థగా రికార్డు సాధించింది. కర్ణాటకకు ఇరుగుపొరుగుననే ఉన్న రాష్ట్రాలనుంచే ఎక్కువమంది ఉద్యోగులు ఈ యూనిట్‌లో నియామకాలు సాధించారు. ఈ ఏడాది ఏప్రిల్ మేనుంచే ఉత్పత్తిని ప్రారంభించింది. ఐఫోన్ 16ను తయారుచేస్తోంది. ఐఫోన్ 17 ప్రొమ్యాక్స్‌ను కూడా చేపడుతోంది. విదేశాలకు ఎగుమతులు జరిపిన ఐఫోన్లలో సింహభాగం ఇక్కడ తయారుచేసినవే కావడం గమనార్హం. ఫాక్స్‌కాన్ ఫ్యాక్టరీలో సుమారు 50వేలమందికిపైగా పనిచేస్తున్నారు. వచ్చే ఏడాదికి పూర్తి స్థాయి ఉత్పత్తిసామర్థ్యం సాధిస్తుంది. అనేక డార్మిటరీలు కూడా ఇప్పటికే మహిళా వర్కర్లకోసం ఏర్పాటుచేసారు. అదనపు వసతికోసం మరిన్ని బ్లాక్‌లనుకూడా ఈ ఫ్యాక్టరీలో ఏర్పాటుచేస్తున్నారు. దేశంలో యాపిల్‌ఫోన్ల తయారీ కోసం మాతృ సంస్థతో ఒప్పందంచేసుకున్న ఫాక్స్‌కాన్ సంస్థ చెన్నై బెంగళూరు వంటిప్రధాన నగరాల్లో యూనిట్లు ఏర్పాటుచేసి ఐఫోన్లను తయారుచేస్తున్న సంగతి తెలిసిందే.

## దక్షిణాఫ్రికా ట్విజ్జాను కొనుగోలుచేసిన వరుణ్ బేవరేజెస్




**ముంబయి, డిసెంబరు 22:** పెప్సికో హోల్ బాటిలింగ్ ఇండియా కంపెనీ దక్షిణాఫ్రికా ఉత్పత్తిదారు శీతలపానీయాల ఉత్పత్తిసంస్థ ట్విజ్జా ప్రొప్రైటరీని కొనుగోలుచేసింది. 1118.7కోట్లకు ఈ మొత్తం ఆస్తులు కొనుగోలు చేసినట్లుప్రకటించింది. విబిఎల్ దక్షిణాఫ్రికా అనుబంధ సంస్థ బెవ్‌కో ద్వారా ఈకొనుగోలు జరిపింది. ఆఫ్రికా ప్రాంతంలో తమ శీతల పానీయాల మార్కెట్‌ను మరింత విస్తరించేందుకువీలుగా ఈకొనుగోలు చేసినట్లు కంపెనీ చెపుతోంది. అలాగే వరుణ్ బేవరేజెస్ మరో మూడు ఉత్పత్తి సంస్థలను కూడా రాబట్టింది. ఒకటి కేప్‌టౌన్, క్వీన్స్‌టౌన్; మిడిల్‌బర్గ్‌లల్లో ఉన్న యూనిట్లనున కొనుగోలుచేసింది. ట్విజ్జా ఈఏడాది జూన్‌నాటికి రూ.901.9 కోట్ల రూపాయలు టర్నోవర్‌నుప్రకటించింది. 71 మిలియన్ల 80జడ్ కేసులు విక్రయించింది. వచ్చే ఏడాది జూన్ 30 నాటికి ఈ లావాదేవీ మొత్తంపూర్తవుతుంది. అప్పటినుంచి ట్విజ్జా వరుణబేవరేజెస్‌కు అనుబంధంగా పనిచేస్తుంది. వరుణ్‌బేవరేజెస్ శీతలపానీయాల్లో భారీస్థాయిలో విస్తరణ చేపట్టింది. 2025లో మొదటి తొమ్మిదినెలల్లో కొంత అమ్మకాలు మందగమనంగానే ఉన్నాయి. ప్రకృతి వైపరీత్యాలకారణంగా మందగించాయి. తర్వాత అంతర్జాతీయంగా 9శాతం పెరిగాయి. ఆఫ్రికా మార్కెట్లలోనే ఎక్కువ పెరిగినట్లు కంపెనీ చెపుతోంది. మొత్తం 11 ఆఫ్రికా దేశాల్లో తమ ఉత్పత్తులను కంపెనీ విక్రయిస్తోంది. కెన్యాలో ఉన్న ఒక సంస్థనను ఉత్పత్తి, పంపిణీకోసం కూడా కొనుగోలుచేసేందుకు నిర్ణయించింది.

## ఆధార్‌లింక్ డిబిటిలో రూ.47లక్షల కోట్ల బదలీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** దేశంలో ఆధార్ ఆధారిత చెల్లింపుల విధానం సంక్షేమ పథకాల దుర్వినియోగాన్ని అరికట్టడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ విధానం వల్ల నిధుల దుర్వినియోగం 12.7 శాతం మేర తగ్గింది. ప్రత్యక్ష నగదు బదిలీ డీబీటీ వ్యవస్థను ఆధార్‌తో అనుసంధానం చేయడం ద్వారా ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు నేరుగా ప్రయోజనాలనుఅందించగలుగుతోంది. ఇప్పటివరకు డీబీటీ ద్వారా రూ.47లక్షల కోట్లకు పైగా నిధులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ ప్రక్రియ వల్ల నకిలీ, అనర్హుల ఏరివేత సులభమైంది. ముఖ్యంగా, ప్రజా పంపిణీ వ్యవస్థ పీడీఎస్ కింద వివిధ రాష్ట్రాలు సుమారు 2.12 కోట్ల బోగస్ రేషన్ కార్డు లబ్ధిదారులను తొలగించాయి. దీంతో పాటు, భారత విశిష్ట ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) కూడా నిధుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కీలక చర్యలుచేపట్టింది. రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నుంచి సమాచారం సేకరించి, మరణించిన వారి 2 కోట్లకు పైగా ఆధార్ నంబర్లను శాశ్వతంగా డీయాక్టివేట్ చేసింది. ఒకసారి రద్దు చేసిన ఆధార్ నంబర్‌ను మరెవరికీ కేటాయించబోమని యూఐడీఏఐ స్పష్టం చేసింది. అయితే, డీబీటీ విధానంలో కొన్ని లోపాలు ఉన్నాయని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) తన నివేదికలో వెల్లడించింది.డేటా అనుసంధానంలో బలహీనతల కారణంగా సరైన తనిఖీలులేకుండానే కోట్లాది రూపాయలు పంపిణీ అయ్యాయని తెలిపింది.మరోవైపు, ఆధార్ వినియోగం గణనీయంగా పెరుగుతోంది. 2025నవంబర్ నెలలో 231 కోట్ల ఆధార్ ఆధారిత లావాదేవీలు జరిగాయి. ఇది గతేడాదితో పోలిస్తే 8.47 శాతం ఎక్కువ. ఫేస్ అథెంటికేషన్, ఈకేవైసీ వంటి సేవలు ఈ వృద్ధికి దోహదపడుతున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14